మన సమగ్ర
# ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
తెలుగు డైలీ
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | గురువారం | 02.04.2026 | సంపుటి : 01 | సంచిక : 86 | పేజీలు : 08 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | THURSDAY | 02.04.2026 | Volume : 01 | Issue : 86 | Pages : 08 | Cost : 2/- |


Wanted Reporters
తెలుగు రాష్ట్రాలలో దిగ్విజయంగా నడుపబడుతున్న
ప్రజావాణి దిన పత్రిక మరియు మన ప్రజావాణి NEWS TV చానల్
నందు పనిచేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా
విలేఖరులు కావలెను
( కొత్తవారికి అవకాశం, అనుభవం కల వారికి ప్రాధాన్యత )
Ph: 9440032006



## ఈ వేసవిలో మండుటెండలు ఖాయం

**మూడు నెలలు ఎండలు, వడగాలులు తప్పవు**

**భారత వాతావరణశాఖ హెచ్చరిక**

**హైదరాబాద్,ఏప్రిల్ 1 :** రాష్ట్రంలో ఈ వేసవి సీజన్ మొత్తం ఎండ మంట పుట్టించనుంది. ఏప్రిల్ నుంచి జూన్ వరకు పగటి ఉష్ణోగ్రతలు సగటు కంటే ఎక్కువగా నమోదుకానున్నాయని వాతావరణ వాఖ హెచ్చరించింది. రానున్న మూడు నెలలకు దేశంలో వాతావరణ పరిస్థితులు, ఎండలు, వడగాడ్పులు, వర్షాలపై భారత వాతావరణ శాఖ(ఐఎండీ) బులెటిన్ విడుదల చేసింది. వచ్చే మూడు నెలలు రాష్ట్రం నిప్పుల కొలిమిలా మారే అవకాశం ఉంది. ఏపీతోపాటు ఒడిశా, తెలంగాణలో కొంత భాగం, పశ్చిమ బెంగాల్, బిహార్, యూపీ, ఈశాన్య రాష్ట్రాల్లో పగటి ఉష్ణోగ్రతలు అధికంగా నమోదుకానున్నాయి. దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతలు సాధారణం లేదా అంతకంటే తక్కువగా నమోదవుతాయి. ఈ మూడు నెలల్లో ఎక్కువ రోజులు వడగాడ్పులు

మిగతా2లో...

# నేటి నుంచి భూభారతి అమలు

**● ఐదు మండలాల్లో ప్రయోగాత్మకం ● అధికారులతో సమీక్షించిన మంత్రి పొంగులేటి**



**హైదరాబాద్,ఏప్రిల్ 1 :** తెలంగాణలో భూ వివాదాలకు ప్రభుత్వం చెక్ పెట్టనుంది . ఏప్రిల్ 2 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి సేవలు అమలు చేయనుంది. ప్రయోగాత్మకంగా 5 మండలాల్లో పోర్టల్ ప్రారంభం కానుంది. ఖమ్మం జిల్లా కూసుమంచి, భద్రాద్రి జిల్లా అశ్వరావుపేట, రంగారెడ్డి జిల్లా ఆమన్ గల్, సంగారెడ్డి జిల్లా వట్ పల్లి,నారాయణపేట జిల్లా కోస్గి మండలాల్లో భూభారతి అమలు సేవలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు పోర్టల్ ప్రారంభంపై బుధవారం అధికారులతో మంత్రి పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి రివ్యూ నిర్వహించారు. భూభారతితో భూవివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ ఐదు మండలాల్లో వచ్చే ఫలితాలను బట్టి అవసరమైన మార్పులు చేసి, రెండో దశలో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామని చెప్పారు. ఎన్నికల హామీ మేరకు భూభారతి చట్టాన్ని తెచ్చామని, వ్యవసాయ భూముల క్రయవిక్రయాల సమయంలో సర్వే మ్యాపును జతపరిచే నిబంధనను మిగతా2లో...

## కాంగ్రెస్ ప్రిన్స్‌కు వందోసారి కూడా ఓటమి ఖాయం: మోదీ



**గువాహటి,01 :** అస్సాం గత పదేళ్లుగా గణనీయమైన అభివృద్ధిని సాధించిందని, బీజేపీ సారథ్యంలోని ఎన్డీయేను మరోసారి రాష్ట్ర ప్రజలు ఆశీర్వదించేందుకు సిద్ధంగా ఉన్నారనే నమ్మకం తనకు ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. గోగముఖ్‌లో బుధవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచారసభలో ప్రధాని మాట్లాడుతూ, ప్రజల ఉత్సాహాన్ని చూస్తుంటే అభివృద్ధి, సుస్థిరతకే పట్టంకట్టనున్నట్టు చాలా స్పష్టంగా కనిపిస్తోందన్నారు.'ఈసారి ఎన్నికలు వికసిత్ భారత్ నిర్మాణానికి జరుగుతున్న ఎన్నికలు. మిగతా2లో...

## ఆరు గ్యారెంటీలపై నిలదీయండి

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.రామచందర్‌రావు**




## కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టు నోటీసులు




## నేడు నగరంలో హనుమాన్ శోభాయాత్ర

**- 3వేల మందితో పోలీస్ బందోబస్తు**




## కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు తీపి కబురు

- ఇక నేరుగా ఖాతాల్లో జీతాలు జమచేయనున్న ప్రభుత్వం
- వేలాది మంది ఉద్యోగులకు లబ్ది చేకూరే అవకాశం




## రేషన్ కార్డుల తొలగింపు దుర్మార్గపు చర్య

**5లక్షలు ఇచ్చామని చెప్పి 15లక్షలు తొలగించే కుట్ర**

**ప్రభుత్వ తీఈరుపై మండిపడ్డ జాగృతి అధ్యక్షురాలు కవిత**



**హైదరాబాద్,ఏప్రిల్ 1 :** రాష్ట్రంలో పేదలను రేవంత్ రెడ్డి సర్కార్ వేధిస్తోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. రేషన్ కార్డుల విషయంలో పేదలకు అన్యాయం చేస్తోందని ఆరోపించారు. రేషన్ కార్డుల ఏరివేత అనే దుర్మార్గపు చర్యలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేయాలని కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై కవిత సీరియస్ అయ్యారు. పేదలకు అన్యాయం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆగ్రహించారు. గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వలేదని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఇప్పుడు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని కవిత విమర్శించారు. 5 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని చెప్పుకుంటూ.. మరోవైపు 15 లక్షల కార్డులు తొలగించే ప్రయత్నం జరుగుతోందని సంచలన ఆరోపణలు చేశారు. ఐటీ రిటర్న్ ఫైల్ చేయడం, ప్రైవేట్ ఉద్యోగాలు చేయడం వంటి కారణాలతో కార్డులు తీసేయడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు ఉపయోగపడే రేషన్ కార్డుల విషయంలో ఇలాంటి చర్యలు మానుకోవాలని హితవుపలికారు. కొండగట్టు చలువ పందిళ్ల ప్రమాదంపైనా కవిత స్పందించారు. పనుల్లో తీవ్ర నిర్లక్ష్యం కనిపిస్తోందన్నారు. కొండగట్టు అంజన్న ఆలయంలో చలువ పందిళ్లు కూలి 15 మంది గాయపడడంపై విచారం

మిగతా2లో...

# అడుగంటుతున్న జూరాల ప్రాజెక్ట్

**ఆందోళనలో ఆయకట్టు రైతాంగం**

**కర్నాకటతో మాట్లాడనున్న మంత్రి ఉత్తమ్**



**మహబూబ్‌నగర్,ఏప్రిల్ 1 :** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు ప్రాణా ధారమైన జూరాల ప్రాజెక్టు ప్రస్తుతం డెడ్ స్టోరేజీకి చేరుకోవడంతో పాలమూరు రైతాంగం ఆందోళన చెందుతోంది. దీంతో సాగునీటితో పాటు, తాగునీటి కష్టాలు తప్పేలా లేవు. ఎండలు ముదురుతున్న కొద్దీ ప్రాజెక్టులో నీటి మట్టం అట్టడుగుకు పడిపోవడంతో కోయిల్ సాగర్ లిఫ్ట్ మోటార్లకు నీరు అందడం లేదు. దీని ప్రభావం కోయిల్ సాగర్ చివరి ఆయకట్టుపై తీవ్రంగా పడుతోం ది, సాగునీరు అందక చేతికి వచ్చిన పంటలు ఎండిపోయే స్థితికి చేరుకోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో కోయిల్ సాగర్ ఆయకట్టును ఆదుకోవడానికి తక్షణమే నీటిని విడుదల చేయాలని స్థానిక ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ప్రభుత్వాన్ని , సంబంధిత మంత్రిని కోరారు.మరోవైపు, రాష్ట్రంలో నెలకొన్న ఈ సాగునీటి సంక్షోభాన్ని పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టింది. నారాయణపూర్ ప్రాజెక్టు నుంచి జూరాలకు నీటిని విడుదల చేయించేందుకు ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగానే నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తో ఫోన్ లో మాట్లాడి, జూరాలకు కనీసం 5 టీఎంసీల నీటిని తక్షణమే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. కేవలం ఫోన్ సంప్రదింపులకే పరిమితం కాకుండా, ఈ సమస్య పరిష్కారం కోసం పాలమూరు జిల్లాకు చెందిన మంత్రులు , ఎమ్మెల్యేల బృందం మరో వారం రోజుల్లో బెంగళూ రు వెళ్లి కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను నేరుగా కలవాలని నిర్ణయించుకుంది. కర్ణాటక ప్రభుత్వం సానుకూలంగా స్పందించి నీటిని విడుదల చేస్తేనే ఎండిపోతున్న పంటలకు ప్రాణం పోసే అవకాశం ఉంటుంది. మిగతా 2లో...



## రెండు పంచాయితీలకు వికాస్ పురస్కారాలు

**- హర్షం వ్యక్తం చేసిన మంత్రి సీతక్క**

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 1 :** గ్రామీణాభివఅద్ధి, సుస్థిర పరిపాలనలో విశిష్ట ప్రతిభ కనబరిచిన తెలంగాణ పంచాయతీలకు జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మక గుర్తింపు లభి ంచింది. కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ ప్రకటించిన 'దీన్ దయాళ్ ఉపాధ్యాయ పంచాయత్ మిగతా2లో...

## జిఎస్టీ వసూళ్లలో 8.8శాతం వృద్ధి

**- మార్చిలో రూ.2 లక్షల కోట్ల మేర వసూళ్లు**



# ఈ వేసవిలో మండుటెండలు ఖాయం

(మొదటి పేజీ తరువాయి)

వీయనున్నాయి. ఏప్రిల్‌లో సగటున మూడు, నాలుగు రోజులు, మే, జూన్ నెలల్లో పది, అంతకంటే ఎక్కువ రోజులు వడగాడ్పులు వీస్తాయి. రాత్రి వాతావరణం కూడా వేడిగానే ఉండనుంది. దేశంలోని 95 శాతం ప్రాంతాల్లో రాత్రి ఉష్ణోగ్రతలు సగటు కంటే ఎక్కువగా నమోదవుతాయి. ఎక్కువ రోజులు వడగాడ్పులు వీస్తాయి. ఏప్రిల్‌లో రాష్ట్రంలోని గోదావరి జిల్లాలు తప్ప మిగిలిన ప్రాంతాల్లో పగటి, రాత్రి ఉష్ణోగ్రతలు సగటు కంటే ఎక్కువగా నమోదవుతాయి. ఇక ఏప్రిల్‌లో ఈశాన్య రాష్ట్రాలు తప్ప దేశంలోని అనేక ప్రాంతాల్లో సగటు కంటే ఎక్కువ వర్షపాతం నమోదుకానుంది. మార్చిలో సాధారణ వర్షపాతం 29.9 మిల్లీమీటర్లకుగాను 33.7 మిల్లీమీటర్లు నమోదైంది. 1901 నుంచి ఇప్పటి వరకు మార్చిలో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోద వడం ఇది 32వ సారి. పసిఫిక్ మహాసముద్రంలో లానినా చివరిదశకు చేరుకుంది.

కొద్దిరోజుల్లో తటస్థ పరిస్థితులకు చేరుకునే అవకాశం ఉందని అంతర్జాతీయ మోడల్స్ వెల్లడిస్తున్నాయి. దీనికి అనుగుణంగా ఏప్రిల్ నుంచి జూన్ వరకు తటస్థ పరిస్థితులు కొనసాగుతాయని, జూన్(నైరుతి రుతుపవనాల ప్రారంభం) నుంచే ఎల్‌నినో మొదలవుతుందని ఐఎండీ అంచనా వేసింది.

# కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు తీపి కబురు

**హైదరాబాద్,ఏప్రిల్ 1 :** తెలంగాణ రాష్ట్రంలోని వేలాది మంది కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఒక తీపి కబురు అందిం చింది. గత కొన్నేళ్లుగా వేతనాల చెల్లింపులో ఎదురవు తున్న తీవ్ర జాప్యం, మధ్యవర్తుల అక్రమాలకు అడ్డుకట్ట వేస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ఏప్రిల్ నెల నుంచి ఈ ఉద్యోగులందరికీ నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లోనే జీతాలు జమ చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. సాధారణంగా అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రైవేట్ ఏజెన్సీల ద్వారా వేతనాలు అందుతుంటాయి. దీనివల్ల కమిషన్ల పేరిట కొంత మొత్తం కట్ అవ్వడమే కాకుండా, నెలల తరబడి జీతాలు రాక కార్మికులు ఇబ్బందులు పడేవారు. తాజా నిర్ణయంతో మున్సిపాలిటీలు, గురుకులాలు, విద్యా సంస్థలు, ఆరోగ్య శాఖ , మైనార్టీ సంక్షేమ శాఖల్లో పనిచేసే వేలాది మందికి లబ్ది చేకూరనుంది. నేరుగా ఖాతాల్లో జమ కావడం వల్ల పారదర్శకత పెరుగుతుంది.ప్రభుత్వ శాశ్వత ఉద్యోగులకు ప్రస్తుతం ఏ విధంగానైతే 'ఇంటిగ్రేటెడ్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్' ద్వారా జీతాలు అందుతున్నాయో, అదే విధానాన్ని కాంట్రాక్ట్ సిబ్బందికి కూడా వర్తింపజేస్తున్నారు. దీని కోసం ఇప్పటికే అన్ని జిల్లాల అధికారులు సిబ్బంది ఆధార్ కార్డులను వారి బ్యాంక్ ఖాతాలతో అనుసంధానం చేసే ప్రక్రియను పూర్తి చేశారు. ఉన్నతాధికారులకు ఇందుకు సంబంధించిన డేటాను కూడా పంపడం జరిగింది. ముఖ్యంగా మున్సిపాలిటీల్లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులు, టెక్నికల్ వర్కర్లు గతంలో అనేక కష్టాలు పడేవారు. స్థానిక పన్నులు వసూలైతేనే జీతాలు ఇస్తామనే నిబంధనలతో అధికారులు వారిపై ఒత్తిడి తెచ్చేవారు. నెలల తరబడి వేతనాలు ఆగిపోయేవి. దీంతో కార్మికులు తమ నిత్యవసరాల కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి అప్పులపాలయ్యేవారు. ఇప్పుడు ప్రభుత్వం నేరుగా నిధులు విడుదల చేయనుండటంతో, పన్నుల వసూళ్లతో సంబంధం లేకుండా ప్రతి నెలా ఒకటో తేదీనే జీతం వచ్చే అవకాశం ఏర్పడింది.

# రేషన్ కార్డుల తొలగింపు దుర్మార్గపు చర్య

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తం చేశారు. హనుమాన్ చిన్న జయంతి వేడుకల కోసం నాసిరకం పందిళ్లు వేయడంతోనే ప్రమాదం జరిగిందని కవిత ఆరోపించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఉత్సవాల సమయంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆగ్రహించారు.

ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కవిత డిమాండ్ చేశారు. గాయపడిన భక్తులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలన్నారు. ఘటనపై విచారణ జరిపి బాధ్యులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# మంత్రి పొంగులేటి అక్రమాలపై హౌజ్ కమిటీ కోరాం

**సిఐడి విచారణ జరిగితే తేలేదేమీ ఉండదు**

**కడియం ఏ పార్టీలో ఉన్నాడో తెలపాలన్నాం**

**ఇవన్నీ అడిగితే కేసులతో వేధింపులా**

**మీడియా సమావేశంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**హైదరాబాద్,ఏప్రిల్ 1 :** రాష్ట్రంలో జరిగే మైనింగ్ స్కామ్‌ను హరీశ్‌రావు అసెంబ్లీలో ఆధారాలతో సహా బయటపెట్టారని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. మైనింగ్ స్కామ్ మీద హౌస్ కమిటీ వేయాలని డిమాండ్ చేశామని పేర్కొన్నారు. హౌస్ కమిటీ వేయడానికి సీఎం రేవంత్ రెడ్డికి ఏం సమస్య అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో పాడి కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. దీనిపై సీఐడీ ఎంక్వైరీ వేస్తామని ప్రభుత్వం చెబుతోందని.. మంత్రి మీద సీఐడీ ఎంక్వైరీ వేస్తే న్యాయం ఎలా జరుగుతుందని ఆయన ప్రశ్నించారు. మంత్రిని సీఐడీ అధికారులు ప్రశ్నించే అవకాశం ఉంటుందా అని పాడి కౌశిక్ రెడ్డి అడిగారు. అందుకే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశామని తెలిపారు. అయితే దానం నాగేందర్; కడియం శ్రీహరితో ముఖ్యమంత్రి మాట్లాడించారని చెప్పారు. దానం నాగేందర్ నోటికొచ్చినట్లు మాట్లాడి బెదిరించారని తెలిపారు. అన్నం పెట్టిన కేసీఆర్ గురించి కడియం శ్రీహరి తప్పుగా మాట్లాడారని పాడి కౌశిక్ రెడ్డి మండిపడ్డారు. కడియం శ్రీహరికి కేసీఆర్ ఏం తక్కువ చేశారని ప్రశ్నించారు. సిట్టింగ్‌ను కాదని కడియం శ్రీహరికి కేసీఆర్ టికెట్ ఇచ్చారని గుర్తుచేశారు. అందుకే నువ్వు ఏ పార్టీలో ఉన్నావని కడియం శ్రీహరిని అడిగామని తెలిపారు. తనతోపాటు బీఆర్ఎస్ సభ్యులందరూ



అడిగారని,ఇది తప్పా అని నిలదీశారు. కాంగ్రెస్ వాళ్ల దగ్గర ఎందుకు కూర్చున్నావని ప్రశ్నించాం.. అది తప్పా అని ప్రశ్నించారు. నువ్వు ఏ పార్టీ పక్షాన మాట్లాడుతున్నావని కడియం శ్రీహరిని అడిగామన్నారు. కానీ కాంగ్రెస్ ఎమ్మెల్యే అందరూ నన్ను టా÷-గ్గ÷ట్ చేశారని పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రజల పక్షాన నిలబడినందుకు తనను టార్గెట్ చేశారని అన్నారు. నిరుద్యోగుల పక్షాన ఉద్యోగాలు అడిగినందుకు టార్గెట్ చేస్తున్నావా అని ప్రశ్నించారు. పెన్షన్లు ఎందుకు పెంచలేదని ప్రశ్నిస్తే టార్గెట్ చేస్తున్నావా అని నిలదీశారు. ప్రజల కోసం పోరాడుతున్నందుకే తన గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఎథిక్స్ కమిటీకి కాంగ్రెస్ నేతల తిట్లు కనిపించవా అని ప్రశ్నించారు. దానం తిట్లు ఎథిక్స్ కమిటీకి రావా అని అడిగారు. అసెంబ్లీలో కాంగ్రెస్ నేతలు మాట్లాడిన బూతులు అందరూ చూశారని తెలిపారు. కడియం శ్రీహరి బీఆర్ఎస్‌లో ఉంటే కేసీఆర్, హరీశ్‌రావును ఎందుకు విమర్శించారని ప్రశ్నించారు. హామీలపై మేం ప్రశ్నిస్తే మమ్మల్ని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టార్గెట్ చేశారని తెలిపారు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా ప్రజల కోసం పోరాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అవినీతిని బయటపెడితే ప్రభుత్వం స్పందించడం లేదని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మండిపడ్డారు. మైనింగ్‌పై జరుగుతున్న అవినీతిపై హౌస్ కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. సభాసంఘం వేయాలని అసెంబ్లీలో బీఆర్ఎస్ డిమాండ్ చేసిందని గుర్తుచేశారు. ఎమ్మెల్యే సంజయ్ మీడియాతో మాట్లాడుతూ.. నిజమైన నాయకులంటే పార్టీ లైన్‌లో ఉండాలి.. కానీ పార్టీ మారిన మనిషిని మీ భుజాల మీద ఎత్తుకుంటున్నారని మండిపడ్డారు.. తోటి శాసనసభ్యుడిని తిట్టేందుకు మంత్రులకు మైక్‌లు ఇచ్చారని అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో మంత్రులు ఒక్కరైనా సబ్జెక్ట్ మాట్లాడారా అని ప్రశ్నించారు. స్వర్ణకారుల కష్టాల గురించి ఒక్కరైనా మాట్లాడారా అని అడిగారు. అవినీతి మంత్రిని, పార్టీ మారిన వ్యక్తిని వెనుకేసుకొచ్చారని తెలిపారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అయితే మా వెనుకాల కూర్చోవాలి కదా అని ప్రశ్నించారు. కడియం శ్రీహరి వంటి నాయకుడి మీరు వెనుకేసుకొస్తారా అని కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కడియం శ్రీహరి ఏ పార్టీ అని మేం తప్పకుండా అడుగుతామని తెలిపారు. తొలిసారి అసెంబ్లీకి వచ్చిన ఎమ్మెల్యేలు రాజ్యాంగ విలువలు కాపాడాలని సూచించారు. అసెంబ్లీలో చర్చ చూసి పిల్లలు నవ్వుకుంటున్నారని అన్నారు. సభలో పాలసీల గురించి మాట్లాడుతున్నామా? అని అడిగారు. మనం చర్చించాల్సింది ప్రజల సమస్యల గురించి మాత్రమే అని స్పష్టం చేశారు.

# రెండు పంచాయితీలకు వికాస్ పురస్కారాలు

(మొదటి పేజీ తరువాయి)

సతత్ వికాస్ పురస్కారాలు' రాష్ట్రంలోని రెండు గ్రామ పంచాయతీలను వరించాయి. వికారాబాద్ జిల్లా కోటేపల్లి మండలానికి చెందిన మోతుకుపల్లి గ్రామ పంచాయతీ 'గుడ్ గవర్నెన్స్' విభాగంలో జాతీయ అవార్డును దక్కించుకోగా, సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి మండల పరిధిలోని ఫసల్వాడి గ్రామ పంచాయతీ 'విమెన్ ఫ్రెండ్లీ పంచాయతీ' విభాగంలో అత్యుత్తమ పురస్కారాన్ని సాధించింది. గ్రామ స్థాయిలో అత్యంత పారదర్శకమైన పరిపాలన అందించడం, అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వామ్యం చేయడం , మహిళా సాధికారత, భద్రత, సంక్షేమ కార్యక్రమాల అమలులో చూపిన అసాధారణ కృషికి గుర్తింపుగా ఈ అవార్డులు లభించాయి. జాతీయ స్థాయిలో తెలంగాణ పంచాయతీలకు ఈ గౌరవం దక్కడం పట్ల రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణాభివృద్ధి, పారదర్శక పాలన , మహిళా సాధికారత దిశగా తమ ప్రభుత్వం తీసుకుంటున్న పటిష్టమైన చర్యలకు ఈ అవార్డులే నిదర్శనమని ఆమె పేర్కొన్నారు. ఈ అద్భుత విజయాన్ని సాధించిన మోతుకుపల్లి, ఫసల్వాడి గ్రామ పంచాయతీల ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థాయి సిబ్బంది , గ్రామస్థులకు ఆమె హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఇలాంటి విజయాలు రాష్ట్రంలోని ఇతర పంచాయతీలకు గొప్ప ప్రేరణగా నిలుస్తాయని, భవిష్యత్తులో మరిన్ని గ్రామాలు అభివృద్ధి బాటలో నడిచి జాతీయ స్థాయిలో తెలంగాణ కీర్తిని చాటాలని మంత్రి సీతక్క ఆకాంక్షించారు.

## కొండగట్టు ఆలయంలో అపశృతి

**- చలువ పందిళ్లు కూలి 15మందికి గాయాలు**

**జగిత్యాల,ఏప్రిల్ 1 :** జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజన్న ఆలయంలో అపశ్రుతి నెలకొంది. ఆలయం వద్ద వేసిన చలువ పందిరి కూలి 15 మంది భక్తులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాసిరకంగా ఏర్పాట్లు చేయడం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని ఆరోపిస్తున్నారు. హనుమాన్ చిన్న జయంతి సందర్భంగా నేటి నుంచి మూడు రోజుల పాటు ఉత్సవాలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో హనుమాన్ మాల విరమణ కోసం భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. ఈ క్రమంలో ఆలయంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. భక్తులకు తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల నిర్వహణకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎండ తీవ్రత దృష్ట్యా ఆలయ పరిసరాల్లో చలువ పందిళ్లు కూడా వేశారు. ఈ క్రమంలో నాసిరకంగా వేయడంతో చలువ పందిరి కూలిపోయిందని భక్తులు ఆరోపిస్తున్నారు.

# కాంగ్రెస్ ప్రిన్స్‌కు వందోసారి కూడా ఓటమి ఖాయం: మోదీ

(మొదటి పేజీ తరువాయి)

అస్సాంలో బీజేపీ హ్యాట్రిక్ విజయంతో తిరిగి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది' అని ప్రధాని అన్నారు. కాంగ్రెస్‌కి హ్యాట్రిక్ పరాజయం, ఆ పార్టీ యువరాజు రాహుల్‌కు వందోసారి ఓటమి ఖాయమని చెప్పారు. మూడోసారి ప్రధానిగా తాను హ్యాట్రిక్ సాధించానని, అస్సాంలో బీజేపీని కూడా హ్యాట్రిక్ విజయంతో ప్రజలు ఆశీర్వదిస్తారనే గట్టి నమ్మకంతో ఉన్నానని పేర్కొన్నారు.

బీజేపీ ఎన్నికల మేనిఫెస్టోను మోదీ ప్రస్తావిస్తూ, ప్రధాన మంత్రి ఆవాస్ యోజనతో అస్సాంలోని 15 లక్షల కుటుంబాలు లబ్ది పొందుతాయని, ఇంతవరకూ ఇళ్లు రాని ప్రతి ఒక్కరికీ పక్కా ఇల్లు ఇచ్చేందుకు కృషి చేస్తామని చెప్పారు. పేద కుటుంబాలను కేజీ నుంచి పీజీ వరకూ ఉచిత విద్య కల్పిస్తామన్నారు. ఆదివాసీల హక్కులను కాపాడాతామని, ఉమ్మడి పౌర స్మృతి అమలు చేస్తామని పేర్కొన్నారు. 126 మంది సభ్యుల అస్సాం అసెంబ్లీకి ఏప్రిల్ 9న ఒకే విడతలో ఎన్నికలు జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

# కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టు నోటీసులు

**న్యూఢిల్లీ:ఏప్రిల్ 1 :** ఎక్సైజ్ పాలసీకి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఎదురుదెబ్బ తగిలింది. ఆయనకు ఢిల్లీ హైకోర్టు బుధవారంనాడు నోటీసులు పంపింది. ఎక్సైజ్ పాలసీ కేసులో సమన్లు జారీ చేసినప్పటికీ కేజ్రీవాల్ హాజరుకాలేదంటూ ఈడీ నమోదు చేసిన రెండు వేర్వేరు కేసుల్లో ఆయనను రౌస్ ఎవెన్యూ కోర్టు ఇటీవల నిర్దోషిగా ప్రకటించింది. దీనిని ఎన్‌ఫోర్స్‌మెంట్ డెరెక్టరేట్ హైకోర్టులో సవాలు చేసింది.విచారణ చేపట్టిన హైకోర్టు కేజ్రీవాల్‌కు తాజాగా నోటీసులు పంపింది. తదుపరి విచారణను ఏప్రిల్ 29వ తేదీకి వాయిదా వేసింది.ఈడీ పిటిషన్‌పై జస్టిస్ స్వర్ణకాంత శర్మ నేతృ త్వంలోని ఏకసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. కేజ్రీవాల్‌కు ముందుగానే నోటీసులు ఇచ్చి నప్పటికీ ఆయన ఉద్దేశపూర్వకంగానే విచారణకు హాజరుకాలేదని ఈడీ తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. కేజ్రీవాల్‌ను నిర్దోషిగా ప్రకటించి ట్రయల్ కోర్టు తప్పిదం చేసిందన్నారు. ఈడీ వాదనలు విన్న ధర్మాసనం కేజ్రీవాల్‌కు నోటీసులు జారీ చేయాలని ఆదేశిస్తూ ఈనెల 29వ తేదీకి కేసును వాయిదా వేసింది.దీనికిముందు, మనీలాండరింగ్ కేసులో కేజ్రీవాల్‌పై విచారణకు తగిన ఆధారాలు లేవంటూ ఫిబ్రవరి 27న విచారణ కోర్టు ఆయనను నిర్దోషిగా ప్రకటించింది. కేజ్రీ వాల్ తో పాటు సిసోడియా, మరో 21 మందిని లిక్కర్ పాలసీ కేసులో నిర్దోషులుగా ప్రకటించింది. ఈ తీర్పును సవాలు చేస్తూ సీబీఐ దాఖలు చేసిన పిటిషన్ కూడా ప్రస్తుతం హైకోర్టు విచారణలో ఉంది.

# జిఎస్టీ వసూళ్లలో 8.8 శాతం వృద్ధి

**హైదరాబాద్,ఏప్రిల్ 1 :** దేశంలో జిఎస్టీ వసూళ్లు నెలనెలా భారీగా వసూలు అవుతున్నాయి. దీంతో కేంద్రానికి భారీగా ఆదాయం సమకూరుతోంది. దేశంలో స్థూల వస్తు, సేవల పన్ను వసూళ్లు భారీగా నమోదయ్యాయి. మార్చి నెలకు గానూ 8.8 శాతం వృద్ధితో రూ.2 లక్షల కోట్ల మేర వసూళ్లు నమోదయ్యాయి. దేశీయంగా విక్రయాలు పెరగడం, దిగుమతుల కారణంగా పన్ను వసూళ్లు ఈస్థాయిలో పెరిగినట్లు ప్రభుత్వ గణాంకాలను బట్టి తెలుస్తోంది. గతేడాది మార్చిలో జీఎస్టీ వసూళు రూ.1.83 లక్షలుగా నమోదయ్యాయి. దేశీయంగా విక్రయాల ద్వారా 5.8 శాతం వృద్ధితో రూ.1.46 లక్షల కోట్ల మేర జీఎస్టీ ఆదాయం సమకూరగా.. దిగుమతుల రూపంలో 17.8 శాతం వృద్ధితో రూ.53,861 కోట్ల వసూళ్లు నమోదయ్యాయి. రిఫండ్ల సర్దుబాటు అనంతరం నికరంగా జీఎస్టీ వసూళ్లు రూ.1.78 లక్షల కోట్లుగా నమోదైనట్లు కేంద్రం వెల్లడించింది. 2025-26 ఆర్థిక సంవత్సరం మొత్తానికి 8.3 శాతం వృద్ధితో జీఎస్టీ వసూళ్లు రూ.22.27 లక్షల కోట్లుగా నమోదైనట్లు కేంద్రం వెల్లడించింది.

# నేటి నుంచి భూభారతి అమలు

(మొదటి పేజీ తరువాయి)

కూడా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ ఐదు మండలాల్లో ప్రతీ సర్వే నంబర్‌కు ఆధార్ తరహాలోనే భూధార్ నంబర్‌ను కేటాయించనున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. ఇప్పటికే నక్ష లేని ఐదు గ్రామాల్లో రీ సర్వే పూర్తి చేసి, భూధార్ ఇచ్చినట్లు గుర్తు చేశారు. ఒక్క క్లిక్‌తో రైతుల భూములకు సంబంధించిన పూర్తి సమాచారం లభించేలా పోర్టల్‌ను రూపొందించామని, ఆధార్‌తో అనుసంధానమైన మొబైల్ నంబర్ ద్వారా లాగిన్ అయ్యి వివరాలు పొందవచ్చని చెప్పారు. ధరణిలో 36 మాడ్యూల్స్ ఉండగా.. వాటి గందరగోళానికి చెక్?పెడుతూ భూభారతిలో అన్నింటినీ ఒకే చాప్టర్ కిందకు తీసుకువచ్చినట్లు స్పష్టం చేశారు.

# ఆరు గ్యారెంటీలపై నిలదీయండి: రామ్

**హైదరాబాద్,ఏప్రిల్ 1 :** కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో 6 గ్యారంటీల అమలులో అనుసరిస్తున్న నిర్లక్ష్యవైఖరిపై నిరసన తెలుపుతూ నిలదీయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.రామచందర్‌రావు పార్టీ కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రాగానే ముందుగా 6 గ్యారంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి రెండేళ్లయినా ఇంతవరకు అమలు చేయకుండా మోసం చేస్తుందని అన్నారు. ఓటర్ల జాబితా సమగ్ర సర్వేలో బూత్ స్థాయి కార్యకర్తలు బీఎల్‌వోలతో కలిసి ఇంటింటికి వెళ్లి బోగస్ ఓటర్లను ఏరి వేయడంలో సహకరించాలన్నారు. జీహెచ్‌ఎంసీ ఎన్నికలు రాబోయే రోజుల్లో ఎప్పుడైనా వచ్చే అవకాశమున్నందున పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

# నేడు నగరంలో హనుమాన్ శోభాయాత్ర



**హైదరాబాద్,ఏప్రిల్ 1 :** నగరంలో హనుమత్ జయంతికి భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇకపోతే గురువారం హనుమత్ జయంతి సందర్భంగా శోభాయాత్ర నిర్వహించడం ఏటా ఆనవాయితీగా వస్తోంది. ఏప్రిల్ 2న హనుమాన్ శోభాయాత్ర ప్రశాంతంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు సిటీ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ తెలిపారు. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఉత్సవ నిర్వాహకులతో సమన్వయ సమావేశం నిర్వహించాక పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రధాన యాత్రలో సుమారు 168 శోభాయాత్రలు కలవనున్న నేపథ్యంలో అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా సుమారు 3వేల మంది పోలీసు సిబ్బందితో పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నామన్నారు.యాత్ర నిర్వహణలో వలంటీర్లకు తగిన శిక్షణ ఇచ్చి, రోప్ పార్టీ సభ్యులను అధిక సంఖ్యలో ఏర్పాటు చేసుకోవాలని నిర్వాహకులకు సీపీ సూచించారు. ఫ్లై ఓవర్లు, రైల్వే బ్రిడ్జిల వద్ద తగిన జాగ్రత్తలు పాటించాలని, ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ముందస్తు మళ్లింపులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గౌలిగూడ రామమందిరాన్ని దర్శించుకున్న సీపీ సజ్జనార్ అక్కడి నుంచి తాడ్‌బండ్ హనుమాన్ దేవాలయం వరకు ఉన్న 12 కిలోమీటర్ల శోభాయాత్ర మార్గాన్ని వాహనంపై క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో రోడ్లపై చెత్తాచెదారం, మట్టికుప్పలు, రాళ్లు లేకుండా, రోడ్డుపైకి వచ్చే చెట్టుకొమ్మలు తొలగించే పనులు చేస్తున్నారు. ప్రజలు శాంతియుతంగా యాత్ర జరిగేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# ఆశ్రమ పాఠశాలల పర్యవేక్షణ కరువు...

- విద్యాసంవత్సరం చివరి సమయంలో.. విద్యార్థులు అవస్తలు...
- అంత నా ఇష్టం.. నేను పెట్టిందే తినాలి వార్డెన్లు "హుకుం" జారీ...
- చర్లలో చౌక బేరం.. గిరిజన హాస్టల్ లోని వంట సరుకుల అమ్మకాలు
- బియ్యం, పప్పులు, నూనెలు అమ్ముకుంటున్న ఎస్టీ గర్ల్స్, బాయ్స్ హాస్టల్ వార్డెన్లు
- దుకాణంలా మార్చిన ఎస్టీ హాస్టల్ వార్డెన్లు
- ఉన్నతాధికారుల పర్యవేక్షణ, నిర్లక్ష్యమే దీనికి కారణం
- "గుమ్మడికాయల దొంగలు ఎవరంటే భుజాలు తడుముకున్నట్టు" అధికారుల తీరు







**చర్ల/మన ప్రజావాణి (ఏప్రిల్ 01):** చర్ల మండలంలోని గిరిజన సంక్షేమశాఖ హాస్టల్ లో చదువుకుంటున్న విద్యార్థుల బియ్యం, నిత్యావసర సరుకులు, ఉప్పు, పప్పు, నూనె ఇతర సరుకులు అమ్ముకుంటున్న గిరిజన సంక్షేమశాఖ హాస్టల్ గర్ల్స్ చర్ల, సత్యనారాయణపురం ఎస్టీ బాయ్స్ హాస్టల్ వార్డెన్లు తక్షణమే విధులు నుండి తొలగించి, వారిపై జిల్లా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలనీ పివైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు కామ్రేడ్ ముసలి సతీష్ డిమాండ్ చేశారు. శుక్రవారం రోజు శ్రీరామనవమి రోజు ఐటీడీఏ భద్రాచలం డిప్యూటీ డైరెక్టర్ (డిడి) పర్ణశాల డ్యూటీలో భాగంగా గిరిజన బాలికల హాస్టల్ వార్డెన్ నాగమణికి ఫోన్ చేసి వంట ఏర్పాటు చెయ్యండి. విజిట్ కి వస్తున్నాం అని చెప్పిమరి విజిట్ కి వచ్చారనే విషయాన్ని జిల్లా అధికారులు అర్థం చేసుకోవాలనీ, చర్ల మండలంలో ఉన్న ఎస్టీ గర్ల్స్ హాస్టల్స్, సత్యనారాయణపురం ఎస్టీ బాయ్స్ హాస్టల్ విద్యార్థి విద్యార్థినీల బియ్యం, పప్పులు అమ్ముకుంటూ, ఉత్త నీళ్లచారు, చాలిచాలని అన్నం పెడుతూ, వంట చేసే వాళ్ళు ముగ్గురు ఉన్న, విద్యార్థులతో వంట కూడా వండిస్తూ, చపాతిలు కూడా రుద్దిస్తున్నారు. విద్యార్థుల పొట్టకొడుతుంటే ఎన్నిసార్లు డిడికి కంప్లైంట్ చేసిన పట్టించుకోని పరిస్థితి అని, సమస్యలను పట్టించుకొని డిడికి కూడా ఇందులో వాటా ఉందని స్పష్టంగా అర్థం అవుతుంది. ఎలాంటి అనుభవం ఈ ఇద్దరు వార్డెన్ లను విధులలో నుండి తొలగించి అనుభవం కలిగిన వార్డెన్ లను ఏర్పాటు చెయ్యాలని, పివైఎల్ ప్రగతిశీల యువజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షుడు కామ్రేడ్ ముసలి సతీష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యనారాయణపురం ఎస్టీ బాయ్స్ ఆస్టల్ వార్డెన్, అతను బయట ఉంటున్న రూములో బియ్యం, పప్పులు దింపించుకుంటూ, రోజు హాస్టల్ కు చాలిచాలనీ బియ్యం, పప్పులు బైక్ పై తెస్తూ, వంట చెస్తున్నవర్కర్లకు ఇస్తూన్నరనీ, బయట కేజీ బియ్యం 30రూపాయలకి ఇస్తూ, క్వింటా 3000 రూపాయలకు అమ్ముకొని, సొమ్ముచేసుకొని, భోగాలు అనుభవిస్తున్నాడనీ, విద్యార్థులు అన్నం సరిపోవడం లేదని, నీళ్లచారు పోతున్నారని చెపితే మీరు ఎవరికి చెపుతారో చెప్పుకోండి అని, నేను పెట్టిందే తినాలి, దుష్పదాజాలంతో మాట్లాడుతూ, విద్యార్థులను ఇష్టానుసారంగా కొడుతున్నాడని, మహిళా వర్కర్లతో కూడా తప్పుగా మాట్లాడుతూ ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నాడని, హాస్టల్ వాతావరణం మొత్తం చెత్త చెదారంతో నిండి ఉందని, అనుభవం లేని ఇలాంటి వార్డెన్ ను తొలగించకాపోతే 108మంది విద్యార్థులు వచ్చే సంవత్సరానికి 50శాంతం పడిపోతుందని, అనుభవం కలిగిన వార్డెన్ ను తక్షణమే ఏర్పాటు చెయ్యాలని, విద్యార్థులను భయందోళనకు గురిచేస్తున్న వార్డన్ లపై చట్టపరమైన కఠినమైన చర్యలు వెంటనే తీసుకోవాలని పివైఎల్ ప్రగతిశీల యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జిల్లా అధికారులను కోరుతున్నాము, లేనియడలా దశలవారి ఆందోళనలు చేస్తామని హెచ్చరిస్తున్నాం అని ఆయన తెలిపారు.

# సీఎం.రిలీఫ్.ఫండ్ చెక్కు పంపిణీ చేసిన రెడ్డిపల్లి సర్పంచ్ నరసింహులు...



**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం ఏప్రిల్ 01:** చేగుంట మండలంలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన మంద రాజులు గారి అల్లుడు అయిన ఫణి కుమార్ కు ముఖ్యమంత్రి సహాయనిధి 30000/-రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నర్సింహ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్,పాలకవర్గ సభ్యులు శంభుని హరి,సెక్రెటరీ,గ్రామ ప్రజలు తోట కిషన్, తిగుల బిక్షపతి,తీగుల దామోదర్, స్వామి,మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం లో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ మండల కోశాధికారి సోమకసత్యనారాయణ



**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం ఏప్రిల్ 1.** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం కూనవరం మండలం రాష్ట్ర పార్టీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రంపచోడవరం ఎమ్మెల్యే రాష్ట్ర ఎస్టి సంక్షేమ చైర్ పర్సన్ మిర్యాల శిరీష దేవి భాస్కర్ ఆదేశాల మేరకు ఈరోజు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో సచివాలయ సిబ్బందితో కలిసి పెన్షన్ ఇవ్వటం జరిగింది ఈ కార్యక్రమంలో కూనవరం తెలుగుదేశం పార్టీ మండల కోశాధికారి సోమకసత్యనారాయణ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు



**ప్రజావాణి ప్రతినిధి పోనవరం మండలం ఏప్రిల్ 1.:** పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కూనవరం మండలం ఈరోజు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మన రంపచోడవరం నియోజవర్గం ఎమ్మెల్యే రాష్ట్ర ఎస్టీ సంక్షేమ చైర్ పర్సన్ మిరియాల శిరీష దేవి భాస్కర్ ఆదేశాల మేరకు కూటూరు గ్రామపంచాయతీ ముల్లూరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో పాల్గొని పెన్షన్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో కూనవరం తెలుగుదేశం పార్టీ తెలుగు రైతు మండల ప్రధాన కార్యదర్శి తుంగల కన్నారావు గ్రామ కమిటీ అధ్యక్షులు సోడా నాగేశ్వరావు ప్రధాన కార్యదర్శి శీలం సుబ్బారావు సొసైటీ డైరెక్టర్ సేలం సత్యం వార్డ్ నెంబరు దాసరి సత్యం నాయకులు నాగుల శ్రీనివాసరావు సచివాలయం సిబ్బంది బుక్ కీపర్ శీలం చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు

## కూనవరం మండలంలో ఆదర్శంగా నిలిచిన యువనేత.4 కుటుంబాలను దత్తత తీసుకున్న ఏచ్చు రవి



**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం ఏప్రిల్. 1.:** పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కూనవరం: మండలం సామాజిక బాధ్యతలో తనదైన ముద్ర వేస్తూ, కూనవరం తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు మరియు యువ నాయకులు ఏచ్చు రవి ఒక గొప్ప నిర్ణయాన్ని తీసుకున్నారు. మండలంలోని కూనవరం గ్రామం 4. పేదకుటుంబాల ను దత్తత తీసుకుని, వారి బాధ్యతను స్వీకరించడం ద్వారా అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా గుర్తింపు రవి చేసిన ఈ సేవా కార్యక్రమం కేవలం కూనవరం మండలానికే పరిమితం కాకుండా, మొత్తం జిల్లా వ్యాప్తంగా పార్టీకి మరియు ఆయనకు మంచి పేరు తీసుకువచ్చింది. అభినందనల జల్లు: ఏచ్చు రవి తీసుకున్న ఈ నిర్ణయాన్ని కూనవరం మండల టీడీపీ అధ్యక్షులు మరియు ఇతర ముఖ్య నాయకులు ప్రత్యేకంగా అభినందించారు. సేవా స్ఫూర్తి ఒక యువ నాయకుడిగా సమాజం పట్ల ఆయన చూపిస్తున్న చొరవ, ఇతర యువ కార్యకర్తలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది. తన సేవా గుణంతో పార్టీకి మరియు జిల్లాకు గౌరవం తెచ్చిన ఏచ్చు రవికి హృదయపూర్వ శుభాకాంక్షలు. తెలుపుతూ. ఎడవల్లి. భాస్కర్ రావు కూనవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు తెలుగుదేశం పార్టీ మండల కమిటీ

# డీడీలు లేకుండానే లోడులూ..

- ఇసుక రవాణా... అక్రమార్కుల దందా ఉద్ధృతి!
- సారపాక కేంద్రంగా ఇతర రాష్ట్రాలకు ఇసుక స్మగ్లింగ్.

**బూర్గంపాడు/మన ప్రజావాణి (ఏప్రిల్ 01):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలోని సారపాక ప్రాంతంలో ఇసుక అక్రమ రవాణా రోజురోజుకు పెరుగుతూ నియంత్రణ తప్పుతోంది. ప్రభుత్వ నిబంధనలను పూర్తిగా ఉల్లంఘిస్తూ, డీడీ (డిమాండ్ డ్రాఫ్ట్) లేకుండా ట్రాక్టర్లు, లారీల ద్వారా ఇసుకను తరలిస్తూ, అక్రమార్కులు లక్షల రూపాయలు దోచుకుంటున్నారనే ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. సారపాక పరిసర ప్రాంతాల్లోని ఇసుక రీచ్‌లలో రాత్రి వేళల్లో భారీగా తవ్వకాలు నిర్వహించి, ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను గుట్టుచప్పుడు కాకుండా తరలిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. చెక్‌పోస్టులను తప్పించుకునేందుకు గ్రామీణ రహదారులను వినియోగిస్తూ, సమీప జిల్లాలతో పాటు ఇతర రాష్ట్రాలకు కూడా ఇసుకను అక్రమంగా పంపిస్తున్నారని సమాచారం.

**అధికారుల నిర్లక్ష్యమే కారణమా?**

ఈ అక్రమాల వెనుక అధికారుల నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపం ప్రధాన కారణమని ప్రజలు మండిపడుతున్నారు. చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఉన్న అధికారులు కళ్లుమూసుకుని ఉండటంతో ఇసుక మాఫియా మరింత రెచ్చిపోతోందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**ప్రభుత్వానికి భారీ ఆదాయ నష్టం**

డీడీ లేకుండా ఇసుక రవాణా జరగడం వల్ల ప్రభుత్వ ఖజానాకు



CONSUMER COPY
GOVERNMENT OF TELANGANA
Telangana State Mineral Development Corporation
FORM - E - TRANSIT PASS
BHADRADRI KOTHAGUDEM District

| | |
|---|---|
| Name of the Mineral | SAND |
| District Code | 00 |
| Customer Name | Mandava Ramanji |
| Date & Time of Despatch | 2026-03-30 17:15:40.15 |
| Order Id & Date | ORD13548232 2026-03-29 15:33:13.433 |
| Transit Pass No | TRAN10076751F7 |
| Order Quantity | 19.50 MT |
| Order Amount(Rs.) | 7707.50(375.00/-Per MT) |
| Consigner Name | Kudunuru De-Siltation (2025) |
| Stockyard Address | Kudunuru Village,Cherla (M) Bhadradri Kothagudem (Dist) |
| Stockyard Person Contact No | M.RAMBABU,Ph:7675945684 |
| Delivery Address | KothagudemKothagudem,Bhadradri Kothagudem |
| Contact Number | 9502326207 |
| Loaded Quantity | 19.50 MT |
| Gross Vehicle Weight | 28000.00 KG |
| Vehicle Regn. No | TS28TB2223 |
| Driver Name | SEKAR |
| Contact Number | 8008280376 |

Validity of Transit Pass

| Kms | Hours | Kms | Hours |
|---|---|---|---|
| 0-50 | 4 | 151-200 | 8 |
| 51-100 | 4 | 201-300 | 10 |
| 101-150 | 6 | 301-400 | 18 |

Note: Price includes all taxes and ...
"Under Section113(3) of Motor Vehicles Act -1988 and under Rule 398 (2) of Telangana Motor Vehicle Rules -1989."Provided that no goods vehicle shall be deemed to have contravened the Laden weight restrictions, if the excess weight is not more than 5% of the permitted Laden weight "
"Please do not pay any bribe or tips to anyone in the Stockyard if you pay it will lead to loss of their job and livelihood and your vehicle will not be allowed to take sand from TGMDC Stockyards ... If any one demands money please inform TGMDC Toll free number 155242.
TGMDC
Bhadradri Kothagudem Dist

భారీగా ఆదాయం కోల్పోతున్నదని నిపుణులు చెబుతున్నారు. ఇది



ప్రజా సంపద దోపిడీగా మారిందని అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**పర్యావరణానికి పెను ముప్పు**

నియంత్రణ లేకుండా నదీ పరీవాహక ప్రాంతాల్లో ఇసుక తవ్వకాలు జరగడం వల్ల భూగర్భ జలాలు తగ్గిపోవడంతో పాటు పర్యావరణ సమతుల్యతకు కూడా భంగం కలిగే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**ప్రజల డిమాండ్**

జిల్లా అధికారులు, పోలీస్ శాఖ వెంటనే రంగంలోకి దిగి అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అక్రమార్కులపై కేసులు నమోదు చేయాలి వాహనాలను స్వాధీనం చేసుకోవాలి చెక్‌పోస్టులను బలోపేతం చేయాలి. రాత్రి పహారా పెంచాలి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఇసుక మాఫియాపై కఠిన చర్యలు తీసుకోకపోతే, మరింత విస్తరించే ప్రమాదం ఉందని ప్రజలు హెచ్చరిస్తున్నారు.

# మణుగూరులో సింగరేణి వ్యవహారం

- యూనియన్ లీడర్ల 'అప్రభుత్వ పాలన'పై ఆరోపణలు
- అనుమతులు లేకుండానే విద్యుత్ కనెక్షన్లు...?
- మణుగూరులో సింగరేణి హాట్ టాపిక్ యూనియన్ లీడర్లే అసలు అధికారులు...?
- అనుమతులు లేకుండానే కరెంటు కలెక్షన్లు పెద్ద ఎత్తున అక్రమాలు...?
- జిఎం కు తెలియకుండా కనెక్షన్లు...? యూనియన్ ప్రభావం పై ప్రశ్నలు...?
- పార్లల్ పాలన ఆరోపణలు యూనియన్ మాట చట్టమా...?







**మణుగూరు/మన ప్రజావాణి (ఏప్రిల్ 01):** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్.సిసిఎల్) మణుగూరు ఏరియాలో పరిపాలనా వ్యవస్థపై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కూనవరం పంచాయతీ పరిధిలోని వైయస్సార్ నగర్‌లో కొంతమంది ఇళ్లకు అధికారిక అనుమతులు లేకుండానే విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేసినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారం యూనియన్ లీడర్ల ప్రభావంతో జరిగిందనే ఆరోపణలు మరింత సంచలనం రేపుతున్నాయి. స్థానికుల వాదన ప్రకారం, యూనియన్ నాయకులు ఏరియా వర్క్‌షాప్ అధికారులకు ప్రత్యక్షంగా సూచనలు ఇచ్చి, వారి ద్వారా ఈ కనెక్షన్లు కల్పించారని తెలుస్తోంది. మరింత ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే, ఈ మొత్తం ప్రక్రియ ఏరియా జనరల్ మేనేజర్‌కు తెలియకుండానే జరిగిందని చెబుతున్నారు. దీంతో అధికార వ్యవస్థపై యూనియన్ లీడర్ల ప్రభావం ఎంతవరకు పెరిగిందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇదిలా ఉండగా మణుగూరుకు చెందిన సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నే రవి సమాచారం హక్కు చట్టం (ఆర్టీఐ) ద్వారా వివరాలు కోరగా, వైయస్సార్ నగర్‌లో ఎటువంటి విద్యుత్ మీటర్లు మంజూరు చేయలేదని, అధికారిక సమాధానం వచ్చినట్లు తెలిపారు. అయితే ఇదే విషయంపై ఏరియా వర్క్‌షాప్ ఇంజనీర్‌ను ప్రశ్నించగా, యూనియన్ లీడర్ల సూచనల మేరకు కనెక్షన్లు ఇచ్చినట్లు, జనరల్ మేనేజర్ నుంచి ఎటువంటి లిఖితపూర్వక ఆదేశాలు లేవని వెల్లడించినట్లు సమాచారం. ఒకవైపు ఆర్టీఐ సమాధానం, మరోవైపు ఫీల్డ్ స్థాయి వాస్తవాలు పరస్పరం విరుద్ధంగా ఉండటం, అధికార యంత్రాంగం పారదర్శకతపై గంభీర అనుమానాలకు తావిస్తోంది. "యూనియన్ లీడర్ల మాటే అధికారులకు శాసనంగా మారిందా?" అనే ప్రశ్నలు స్థానిక వర్గాల్లో వినిపిస్తున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నిజానిజాలు వెలికితీసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. లేదంటే, ఇది భవిష్యత్తులో మరిన్ని అవకతవకలకు దారితీసే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు.

# ముదిరాజుల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి పులి దేవేందర్

- కోనాపురంలో ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపన
- ముదిరాజులు ఐక్యతకు కృషి చేయాలి





**చెన్నారావుపేట ఏప్రిల్ 01 (ప్రజావాణి) :** ముదిరాజుల కుల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి అని ఆ తల్లి ఆశీస్సులతో సమాజంలో ముదిరాజులు విద్యా ఉద్యోగ రంగాల్లో రాణించాలని ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (మెపా) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు. బుధవారం వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం కోనాపురం గ్రామంలో నిర్వహించిన పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పులి దేవేందర్ మాట్లాడుతూ.. కోనాపురం ముదిరాజులు భక్తిశ్రద్ధలతో అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించడం ఇతర గ్రామాలకు ఆదర్శమని కొనియాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ముదిరాజులు ప్రతి శుక్రవారం తమ గ్రామాల్లోని పెద్దమ్మ గుడిలో పూజలు నిర్వహించాలని దీనివల్ల మానసిక ప్రశాంతతతో పాటు జాతి ఐక్యత పటిష్టమవుతుందని అన్నారు. కార్యక్రమంలో భాగంగా ఇటీవల జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన ముదిరాజ్ ప్రజాప్రతినిధులను ఘనంగా సన్మానించారు. అనంతరం కుల పెద్దలతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా మెపా వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కీసరి సాంబరాజు మండల కుమారస్వామి మాట్లాడుతూ.. కార్యక్రమాన్ని దిగ్విజయం చేసిన బంధువులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు బోనాల యాకయ్య, కుల పెద్దలు కీసరి సాంబరాజు, మండల కుమారస్వామి, కీసరి రాజు, అన్నేబోయిన సారంగం, మండల నాగార్జున, నరసింహ రాములు, నరసింహ స్వామి, కీసరి శివ, లక్క హరీష్, జంగిలి రవికుమార్, బోనాల భద్రయ్య, కీసరి సదయ్య, అన్నేబోయిన స్వామి, బోనాల రాకేష్, మెపా కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన ముదిరాజ్ బంధువులు తదితరులు పాల్గొన్నారు.

### లింగంపేట్ శ్రీ శ్రీ శ్రీ ఉత్తర శబరిమల అయ్యప్ప స్వామి ప్రాణ ప్రతిష్ట మహోత్సవానికి విచ్చేసిన టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి





**ప్రజావాణి ఏప్రిల్ :1కామారెడ్డి జిల్లా ప్రతినిధి** ఈరోజు లింగంపేట్ మండల కేంద్రంలోని లింగంపేట్ శ్రీ శ్రీ శ్రీ ఉత్తర శబరిమల అయ్యప్ప స్వామి ప్రాణ ప్రతిష్ట మహోత్సవానికి విచ్చేసిన టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి కుంభ భిషేకం అయ్యప్ప శిఖరం పైన కల్చ పూజ చేసారు అయ్యప్ప భక్తులతో కలిసి దర్శించుకున్నారు ఈ కార్యక్రమంలో,జిల్లా అధ్యక్షులు,ఏలే మల్లికార్జున్, లింగంపేట్ మండల్ అధ్యక్షులు, బుర్ర నారా గౌడ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీలు జూలూరి సుధాకర్,నిమ్మ విజయకుమార్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు,పంపరి లక్ష్మణ్,మాజీ కౌన్సిల్, పంపరి శ్రీనివాస్, చాట్ల వంశీ, సాయి బాబా,కోటి,బండారి శ్రీకాంత్, బల్ల శ్రీనివాస్,అరుణ్,పండు శ్రీకాంత్,శేఖర్, ఉన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో రుచికరమైన ప్రజా పాలన

- లబ్ధిదారులతో కలిసి వంటావార్పు.



**చెన్నారావుపేట ఏప్రిల్ 01 (ప్రజావాణి)** :ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని జల్లి గ్రామ పంచాయతీ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం వినూత్న కార్యక్రమం నిర్వహించారు. అంగన్‌వాడీ లబ్ధిదారులైన గర్భిణీలు బాలింతలు వారి కుటుంబ సభ్యులతో కలిసి వంటల కార్యక్రమం నిర్వహించి పౌష్టికాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ యాట సుధాకర్, ఉప సర్పంచ్ మెరుగు బాబు, సీడీపీఓ మధురిమ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో అంగన్‌వాడీల పాత్ర కీలకమని, ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లబ్ధిదారుల జంటలతో కలిసి స్వయంగా వంటలు చేయించడం వల్ల ఆహారపు అలవాట్లపై వారికి మరింత అవగాహన కలుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు బోడ మోతిలాల్, శిరీష, కొర్ర మోహన్, పోలిశెట్టి చిట్టిబాబు, ఐసీడీఎస్ సూపర్వైజర్లు వాసంతి, రాధా,పాఠశాల హెచ్‌ఎం వెంకటేశ్వర్లు, ఈరియా, అంగన్‌వాడీ టీచర్లు రమాదేవి, కృష్ణవేణి, రజిత, ఆయాలు సుజాత, లలిత,అనిల్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి పెళ్లి కూతురికి పుస్తె మట్టలు అందజేసిన టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

**ప్రజావాణి ఏప్రిల్ :1కామరెడ్డి జిల్లా ప్రతినిధి:** ఈరోజు కామారెడ్డి నియోజకవర్గం లోని ఇస్రోజీవాడి గ్రామంలో సోమవారం సాయిలు భూదేవి కుమార్తె సౌందర్య ఇంట్లో పరిస్థితి బాలేనందున పెళ్లికూతురు తల్లి మరి కుటుంబ సభ్యులు ఇస్రోజీవాడి గ్రామ ప్రజలు టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి గారిని కోరగా వెంటనే స్పందించి ఇస్రోజీవాడి గ్రామానికి వెళ్లి పెళ్లికి సంబంధించిన పుస్తె మట్టలు స్వయంగా అందజేశారు,ఈ కార్యక్రమంలో,జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీలు జూలూరి సుధాకర్,నిమ్మ విజయకుమార్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు,పంపరి లక్ష్మణ్,మాజీ కౌన్సిల్, పంపరి శ్రీనివాస్, చాట్ల వంశీ, సాయి బాబా, ప్రణీత్,అజీజ్,వార్డ్ మెంబర్లు ఉన్నారు,కోటి,బండారి శ్రీకాంత్, బల్ల శ్రీనివాస్,అరుణ్,పండు శ్రీకాంత్,శేఖర్, ఉన్నారు.



## పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవానికి హాజరైన భాజపా అధ్యక్షుడు



**తంగళ్ళపల్లి ప్రజావాణి ఏప్రిల్ 01** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం అంకుసాపూర్ గ్రామంలో ముదిరాజు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవానికి భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డిబోయిన గోపి హాజరై భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం ఆలయ కమిటీ సభ్యులు, ముదిరాజు సంఘం సభ్యులు కలిసి ఆయనను శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధి, గ్రామ ప్రజల ఐక్యత, సంప్రదాయాల పరిరక్షణ ఎంతో ముఖ్యమని తెలిపారు. స్థానిక ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి గ్రామ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, మాజీ జడ్పీటీసి కోడి అంతయ్య,పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, ముదిరాజు సంఘం సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోళ్లను రద్దు చేయాలి. ...కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి....

**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 1** గరిడేపల్లి మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోళ్లను చట్టాలను రద్దు చేయాలని నిరసన కార్యక్రమం ఉద్దేశించి సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎస్ కే యాకూబ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడి సమస్యలను కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వాలు సమస్యలను పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. కనీస వేతనం 26,000 ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పుని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. గ్రామాలలో రాజకీయ వేధింపులు జరుగుతున్న అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని వారి విమర్శించినారు. చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్లు. మరియు ఆయాలు. ఆశ వర్కర్లు. గ్రామపంచాయతీ కార్మికులు. మధ్యాహ్నం భోజన కార్మికులు. ఆటో కార్మికులు కార్మికులు . గ్రామీణ హమాలీలు. లు. వీరి సమస్యలపై వెంటనే కేంద్ర ప్రభుత్వాలు సమస్యలను పరిష్కారం చేయకపోతే రానున్న కాలంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని వారు అన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలు ఇచ్చిన కార్మికులు హామీలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. నాలుగు లేబర్ కోళ్లను సంబంధించిన చట్టాలను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయమని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వం వారికి పంపాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. రానున్న కాలంలో కార్మిక పోరాటాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తామని వారు అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో సత్యం వెంకన్న. సరిత శ్రీలక్ష్మి ఉమా లక్ష్మి అంజమ్మ పుష్పాంజలి సైదమ్మ కోటేశ్వరి భవాని వెంకటమ్మ లక్ష్మి నాగమణి రాంబాయి సంధ్య ధనలక్ష్మి సావిత్రి సైదమ్మ. గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు



# రక్తదాన శిబిరం తో ఆదర్శంగా నిలిచిన ధర్మారావుపేట గ్రామం

- తల సేమియా వ్యాధి చిన్నారుల కోసం రక్తదాన శిబిరం
- ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు, ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్



**ప్రజావాణి ఏప్రిల్ :1 కామారెడ్డి జిల్లా ప్రతినిధి:**కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలం ధర్మరావుపేట గ్రామంలో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం కామారెడ్డి రక్తదాతల సమూహం మరియు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ షేక్ ఉమర్,ఉప సర్పంచ్ అశోక్ రెడ్డి, వార్డు సభ్యులు,యువజన సంఘాల సహకారంతో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతం కావడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు,ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్ లు తెలియజేశారు. 47 సార్లు రక్తదానం చేసి ఆదర్శంగా నిలుస్తున్న రక్తదాత సామల సంతోష్ రెడ్డి ని సన్మానించడం జరిగింది.ఈ రక్తదాన శిబిరంలో 51 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ బాలు, ఎర్రం చంద్రశేఖర్ లు మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ షేక్ ఉమర్,ఉప సర్పంచ్ లు,యువ పాలకవర్గం తలసేమియా వ్యాధి చిన్నారుల ప్రాణాలను కాపాడడం కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి కామారెడ్డి జిల్లాకే ఆదర్శంగా నిలవడం జరిగిందని, వారందరికీ కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఈ చిన్నారుల కు ప్రతి 15 రోజులకు రక్తం జీవితాంతం అవసరం ఉంటుందని వారి ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యత సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరి పైన ఉన్నదని అన్నారు.రక్తదానం చేసిన రక్తదాతలకు ప్రశంస పత్రాలను, స్టీల్ వాటర్ బాటిల్ లు,టిఫిన్ బాక్స్ లను అందజేసిన దాతలు కమ్మరి ప్రవీణ్,దోమకొండ శ్రీనివాస్, మందుల రామచంద్రం లను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతి సుధాకర్,కోశాధికారి కస్వ వెంకన్న,ఎల్లంకి సుదర్శన్, నంగునూరి కాశీనాథం గ్రామ యువత పాల్గొనడం జరిగింది.

# 60 ఏళ్ల సాగు... నేటికీ దక్కని హక్కు

- రేకొండ రైతుల ఆవేదన
- ప్రజాదర్బార్‌లో ప్రభుత్వానికి విన్నవించిన బాధితులు



**మన ప్రజావాణి ప్రతినిధి (చిగురుమామిడి):**కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామానికి చెందిన సుమారు 120 ఎకరాల భూములను రికార్డుల్లో 'సీలింగ్ భూములు'గా చూపించడం పై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమస్యను పరిష్కరించి పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేయాలని కోరుతూ హైదరాబాద్‌లో జరిగిన 'ప్రజాదర్బార్'లో వినతి పత్రం సమర్పించారు.రేకొండ గ్రామ పరిధిలోని సుమారు 120 ఎకరాల భూమిని పూర్వపు పట్టాదారులైన వెలిమల రంగోపాల్ రావు, వెలిమల మదన్ మోహన్ రావు కుటుంబ సభ్యుల నుంచి సుమారు 60 సంవత్సరాల క్రితం నిరుపేద సన్నకారు రైతులు కొనుగోలు చేశారు. కోర్టు డిక్రీలు, రిజిస్ట్రేషన్లు, సాదాబైనామాల ఆధారంగా కొనుగోలు చేసి ఆరు దశాబ్దాలుగా సాగు చేస్తున్నప్పటికీ, ప్రభుత్వ రికార్డుల్లో పొరపాటున 'సీలింగ్ భూములు'గా నమోదు కావడంతో రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని వారు తెలిపారు.పట్టాదారు హక్కులు లేకపోవడంతో రైతు బీమా, సబ్సిడీలు, బ్యాంకు రుణాలు వంటి ప్రభుత్వ ప్రయోజనాలు అందక ఆర్థికంగా కుంగిపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. చట్టపరమైన రక్షణ లేక సాగు చేస్తున్న భూములపై ఎప్పటికప్పుడు భయాందోళనల మధ్య జీవనం సాగిస్తున్నామని పేర్కొన్నారు.రికార్డుల్లో ఉన్న పొరపాటును తక్షణమే పునర్విచారణ చేసి సరిదిద్దాలని, సాగులో ఉన్న అసలైన పేద రైతులకు వెంటనే పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేసి హక్కులు కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.రైతుల సమస్యను సావధానంగా విన్న మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డి సానుకూలంగా స్పందించారు. 60 ఏళ్లుగా సాగులో ఉన్న పేద రైతులకు అన్యాయం జరగనివ్వమని, ఈ అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు పరపాటి వెంకటరెడ్డి, రాగుల మాధవరెడ్డి, గడ్డం కొమరయ్య, పిట్టల శ్రీనివాస్, ఎం డి ఫిరోజ్ ఖాన్, మిర్యాల కనకా రెడ్డి,మామిడి వెంకటయ్య ,మామిడి చంద్రయ్య, మామిడి భీమయ్య, అందె సతీష్, బావు సుధాకర్, అరిగెల ప్రభాకర్, వంగ అనిల్, అరిగెలా రాజేందర్, గంగ అదిరెడ్డి, మల్క బీరయ్య, అప్పల మల్లయ్య, పిక్కల శ్రీనివాస్, చంచల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



తేదీ: 31-03-2026

REVENUE DEPARTMENT TAPPALS 31 MAR 2026

# ప్రజా సమస్యల పరిష్కారమే సిపిఐ లక్ష్యం;- మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్

- ఇంటింటికి భారత కమ్యూనిస్టు పార్టీ





**మేడిపల్లి ఏప్రిల్ 01( మన ప్రజావాణి)** ప్రజా సమస్యల పరిష్కారమే సిపిఐ లక్ష్యమని మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ అన్నారు.బుధవారం బోడుప్పల్ సర్కిల్ 11వ డివిజన్ ఇందిరా నగర్ కాలనీలో మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో ఇంటింటికి సిపిఐ పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రచ్చ కిషన్ మాట్లాడుతూ కుల,మత, అవకాశవాద రాజకీయాలను తిప్పికొడదాం. మహనీయుల వాక్కులను,రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం ,దేశంలో పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం,రైతుల కష్టాలు, విద్య ఆరోగ్య రంగాలలో సంక్షోభం ఇవన్నీ ప్రజల జీవితాలను కుదిపేస్తున్నాయి.ఈ నేపథ్యంలో కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా ప్రజల పక్షాన నిలబడి ఇంటింటికి సిపిఐ ప్రజా సమస్యల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోని వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం,పోరాటాల ద్వారా పరిష్కారం సాధించడం కోసం కార్యాచరణ రూపొందిస్తామని, పంటలకు సరైన కనీస మద్దతు ధర ఎం ఎస్ పి లేకపోవడం ఎరువులు,విత్తనాల ధరలు పెరగడం రుణ భారం వల్ల ఆత్మహత్యలు పంట బీమా సరైన విధంగా అమలు కాకపోవడం,కార్మికుల సమస్యలు కనీస వేతనాలు అమలు కాకపోవడం, కాంట్రాక్ట్ వ్యవస్థ పెరుగుదల కార్మిక హక్కుల ఉల్లంఘన, ఫీజుల భారంతో చదువు భారం అవుతుంది.ప్రభుత్వ పాఠశాల నిర్లక్ష్యం,ఉద్యోగ అవకాశాలోపం,ఆరోగ్య సమస్యలు ప్రభుత్వ ఆసుపత్రిలో సదుపాయాల లేమి,ప్రైవేట్ ఆస్పత్రుల దోపిడీ,మందుల ధరల పెరుగుదల.పెట్రోల్,డీజిల్, గ్యాస్ ధరలు ఆకాశాన్ని అందుతున్నాయని,నిత్యవసర సరుకుల ధరలు పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.గృహ సమస్యలు ఇల్లు లేని పేదలకు ఇల్లు ఇవ్వడంలో విఫలం,గృహప్రదకాలలో అవినీతి మౌలిక వసతులు, తాగునీటి సమస్య,డ్రైనేజీ, రోడ్లు దారుణ సితి పట్టణ ప్రాంతాలలో అభివృద్ధి లేకపోవడం,ప్రభుత్వం వైఫల్యాలపై ప్రశ్నించాల్సిన సమయం వచ్చిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల సిపిఐ పార్టీ సహా కార్యదర్శి సిహెచ్ మాధవి, జి నాగరాజు,బీసీ సంఘం జిల్లా నాయకురాలు కే ప్రమీల,మండల కౌన్సిల్ సభ్యులు భూతం ఐలయ్య, నరసమ్మ,సిపిఐ పార్టీ నాయకులు ఇస్తారీ, సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఖ్రా రాజారెడ్డి జనసేవా ట్రస్ట్ సారధ్యంలోలి కామారెడ్డి నియోజకవర్గ పరిధిలోనీ అన్ని ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం 6000 డెస్క్ బెంచీలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయి.

**ప్రజావాణి ఏప్రిల్ :1కామారెడ్డి జిల్లా ప్రతినిధి :**ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కామారెడ్డి నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాల, ఖ+దీఎ బాలికల పాఠశాలలో, సాంఘిక సంక్షేమ పాఠశాల ఇలా అన్ని రకాల ప్రభుత్వ పాఠశాలల్లో 1 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు చదువుతున్న ప్రతి విద్యార్థి కి సౌకర్యవంతంగా ఉండేందుకు, నాణ్యమైన విద్య అందించే ఉద్దేశంతో , ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో కూడా విద్యార్థుల సంఖ్య పెరగాలనే ఉద్దేశంతో గౌరవ కామారెడ్డి శాసన సభ్యులు శ్రీ కాటిపల్లి వెంకట రమణ రెడ్డి గారు ఖ్రా రాజారెడ్డి జనసేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో దాదాపు 18.000 మంది విద్యార్థిని విద్యార్థుల కోసం సుమారు 4 కోట్ల రూపాయల వ్యయం 6000 డ్యూయల్ డెస్క్ లు పంపిణీకి సిద్ధం చేశారని, ఈ నెల 4వ తేదీ నుండి విద్యార్థుల సంఖ్య ఆధారంగా స్వయంగా పాఠశాలకు అందించడం జరుగుతుందని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డిలిప్రభుత్వ పాఠశాలలకు అనేక మౌలిక సదుపాయాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో చదివించేందుకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.





# కార్మికులను బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలి

**● కార్మిక సంఘం సి ఐ టి యూ డిమాండ్.**







**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 01:**కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ,కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాసే విధంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్జీ టూ ఏరియాలో నల్ల బ్యాడ్జీలతో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు.కరోనా కష్ట కాలంలో ప్రజలు ప్రాణభయంతో అల్లాడుతుంటే,కేంద్ర ప్రభుత్వం కార్మిక సంఘాలతో కనీస చర్చలు జరపకుండా 29 కార్మిక చట్టాలను రద్దు చేసి,వాటి స్థానంలో నాలుగు కోడ్స్‌ను తీసుకురావడం దుర్మార్గమని కుంట ప్రవీణ్ మండిపడ్డారు .కార్పొరేట్ సేవలో కేంద్ర ప్రభుత్వం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో కార్మికులను కట్టు బానిసలుగా మార్చి, పారిశ్రామిక వేత్తలకు మేలు చేసేందుకే ఈ చట్టాలను అమలు చేస్తున్నారని సిఐటియు నాయకులు విమర్శించారు.రాష్ట్రాల వ్యతిరేకత ఇప్పటికే తమిళనాడు,కేరళ,పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాలు ఈ లేబర్ కోడ్స్ కార్మిక ప్రయోజనాలకు వ్యతిరేకమని గళమెత్తాయని,అదే రీతిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా వీటిని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని బ్రాంచ్ సెక్రటరీ కుంట ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.హక్కుల పరిరక్షణ గతంలో పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని,ఎనిమిది గంటల పని దినాన్ని యథాతథంగా కొనసాగించాలని పట్టుబట్టారు.కార్మికుల ప్రాథమిక హక్కులను కాలరాసే హక్కు కేంద్రానికి లేదని,భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకుని ఈ నల్ల చట్టాలను పారద్రోలే వరకు మా పోరాటం ఆగదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బానోత్ వినయ్,ఏరియా అసిస్టెంట్ కార్యదర్శి రాంప్రసాద్,ఉపాధ్యక్షుడు సోమవారపు వెంకన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీ సంపత్ కుమార్,వైస్ ప్రెసిడెంట్ గద్దల నరసింహారావు,వకీల్‌పల్లి పిట్ సెక్రటరీ తిరుపతి,రాజశేఖర్, ఏరియా వర్క్ షాప్ ఓసిపి త్రి సీహెచ్‌పీ కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ శాఖల్లో కార్య కలాపాలు ఆన్లైన్లోనే జరగాలి...

**● అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి.**





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ఏప్రిల్ 01:**ప్రభుత్వ కార్యకలాపాల ఫైలు ఆన్లైన్ లోనే వేగంగా ఫైళ్ళ పరిష్కారం చూపడం జరుగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. బుధవారం రోజు కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అన్ని శాఖల జిల్లా అధికారులతో ఈ-ఆఫీస్ నిర్వహణ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిపాలనలో మరింత వేగం , పారదర్శకత , పర్యవేక్షణ పెంచేందుకు అన్ని ప్రభుత్వ శాఖల్లో కార్య కలాపాలు ఆన్లైన్లోనే జరగాలని జిల్లా కలెక్టర్ అన్ని శాఖల అధికారులకు ఆదేశించారు. ఏప్రిల్ 01-2026 నుండి అన్ని శాఖల్లో ప్రతి ఫైలును ఆన్లైన్లోనే నిర్వహించాలన్నారు. ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి విభాగం నుండి సాధారణ పరిపాలన వరకు అన్ని ఈ-ఆఫీస్ ద్వారానే ఫైళ్ల పరిష్కారం జరుగుతాయని అన్నారు. ఈ ఆఫీస్ తో ప్రభుత్వ అధికారులకు సులభంగా పనులు జరుగుతాయని, అలాగే వేగంగా ఫైళ్ళ కదలిక పూర్తవడంతోపాటు పారదర్శకత ఉంటుందన్నారు. కలెక్టరేట్ లోని ఏ.బి.సి.డి.ఈ తదితర సెక్షన్ లోని అధికారులు సాధారణ పరిపాలనతో పాటు రెవెన్యూ , లా అండ్ ఆర్డర్ , భూ సేకరణ , ప్రభుత్వ భూములు , కోర్టు కేసులు , సంక్షేమ పథకాలు , ప్రభుత్వ శాఖలో సంబంధిత ఉద్యోగుల పేరుతోనే (నేమ్ బెస్ట్ మెయిల్ ఐడి) క్రియేట్ అవుతుందని అన్నారు. మెయిల్ ఐడి తోనే అధికారుల అన్ని విధులు ఆన్లైన్లో కొనసాగించాలన్నారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులకు టోకెన్లు ఇవ్వడం జరిగిందని ఇక నుండి టోకెన్ల ద్వారానే ఈ సైన్ ద్వారానే ఫైళ్ళ పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు.వీటితోపాటు జిల్లాలో ఆయా శాఖల పరిధిలో అభివృద్ధి ,సంక్షేమ పరిపాలన విధులకు సంబంధించినవి ఆ శాఖ విభాగాధిపతి నుంచి జిల్లా కలెక్టర్ కు చేరుతాయన్నారు. ఈ ఫైలు అన్ని దాదాపు ఆన్లైన్లోనే కలెక్టర్ వద్దకు చేరుతాయని కలెక్టర్ ఆ ఫైలను పరిశీలించి తదుపరి చర్యలకై పరిష్కారం చూపడం జరుగుతుందన్నారు. భూ భారతి,ప్రజా పాలన తదితర దరఖాస్తుల పరిష్కారం ఆన్లైన్ ద్వారానే నిర్వహించడం జరుగు తుందని కలెక్టర్ సూచించారు. అనంతరం ఈ ఆఫీస్ నిర్వహణ పై అన్ని శాఖల అధికారులకు , సిబ్బందికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఈ డిస్టిక్ మేనేజర్ వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ జయమ్మ , అన్ని శాఖల జిల్లా అధికారులు , ఈ. డిస్టిక్ మేనేజర్ సాయి కుమార్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలంలో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ సుడిగాలి పర్యటన









**నల్లగొండ జిల్లా బ్యూరో (ప్రజావాణి) నల్లగొండ ఏప్రిల్ 01** ప్రభుత్వ సంస్థల తనిఖీ ప్రభుత్వ పథకాల అమలుపై క్షేత్రస్థాయిలో సిబ్బందికి సూచనలు ఉపాధి హామీ పనులు చేసే చోట కూలీలకు నీడతోపాటు తాగునీరు ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిని ఆదేశించారు వన మహోత్సవం కింద రానున్న వర్షాకాలంలో మొక్కలు నాటేందుకుగాను అన్ని గ్రామాలలో మొక్కలు నాటే స్థలాలను గుర్తించాలని నర్సరీలలో పెంచుతున్న మొక్కల గురించి గ్రామసభలలో ప్రజలకు తెలియజేసి వారి అభిప్రాయాలను తీసుకోవాలని సూచించారు బుధవారం జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలం వల్లాల అడ్లూరు గ్రామాలలో పర్యటించి పలు ప్రభుత్వ సంస్థలను ప్రభుత్వ పనులను తనిఖీ చేశారు ముందుగా వల్లాల గ్రామంలో గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పెంచుతున్న వనమహోత్సవం నర్సరీని తనిఖీ చేశారు నర్సరీలో పెంచుతున్న మొక్కలువాటి రకాలు గ్రామపంచాయతీ ద్వారా వాన కాలంలో నాటనున్న మొక్కల టార్గెట్ మొక్కలు నాటే స్థలాల గుర్తింపు గృహాలకు పంపిణీ చేసే మొక్కలు జియో ట్యాగింగ్ తదితర వివరాలన్నింటిని ఏపీఎం శంకరయ్య ఏపీవో జంగమ్మ వన సేవకుడు తంబయ్య ద్వారా అడిగి తెలుసుకున్నారు నర్సరీలో పెంచుతున్న మొక్కలకు ఎప్పటికప్పుడు నీరు పోస్తూ సంరక్షించాలని నర్సరీలో పెంచుతున్న మొక్కల విషయాలను గ్రామసభలో గ్రామస్తులకు చదివి వినిపించి వారి అభిప్రాయం సేకరించి గ్రామానికి అవసరమైన మొక్కలను పెంచేందుకు ప్రణాళిక రూపొందించాలని వానకాలంలో నాటనున్న మొక్కలకు ముందే స్థలాలను గుర్తించి ప్రణాళిక రూపొందించాలని గ్రామానికి నిర్దేశించిన 13800 మొక్కలు నాటేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు అనంతరం పక్కనే ఉన్న పల్లె ప్రకృతి వనాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి గ్రామస్తుల ఉదయం నడకకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు అనంతరం వల్లాల గ్రామ చెరువులో ఉపాధి హామీ పథకం కింద కూలీలు ఫిష్ పాండ్ తవ్వుతుండగా తనిఖీ చేశారు కాగా ఉపాధి హామీ పథకం కింద 6 లక్షల రూపాయల అంచనా వ్యయంతో 3000 పని దినాలు కల్పించేందుకు ఫిష్ పాండ్ పనులు చేపట్టగా కూలీలతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎంతమంది వస్తున్నారని పని ఎప్పుడు ప్రారంభించారని మెజర్మెంట్ ఎంత తీసుకున్నారని అడిగారు ఎండలకు పనిచేయలేకపోతున్నామని కూలీలు జిల్లా కలెక్టర్ కు తెలుపగా ఉదయం వచ్చి పని చేసుకోవాలని తక్కువ పని చేస్తే తక్కువ వేతనం వస్తుందని అలా కాకుండా ఎక్కువ పనులు చేసుకున్నప్పుడు ఎక్కువ వేతనం వచ్చేలా చూడాలని ఫిష్ పాండ్ తో పాటు ఫీడర్ ఛానల్ ఇతర పనులు చేసుకోవాలని చెప్పారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మస్టర్ ఇతర రిజిస్టర్లను పరిశీలించారు ఉపాధి హామీ పనులు చేసే చోట కూలీలకు నీడతోపాటు తాగునీటిని కల్పించాలని డిఆర్డిఓ శేఖర్ రెడ్డిని ఆదేశించారు ఆ తర్వాత జిల్లా కలెక్టర్ గ్రామంలో కట్టగూరు సుధారాణి అనే లబ్ధిదారు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని పరిశీలించారు అనంతరం గ్రామపంచాయతీని సందర్శించి ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా గురువారం నిర్వహించనున్న గ్రామ సభకు సంబంధించి సర్పంచి తిరుపతమ్మ పంచాయతీ కార్యదర్శి ఇతర అధికారులతో చర్చించారు గ్రామ సభకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని గ్రామ అధికారులు అందరికీ తెలియజేయాలని అదేవిధంగా సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు అందర్నీ గ్రామసభకు ఆహ్వానించాలని మినిట్స్ రికార్డు చేయాలని గ్రామ సభలో ఏమైనా గ్రామ సమస్యలు ఉన్నట్లయితే చర్చించాలని తెలిపారు కాగా గ్రామానికి సంబంధించి పాఠశాల సమస్యను విద్యుత్ సమస్యను పాత బిల్లుల విషయాన్ని సర్పంచ్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు అనంతరం జిల్లా కలెక్టర్ గ్రామంలో ఉన్న తెలంగాణ మోడల్ స్కూల్ ను సందర్శించి యోగ తరగతి గదిని తనిఖీ చేశారు పాఠశాలలోని తాగునీటి ఆరో ప్లాంట్ పనిచేయడం లేదని తెలుసు కొని తక్షణమే మరమ్మతులు చేయించాలని పిఎంసి బోర్డు ఏర్పాటు చేయాలని డ్యూయల్ డేస్కులను తక్షణమే ఫిట్ చేయించాలని ప్రిన్సిపల్ కృష్ణమోహన్ ను ఆదేశించారు అనంతరం వంటగదిని డైనింగ్‌ను పరిశీలించి కట్టెలపై వంట వండుతుండడాన్ని గమనించిన జిల్లా కలెక్టర్ తక్షణమే కట్టెల ద్వారా వండడాన్ని నిలిపివేసి గ్యాస్ పై వండాలని వంట మనుషులను పాఠశాల ప్రిన్సిపాల్ ను ఆదేశించారు తెలంగాణ మోడల్ స్కూల్ పిఎం శ్రీ కింద చేపట్టినందున మోడల్ స్కూల్ గా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని కలెక్టర్ ఆదేశించారు ఆ తర్వాత జిల్లా కలెక్టర్ ఇదే మండలంలోని అడ్లూరు గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి కేంద్రంలో ఉన్న పిల్లలు గర్భిణీ స్త్రీలు బాలింతలు శామ్ మామ్ పిల్లల వివరాలను అడిగి తెలుసుకున్నారు అంగన్వాడీ కేంద్రాన్ని ప్రైవేటు భవనంలో నిర్మిస్తుండగా ప్రభుత్వము ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా అంగన్వాడి కేంద్రం మంజూరు చేసిందని తెలుసుకొని తక్షణమే పనులు ప్రారంభించి పూర్తి చేయాలని ఆదేశించారు ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలతో మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రం ద్వారా అందిస్తున్న పౌష్టికాహారం వివరాలను అడిగి తెలుసుకున్నారు ఆరోగ్యానికి జాగ్రత్తగా చూసుకోవాలని చెప్పారు కేంద్రంలోని స్టాక్ రిజిస్టర్ లను గుడ్లు బియ్యం ఆయిల్ తదితర వంట సరుకులను తనిఖీ చేశారు అనంతరం ఇదే గ్రామంలో నిర్మాణంలో ఉన్న గ్రామ సమాఖ్య భవనాలను తనిఖీ చేశారు గతంలో గ్రామానికి 50 డబుల్ బెడ్ రూమ్ లు మంజూరు కాగా 25 మాత్రమే పూర్తయ్యాయని తక్కినవి ఆగిపోవడాన్ని సర్పంచ్ లక్ష్మి వెంకట్ రెడ్డి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు అలాగే మిషన్ భగీరథ నీరు సగం గ్రామానికి వస్తున్నదని సమస్యను పరిష్కరించాలని కోరారుగ్రామ సమాఖ్య భవనానికి ఎస్ బి ఎంలో టాయిలెట్లు మంజూరు చేయాలని డిఆర్డిఓ ను కలెక్టర్ ఆదేశించారు ఎంపీడీవో జ్యోతిలక్ష్మి తహసిల్దార్ వరప్రసాద్ వల్లాల పంచాయతీ కార్యదర్శి కృష్ణయ్య ఎంఈఓ సైదులు తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కృష్ణమోహన్ తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు

## వెలిదండ గ్రామంలో బోరింగ్ మరమ్మతులు -- సర్పంచ్ చెన్నగాని సాంబయ్య ఆధ్వర్యంలో పనులు



**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 1**గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామంలో ప్రజలకు తాగునీటి సౌకర్యం మెరుగుపరిచే దిశగా గ్రామ సర్పంచ్ చెన్నగాని సాంబయ్య ఆధ్వర్యంలో బ్రిడ్జ్ కింద ఉన్న బోరింగ్‌ను మరమ్మతులు చేయించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిరంతరం తాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నాగేంద్రబాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీసాల వెంకటేశ్వర్లు, చెన్నగాని రాములు, అలాగే గ్రామ సిబ్బంది పాల్గొన్నారు

## వీర వనిత మేదరమట్ల అనసూయమ్మ జీవితం అందరికీ ఆదర్శం



**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 1:**వీర వనిత మేదరమెట్ల అనసూయమ్మ జీవితం అందరికీ ఆదర్శమని పారేపల్లి శేఖర్ రావు అన్నారు. బుధవారం మండలంలోని వెల్దండ గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తుమ్మల సైదయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని శేఖర్ రావు మాట్లాడుతూ. భూమికోసం, భుక్తి కోసం ,పేద ప్రజల విముక్తి కోసం, భర్త సీతారామయ్య అడుగుజాడల్లో నడుస్తూ తన పోరాటపటిమని చాటిన వీర వనిత అనసూయమ్మ. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు వీరవనిత మేదరమెట్ల అనసూయమ్మ ఆమె జీవితం, అందించిన పోరాట స్ఫూర్తిని, మానవతా విలువలను, భవిష్యత్తు తరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ నెల 4వ తారీఖున వెల్దండలో జరిగే వర్ధంతి కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ముందుగా మేదరమెట్ల అనసూయమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి షేక్ యాకూబ్ తుమ్మల సైదయ్య, దోస్పాటి భిక్షం గొల్లపల్లి శ్రీనివాస్, యానాల సోమయ్య, బోయిళ్ళఅర్జున్,దోసపాటి సుధాకర్, యమ గాని వెంకటేశ్వర్లు , నందిపాటి మట్టయ్య, యానాల బిక్షమయ్య, సారి డి సైదిరెడ్డి, మండల సైదులు,మేదరమెట్ల వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు

## పరిశ్రమలకు సకాలంలో అనుమతులు ఇవ్వాలి...

**● జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి.**



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 01:**జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు సకాలంలో అనుమతులు ఇవ్వాలని కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. బుధవారం రోజు మినీ మీటింగ్ హాల్ లో డిఐపిసి , టీజీ ఐపాస్ కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. టీజీ-ఐ-పాస్ కి సంబంధించిన వివిధ శాఖలను కలెక్టర్ సమీక్షిస్తూ అధికారులందరూ నిర్ణీత కడుపులోగా ఆమోద నిబంధనలను చేయవల సిందిగా సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన సబ్సిడీ దరఖాస్తులు , పరిశ్రమలకు బుధవారం ముడి సరుకులు కోల్ , ఆల్కహాల్ సిఫారసు చేయడానికి ఆమోదించ నైనది. సమావేశ ప్రారంభంలో టీఎస్ ఐపాస్ , టిఐడిఈఏ , టిపిఆర్ఐడి స్కీం ల గురించి వివరించి , నేటి అజెండా గురించి ప్రస్తావించి ఆమోదమునకు కమిటీ నివేదించనైనది. ప్రవేశపెట్టిన అన్ని అజెండా అంశాలను కమిటీ ఆమోదించనైనది. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ రవీందర్ , ఎన్విరాల్మెంట్ ఇంజనీర్ పి సి బి వెంకన్న , జిల్లా మైన్స్ అధికారి రవి కుమార్ , ఫ్యాక్టరీస్ అధికారి జంగయ్య , ట్రాన్స్పోర్ట్ అధికారి సాయి కృష్ణ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ఆకస్మిక తనిఖీ...

**● సెంటర్లోని సౌకర్యాలను పరిశీలించిన అదనపు కలెక్టర్.**






**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్01:**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం హన్మాపురంలో యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్థానిక ఏ.బి.సి సెంటర్లోని ఉన్నటువంటి సౌకర్యాలను పరిశీలించి జిల్లాలోని 5 పురపాలక సంఘాలకు అనగా మోత్కూరు , ఆలేరు , యాదగిరిగుట్ట , భువనగిరి , పోచంపల్లి లకు సంబంధించిన వీధి కుక్కల అన్నింటికీ కూడా ఇక్కడే స్టేరిలైజేషన్ , వ్యాక్సినేషన్ చేయుటకు గాను తగిన ఏర్పాట్లు చేయవలసిందిగా ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంచార్జి మున్సిపల్ కమిషనర్ కొండల రావు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పొత్తూరు గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సిట్టకోత్సవం ఘనంగా నిర్వహించారు.



**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఇల్లంతకుంట మండలం,**ఈ ఉత్సవంలో గ్రామానికి చెందిన భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. బండ్లతో నిర్వహించిన ఊరేగింపు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భక్తులు భక్తి శ్రద్ధలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, హారతులు సమర్పించారు.గ్రామమంతా పండుగ వాతావరణంలో మునిగిపోయి, సంప్రదాయాల మధ్య ఉత్సవం ఆనందోత్సాహాలతో కొనసాగింది. గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు కలిసి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు కోరుతూ భక్తులు సంతోషంగా సిట్టకోత్సవాన్ని జరుపుకున్నారు.

# విద్యార్థుల ఏకరూప దుస్తుల తయారీలో నాణ్యత పాటించాలి...

- జిల్లా విద్యాశాఖాధికారి కందుల సత్యనారాయణ.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్01:**ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా అందించే ఏకరూప దుస్తులను పకడ్బందీగా కుట్టాలని జిల్లా విద్యాశాఖాధికారి కందుల సత్యనారాయణ అన్నారు. ప్రతీ విద్యార్థి కొలతలు తీసుకుని , ఆ కొలతల ప్రకారం దుస్తులు కుట్టాలని శిక్షణ పొందుతున్న స్వయం సహాయక సంఘం మహిళలకు సూచించారు. దుస్తులు కుట్టడానికి వాడే దారం , గుండీలు నాణ్యమైన వాటిని ఉపయోగించాలి అన్నారు. దుస్తులకు వేసే కుట్లు కూడా దగ్గరగా వేసి , మధ్యలో చినిగిపోకుండా చూడాలన్నారు. ముఖ్యంగా మహిళలు తమ స్వంత పిల్లలకు దుస్తులు తయారు చేసిన విధంగా భావిస్తూ , నాణ్యమైన వాటిని అందించాల న్నారు. భువనగిరి పట్టణంలో ఉన్న విదిత కుట్టు శిక్షణా కేంద్రంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న శిక్షణా కేంద్రాన్ని ఆయన బుధవారం రోజు సందర్శించి , శిక్షణ జరిగే తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి పెసరు లింగారెడ్డి , డి ఆర్ డి ఏ జిల్లా ఏ.పీ.ఎం. పసునూరి రమణ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ వరి సాగు మొక్కజొన్న పంటలు పరిశీలించిన

- మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్





**జమ్మికుంట ఏప్రిల్ 01( ప్రజావాణి):**జమ్మికుంట పట్టణ పరిసర గ్రామాలకు వచ్చేటటువంటి 9 ఆర్ 15 కెనాల్ ప్రతి సంవత్సరం కంటే ప్రస్తుత సంవత్సరం ముందే కెనాల్ బంధుచేయడం వల్ల 100ల ఎకరాల్లో పంటలు నీరు లేక నేర్రలు బరడం జరిగిందని స్థానిక డి.ఈ,ఈఈ తో ఫోన్ మాట్లాడిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ కనీసం ఏప్రిల్ 10 వరకు కెనాల్ నీళ్ళు వచ్చేలా సహకరించాలని తెలుపుతూ ఇట్టి సమస్య స్థానిక శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సంబంధిత అధికారులకు మాట్లాడించి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి మా రైతన్నలకు కెనాల్ నీళ్ళు వచ్చేలా చూస్తాను అని తెలిపారు అనంతరం అక్కడున్నటువంటి రైతన్నలు ఇటీవల వాతావరణంలో ఏర్పడిన చిన్న చిన్న మార్పుల వల్ల విచినటువట్టి గాలిదుభారాలకు దెబ్బతిన్నటువంటి వ్యవసాయ పట్టాలు వరి సాగు మొక్కజొన్న పంటలు పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ అకాల గాలులకు దెబ్బతిన్న పంటల గురించి సంబంధిత వ్యవసాయ జిల్లా అధికారుల దృష్టి,ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి రైతన్నలకు పంట నష్టం ప్రభుత్వం నుండి వచ్చేలా కృషి చేస్తామని తెలిపారు కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ ఎగిత సుజాత అశోక్ దయ్యాల శ్రీనివాస్.కొమ్ము అశోక్.కొమ్ము నరేష్ మహేష్ ఓదెలుసుధాకర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# దశదినకర్మలో పాల్గొని నివాళులర్పించిన ఎమ్మెల్యేలు...

- భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి.
- ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 01:**యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలోని స్థానిక పి ఆర్ జి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన పంజల రామాంజనేయులు గౌడ్ తండ్రి పంజలనారాయణ దినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య , భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కుటుంబ సభ్యులతో కలిసి ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ , కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# కానిస్టేబుల్ మృత దేహానికి నివాళులర్పించిన ప్రభుత్వ విప్...

- ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 01:**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తుక్కాపూర్ గ్రామానికి చెందిన సురేష్ యాదవ్ (కానిస్టేబుల్) రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం పట్ల ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి నివాసానికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దివంగతుల కుటుంబ సభ్యులను పరామర్శించి , ఈ దుర్ఘటన పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని , ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. సురేష్ యాదవ్ అకాల మరణం పోలీసు శాఖకు , ప్రాంతానికి తీరని లోటని పేర్కొంటూ , ఉద్యోగరీత్యా ఎస్కార్ట్ లో వారి నిర్వర్తించిన బాధ్యతలను Giving చేసుకుంటూ వారి సేవలను స్మరించుకున్నారు. దివంగతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# కొత్తపేటలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు

- అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషకాహార పంపిణీ చేసిన సర్పంచ్ జి రెడ్డి మహేందర్ రెడ్డి





**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, ఎండపల్లి, ఏప్రిల్ 1 (ప్రజావాణి):**జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామంలో స్థానిక సర్పంచ్ జి రెడ్డి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రోజున పలు సేవా, అభివృద్ధి కార్యక్రమాలు ముమ్మరంగా సాగుతున్నాయి. గ్రామ ప్రజల సౌకర్యార్థం, ఆరోగ్యం దృష్ట్యా సర్పంచ్ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. గ్రామ శివారులోని రైతు వేదిక సమీపంలో ఉన్న 1.50 లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన ఓవర్ హెడ్ ట్యాంక్ వద్ద పిచ్చి మొక్కలు, జంగిల్ పెరగడంతో నీటి సరఫరాకు ఆటంకం కలగకుండా సర్పంచ్ స్వయంగా పర్యవేక్షించి క్లియరెన్స్ చేయించారు. అలాగే, గ్రామపంచాయతీ పరిధిలోని గంగాధరి రాజేశం ఇంటి వద్ద 5 ఇంచుల పైపులైను లీకేజీ కావడంతో, దానిని గుర్తించి వెంటనే మరమ్మతులు చేయించారు. దీనివల్ల నీటి వృథాను అరికట్టి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నారు. గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్ 2 తో పాటుగా సెంటర్ 3 లో నిర్వహించిన టేక్ హోమ్ రేషన్ కార్యక్రమానికి సర్పంచ్ జి రెడ్డి మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 6 నెలల నుండి 3 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు, ప్రతి బిడ్డకు ఒక ప్యాకెట్ బాలమృతం, 16 కోడిగుడ్లను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.... గర్భిణులు, బాలింతలు, చిన్నారులు ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ నవనీత, స్వప్న, అన్నపూర్ణ గ్రామ సిబ్బంది కవిత, ప్రమీల పిల్లలు, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలి...

- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 01:**వన మహోత్సవాన్ని అన్ని శాఖలు సమన్వయం చేసుకుంటూ విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు.బుధవారం రోజు మినీ మీటింగ్ హాల్ సమావేశం మందిరంలో డి ఎఫ్ ఓ సుధాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు లతో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 16.72 లక్షలు మొక్కలు నాటాలన్నారు. మొత్తం మొక్కలు నాటెందుకు సిద్ధం చేశారని తెలిపారు. డి ఆర్ డి ఏ , అటవీ , అగ్రికల్చర్ , హార్టికల్చర్ , జిల్లా పంచాయతీ , ఇరిగేషన్ ,ఆర్ అండ్ బీ ,మున్సిపాలిటీ అన్ని శాఖలు సమన్వయం చేసుకుంటూ తమకిచ్చిన లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. 2026 జూన్ మాసంతంలోగా ప్లాంటేషన్ లకు సంబంధించిన ప్రదేశాలను గుర్తించి , వెంటనే ముందస్తు పనులను చేపట్టి జులై మాసంలో మొక్కలు నాటుటకు సిద్ధంగా ఉండాలన్నారు. అదే విధంగా ముఖ్యంగా మున్సిపాలిటి లలో పచ్చదనం తక్కువగా ఉన్నందున , మొక్కలు నాటే ప్రదేశాలు కూడా తక్కువ కాబట్టి వాటిని గుర్తించి, ఎత్తైన మొక్కలు హెచ్ఎండిఏ వారిని పొంది నాటగలరని కోరారు. మున్సిపాలిటిల పరిధిలో అవెన్యూ ప్లాంటేషన్ ప్రదేశాలను గుర్తించి అటవీ శాఖకు వివరములు సమర్పించిన యెడల వారు అట్టి ప్లాంటేషన్ లను చేపట్టగలరని తెలియ జేశారు. జిల్లాలోని అన్ని మొక్కలు నాటే ప్రదేశాలను గుర్తించి , ఆ ప్రదేశాలు టి.జి.ఎఫ్.ఎం.ఐ.ఎస్ వెబ్సైట్ లో జియో-కోఆర్డినేట్ లతో నమోదు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి , డి ఆర్ డి ఓ నాగిరెడ్డి అధికారులు , వివిధ జిల్లా అధికారులు , మున్సిపల్ కమీషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచులకు ఘన సన్మానం -- సేవా భావంతో ముందుకు సాగుతామని హామీ



**మన ప్రజా వాణి చౌడేపల్లి ఏప్రిల్ 01:**అన్నమయ్య జిల్లా, చౌడేపల్లి మండల కేంద్రంలోని వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో సోమవారం ఉత్సాహభరిత వాతావరణంలో సర్పంచులకు ఘన సన్మానం నిర్వహించారు. గత ఐదు సంవత్సరాలుగా గ్రామాల అభివృద్ధికి కృషి చేసిన సుమారు 16 మంది సర్పంచులను ఈ సందర్భంగా ప్రత్యేకంగా సత్కరించారు. సర్పంచుల పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో వారి సేవలను గుర్తిస్తూ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు జి. నాగభూషణ రెడ్డి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో భాగంగా ప్రతి సర్పంచును శాలువాలతో, పుష్పగుచ్ఛాలతో సత్కరించి వారి సేవలను కొనియాడారు. గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో వారు చూపిన చిత్తశుద్ధి, కృషి ప్రశంసనీయం అని నాయకులు పేర్కొన్నారు. సన్మానం పొందిన సర్పంచులు మాట్లాడుతూ, పదవి కాలం ముగిసినప్పటికీ తమ సేవా దృక్పథం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రజల సంక్షేమమే తమ లక్ష్యమని, పార్టీ అండదండలతో ఎప్పటికీ ప్రజల పక్షాన నిలబడతామని తెలిపారు. గ్రామాభివృద్ధి కోసం ఎప్పటికప్పుడు కృషి చేస్తూ ముందుకు సాగుతామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, మాజీ మంత్రి మరియు శాసనసభ సభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అందిస్తున్న మార్గదర్శకాలు, సూచనలు తమకు ఎంతో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. ఆయన అండదండలతో నియోజకవర్గం నుంచి గ్రామ స్థాయి వరకు అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. పదవి అనేది తాత్కాలికమైతే, సేవ శాశ్వతమని వారు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళ కార్యదర్శి రుక్మిణమ్మ, రాష్ట్ర నాయకులు దామోదర్ రాజు, రాష్ట్ర విద్యార్థి విభాగ కార్యదర్శి కళ్యాణ్ భరత్, ఎంపీపీ గాజుల రామ్మూర్తి, వైస్ ఎంపీపీ సుధాకర్ రెడ్డి, పార్టీ నాయకులు అంజిబాబు, నరసింహ యాదవ్, ఎంపీటీసీ శ్రీరాములు, ఉపాధ్యక్షులు వెంకటరమణ, కొండపల్లి రమణ, పాలు గంగిరెడ్డి, జి.ఆర్.ఎస్ రమణ తదితరులు పాల్గొన్నారు. అలాగే వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కార్మికుల హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్.లను రద్దు చేయాలి పాత కార్మిక చట్టాలను పునరుదరించాలి

- వావిలాల గ్రామ భవన నిర్మాణ కార్మికులు సి ఐ టి యు లో చేరిక
- తెలంగాణ బిల్డింగ్ అండ్ ఆధర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి కదిరే రమేష్,ఎడ్ల రమేష్ ఆధ్వర్యంలో



**జమ్మికుంట ఏప్రిల్ 01 (ప్రజావాణి):** జమ్మికుంట మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికులు సి ఐ టి యు లో తెలంగాణ బిల్డింగ్ అండ్ ఆధర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి కదిరే రమేష్,ఎడ్ల రమేష్ ఆధ్వర్యంలో చేరారు సి ఐ టి యు జిల్లా ఉపాధ్యక్షులు యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల రమేష్ మాట్లాడుతూ కార్మికుల హక్కులను బలహీనం చేస్తున్న నాలుగు లేబర్ కోడ్సును తక్షణం రద్దు చేయాలన్నారు లేబర్ కోడ్స్ అమలు ద్వారా భవన నిర్మాణ కార్మికుల మూడు చట్టాలను రద్దు చేసి సోషల్ సెక్యూరిటీ కోడ్ లో చేర్చడం వల్ల వెల్ఫేర్ బోర్డు నిధులు కార్మికులకు చెందకుండా ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు సి ఎస్ సి హెల్త్ ఏజెన్సీ లాంటి సంస్థలకు అప్పగించి వెల్ఫేర్ బోర్డు అడ్వైజర్ కమిటీ గుర్తింపు లేకుండా చేశారు మన తెలంగాణలోనే సి ఎస్ సి హెల్త్ ఏజెన్సీ రూ.50 వేల కోట్లు, రెండు ఇన్సూరెన్స్ సంస్థలకు 443 కోట్లు దారి మళ్ళించారు.ఇక దేశం మొత్తం ఇలాంటి సంస్థలకు అప్పగించడం పెద్ద ఎత్తున జరుగుతుంది.1996 కేంద్ర చట్టంను పోషమ్మ కూడపెడితే మైసమ్మ మాయం చేసినట్టుగా సోషల్ సెక్యూరిటీ కోడ్ తయారు చేశారు. సెస్ యాక్ట్ ప్రకారం దేశంలో ఎక్కడా ఏలాంటి నిర్మాణం జరిగిన కార్మికులకు వెల్ఫేర్ బోర్డులో నిధులు 1% చొప్పున వెల్ఫేర్ బోర్డు జమ అయ్యేది. ఈ కోడ్ల వల్ల పెద్ద పెద్ద కన్స్ట్రక్షన్ కంపెనీలకు, బిల్డర్లకు, కార్పొరేట్ సంస్థలకు సెస్ నిధులు కట్టవలసిన అవసరం లేదని లేబర్ కోడ్ల స్పష్టంగా తెలియజేయడం జరిగింది. దీనివలన వెల్ఫేర్ బోర్డు పూర్తిగా నిర్వీర్యమై భవన నిర్మాణ కార్మికులకు రావలసిన వివిధ సంక్షేమ పథకాలు రాకుండా పోతాయి. అందుకని ఈ వెల్ఫేర్ బోర్డు సాధన కోసం భవన నిర్మాణ కార్మికులందరూ ఐక్యం చేయడానికి గ్రామ గ్రామాన ఐక్యం చేస్తూ లేబర్ కోడ్స్ రద్దుల కోసం క్షేత్రస్థాయిలో పోరాటం చేస్తున్నామని లేబర్ కోడ్లు రద్దు అయ్యే వరకు అన్ని గ్రామ నుండి కేంద్ర కార్మిక సంఘాలు కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రతి కార్మికుడికి సామాజిక భద్రత హామీ ఇస్తూ ఈఎస్ఐ పిఎఫ్ అమలు చేయాలన్నారు ప్రమాద బీమా వంటి కనీస అవసరాలు తీర్చాలన్నారుఈ కార్యక్రమంలో బిల్డింగ్ అండ్ ఆధర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కదిరే రమేష్ జిల్లా సహాయ కార్యదర్శి రావుల ఎల్లయ్య, జమ్మికుంట నాయకులు ఆనంద్, వావిలాల గ్రామ అధ్యక్షులు రాజయ్య, ఎగిత రమేశ్, బోయినీ సమ్మయ్య, కలకోట రాజు, కలకోట రాజు, కలకోట సమ్మయ్య, పుల్లూరు దేవయ్య, కలకోట కుమార్ తదితరులు పాల్గొన్నారు

# గ్రామంలో చెత్త దిబ్బల తొలగింపు చర్యలు వేగవంతం



**మన ప్రజావాణి చౌడేపల్లి, ఏప్రిల్ 1** అన్నమయ్య జిల్లా చౌడేపల్లి మండలంలోని చారాల గ్రామ పంచాయతీ పరిధిలో పలమనేరు నుండి చౌడేపల్లి ప్రధాన రహదారి పక్కన పేరుకుపోయిన చెత్త దిబ్బలను తొలగించేందుకు అధికారులు చర్యలు ప్రారంభించారు. ప్రజల ఆరోగ్యం మరియు రవాణా భద్రత దృష్ట్యా ఈ దిబ్బలు వెంటనే తొలగించాలని పంచాయతీ కార్యదర్శికి ఉన్నతాధికారులు సూచనలు జారీ చేశారు.ఈ మేరకు పంచాయతీ కార్యదర్శి సంబంధిత స్థల యజమానులకు నోటీసులు జారీ చేసి, 7 రోజుల లోపు చెత్త దిబ్బలను పూర్తిగా తొలగించాలని ఆదేశించారు. గడువులోగా చర్యలు తీసుకోకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రధాన రహదారి పక్కన చెత్త పేరుకుపోవడం వల్ల వాహనదారులకు ఇబ్బందులు కలగడంతో పాటు, గ్రామంలో అపరిశుభ్రత పెరిగి వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. అందుకే సమస్యను తక్షణమే పరిష్కరించేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ ఎస్.ఏ. గఫూర్, ఇంచార్జి పంచాయతీ కార్యదర్శి నాగేంద్ర నాయక్, హరిత రాయబారులు పాల్గొని పరిస్థితిని పరిశీలించారు. గ్రామ ప్రజలు కూడా అధికారులకు సహకరించి, పరిశుభ్రతను కాపాడాలని వారు కోరారు.

# డంపింగ్ యార్డ్ ను తరలించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

- ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తూ రిలేనిరాహార దీక్షలు చేపడతామని డిమాండ్ చేస్తున్న
- బీఎస్పీ ఇంచార్జ్ డాక్టర్ అంబాల ప్రభాకర్ ప్రభు





**జమ్మికుంట ఏప్రిల్ 01 (ప్రజావాణి):**హుజురాబాద్ నియోజకవర్గం లోని సిర్సపల్లిగ్రామ శివారులో25 ఎకరాలలో గత ప్రభుత్వం డంపింగ్ యార్డ్ ను ఏర్పాటు చేయగా అఖిలపక్షం ఆధ్వర్యంలో అట్టినిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ రిలేనిరాహార దీక్షలుచేపడుతున్న తరుణంలో బహుజన్.సమాజ్ పార్టీ బీఎస్పీమద్దతు కోరగా బుధవారం డంపింగ్ యార్డ్ ప్రాంతానికివెళ్లిపర్యవేక్షించడం జరిగింది ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు) మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ నుండి విడుదల అయ్యే విషవాయువులవల్ల పరిసర గ్రామాల ప్రజలకేకాకుండా పంటలకువన్యప్రాణులకు ముప్పు వాటిల్లుతుందని మండిపడ్డారురాష్ట్ర ప్రభుత్వ స్పందించి తక్షణమేఅట్టి డంపింగ్ యార్డ్ నుమరోచోటికి మార్చి పరిసర ప్రాంత ప్రజల జీవితాలను కాపాడాలనికోరారులేనిచో బహుజన్ సమాజ్ పార్టీఆధ్వర్యంలోఉద్యమాన్నిమరింత ఉధృతంచేస్తామని హెచ్చరించారుఈ కార్యక్రమంలో బీఎస్పీ హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు మంద సమ్మయ్య బి.ఎస్.పి ఎమ్మెల్యే ఎంపీ కంటెస్టెంట్ అభ్యర్థి మారపల్లి మొగిలయ్య, అసెంబ్లీ కార్యదర్శి గరిక చంద్రయ్య, హుజురాబాద్ మండల ఇంచార్జ్ రామ్ శ్రీనివాస్, మండల అధ్యక్షులు కండె తిరుపతి పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ మామిండ్ల మల్లయ్య, సోషల్ మీడియా ఇన్చార్జ్ మంద జగన్, శనిగరపు రమేష్ తదితరులు పాల్గొన్నారు

## పుంగనూరు న్యాయవాదుల సంఘం కొత్త అధ్యక్షుడిగా విజయ్ కుమార్ బాధ్యతల స్వీకరణ



**మన ప్రజావాణి పుంగనూరు ఏప్రిల్ 01:**అన్నమయ్య జిల్లా పుంగనూరు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన సీనియర్ న్యాయవాది విజయ్ కుమార్ బుధవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. న్యాయవాదుల సంఘం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అరవింద్, ఉపాధ్యక్షుడు గురుమూర్తి కూడా తమ తమ పదవులను చేపట్టారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గం చిత్తూరు జిల్లా జడ్జి శ్రీమతి అరుణ సారికను మర్యాదపూర్వకంగా కలుసుకుని, పుంగనూరు కోర్టులో ఖాళీగా ఉన్న న్యాయమూర్తుల స్థానాలను భర్తీ చేయాలని వినతిపత్రం సమర్పించారు.వినతిపై స్పందించిన జిల్లా జడ్జి శ్రీమతి అరుణ సారిక, పుంగనూరు కోర్టులకు జడ్జీల నియామకాన్ని త్వరలోనే హైకోర్టు దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చినట్లు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు విజయ్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్ల కు వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేయాలి.

- బూడిద గణేష్. సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు.



**మంథని. మన ప్రజావాణి.** మంథనిలో ఈరోజు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్లను నిరసిస్తూ సిఐటియు ఇతర కార్మిక సంఘాలు ఇచ్చిన బ్లాక్ డే పిలుపులో భాగంగా ఈరోజు మంథని లో సిఐటియూ ఆధ్వర్యంలో ప్లా కార్డులు ప్రదర్శిస్తూ నిరసన కార్యక్రమం చేశారు ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం బలంతో పార్లమెంట్లో 29 కార్మిక చట్టాలు రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చిందని ఈరోజు ఒకటి ఏప్రిల్ నుండి అమలు చేయడానికి రంగం సిద్ధం చేసుకుంటుందని అన్నారు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం లేబర్ కోడ్ల పై అసెంబ్లీలోచర్చించి లేబర్ కోడ్లను రాష్ట్రంలో అమలు చేయాలని తీర్మానం చేసి అసెంబ్లీకి పంపాలని అన్నారు లేబర్ కోడ్ల కు వ్యతిరేకంగా అని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు మేధావులు గళం విప్పలన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మల్లేష్ గట్టయ్య రాజయ్య పోచయ్య దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు

# ఒకే రాజధాని,అభివృద్ధి కేంద్రీకరణ కూటమి ప్రభుత్వం ధ్యేయం

- ఎమ్మెల్యే బోడే ప్రసాద్ గారు



**ప్రజావాణి ప్రతినిధి పెనమలూరు ఏప్రిల్ 1:** నియోజకవర్గం తాడిగడప మున్సిపాలిటీ,పోరంకి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే బోడే ప్రసాద్ గారు విలేకరులతో సమావేశం నిర్వహించారు... సమావేశంలో ఎమ్మెల్యే బోడే ప్రసాద్ గారు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు కలలు కన్నా ఒకే రాజధాని అమరావతిని ఏపీ క్యాబినెట్ ప్రత్యేక అసెంబ్లీ సమావేశం చేసి తీర్మానంచి, కేంద్రంలో ఆమోదించి పార్లమెంట్లో బిల్లును పాస్ చేయడానికి ప్రవేశపెడు తున్నామన్నారు...ఐదు కోట్ల ఆంధ్రుల కలల కన్నా రాజధాని అమరావతిని శాశ్వత రాజధానిగా పార్లమెంటు రాజముద్ర వేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. తమిళనాడు, కర్ణాటక, హైదరాబాద్ రాష్ట్రాల రాజధానులకు దీటుగా అమరావతిని కూటమి ప్రభుత్వం తీర్చిదిద్ది,13 జిల్లాల అభివృద్ధికి ఆదాయ వనరుగా మారుస్తున్నామన్నారు.గత ఐదు సంవత్సరాలు కక్ష పూరిత,చేతకాని పాలన వల్లే రైతులు స్వచ్ఛందంగా ఇచ్చిన 34 వేల ఎకరాలు భూమిని సద్వినియోగపరచకుండా రాష్ట్ర భవిష్యత్తుని నాశనం చేశారన్నారు...కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రణాళిక బద్ధంగా అమరావతిని అభివృద్ధి చేస్తూ, పెట్టుబడులకు కేంద్ర బిందువుగా మార్చడంతో సుమారు 16 జాతీయ సంస్థలు కార్యాలయాలకు శంకుస్థాపన చేశారని పేర్కొన్నారు...అమరావతి రాజధానికి భూ సమీకరణ ఒక చారిత్రాత్మక ప్రజా ఉద్యమం అన్నారు.జనవరి 2015 లో భూ సమీకరణ పథకానికి సి ఆర్ డి ఏ రూప కల్పన చేసి కేవలం 90 రోజుల్లోనే 28,538 రైతుల వద్ద నుంచి స్వచ్ఛందంగా తీసుకున్నారు అన్నారు...రైతులు స్వచ్ఛందంగా ఇచ్చిన భూమి వారు ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కోసం చేసిన త్యాగం అన్నారు.రైతులు చేసిన త్యాగాలు వృధా కాకుండా శాశ్వత రాజధాని వేగవంతంగా నిర్మించేందుకు కూటమి ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తుందన్నారు... ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరామ ప్రసాద్ గౌడ్ రాష్ట్ర సగర కార్పొరేషన్ డైరెక్టర్ తాడిశెట్టి వీరస్వామి పెనమలూరు మండల పార్టీ అధ్యక్షులు కోయ ఆనంద ప్రసాద్ బిసి సెల్ అధ్యక్షులు సంగేపు రంగారావు బొంగరాల అబ్రహం కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి టెలికాం కమిటీ సమావేశం...

- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 01:**జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధ్యక్షతన జిల్లా స్థాయి టెలికాం కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశంలో టి- ఫైబర్ నెట్ ద్వారా జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు ఫైబర్ నెట్వర్క్ కనెక్టివిటీ కల్పించడం , బ్రాడ్ బాండ్ , ఇంటర్నెట్ కనెక్టివిటీ సౌకర్యాలు మెరుగు పరచడం , నెట్వర్క్ కేబుల్స్ , వాటర్ పైప్ లైన్స్ , భూగర్భ పవర్ కేబుల్స్ గల ప్రాంతాలలో త్రవ్వకాలు జరపగోరే స్థల యజమానులు / ఏజెన్సీస్ సి--బోర్డ్ యాప్ ఉపయోగించే విధంగా ప్రజలలో అవగాహన కల్పించడం వంటి విషయాల పై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు , టి జి ఐ ఐ సి డిపార్ట్మెంట్ , టి-- ఫైబర్ , బిఎస్ఎన్ఎల్ , రిలయన్స్ , జియో ఇన్ఫో కమ్యూనికేషన్ లిమిటెడ్ , ఎయిర్టెల్ ప్రతి నిధులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో గళమెత్తిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య...

- పలు అంశాలపై సుదీర్ఘంగా ప్రస్తావించిన ఎమ్మెల్యే ఐలయ్య.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 01**

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య నియోజకవర్గ సమస్యలతో పాటు ప్రజా సంక్షేమ అంశాలపై సుదీర్ఘంగా ప్రసంగించారు. ప్రజా పాలనలో ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరిస్తూనే , ప్రతిపక్షాల తీరును తీవ్రంగా ఎండగట్టారు. ఈ ఎనిమిదోవ అసెంబ్లీ సమావేశాలలో భాగంగా అన్ని రోజులతో కలిపి సుమారుగా 40 నిమిషాలు అన్ని అంశాల పై మాట్లాడారు.

నియోజకవర్గ అభివృద్ధి-సాగునీటి ప్రాజెక్టులు

15వ కెనాల్ ు సాగునీరు ఎల్లంపల్లి నుంచి మల్లన్న సాగర్ ద్వారా ఆలేరు నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలకు సాగునీరు అందుతుందని పేర్కొన్నారు. 15వ కెనాల్కు అదనపు ఓటీలను ఏర్పాటు చేయడం ద్వారా ఆలేరులోని మరికొన్ని ప్రాంతాలను సస్యశ్యామలం చేయాలని కోరారు.

ప్రాజెక్టుల పురోగతి:

గంధమల్ల ప్రాజెక్టు పనుల పురోగతిపై ప్రస్తావిస్తూ , పనులను వేగవంతం చేయాలన్నారు.

నష్టపరిహారం:

బస్వాపూర్ ప్రాజెక్టులో భూములు కోల్పోయిన లప్ప నాయక్ , చోక్లా తండా బాధితులకు , అలాగే భువనగిరి-రాయగిరి ప్రాంతాల్లో ఆర్ఆర్ఆర్ (రీజనల్ రింగ్ రోడ్) భూ బాధితులకు తక్షణమే నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

వైద్యం మరియు ఆరోగ్యం:

ఆరోగ్యశ్రీ పేదవాడి ఆరోగ్యం కోసం ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 5 లక్షల నుండి రూ. 10 లక్షలకు పెంచినందుకు ప్రభుత్వాన్ని అభినందించారు. తెలుగు సీలు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా బాధిత కుటుంబాలకు భరోసాగా నిలుస్తుంది అన్నారు.

ఆసుపత్రి ఆధునీకరణ:

ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా అప్గ్రేడ్ చేయాలని , డయాలసిస్ సెంటర్లో బెడ్ల సంఖ్యను పెంచి రోగులకు భరోసా కల్పించాలని కోరారు.

నిషేధిత భూములు - గృహ నిర్మాణం:

నిషేధిత జాబితా ఇళ్లు , ఇళ్ల స్థలాలను నిషేధిత జాబితా నుండి తొలగించి , సామాన్యుల క్రయ విక్రయాలకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు.

ఇందిరమ్మ ఇళ్లు:

రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రక్రియ వేగంగా సాగుతోందని హర్షం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో టెక్నికల్ ప్రాబ్లమ్స్ వల్ల కొన్ని సమస్యలు తలెత్తడం జరిగిందని వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు.

ఉద్యోగ, కార్మిక మరియు సామాజిక అంశాలు:

గిగ్ వర్కర్లు ు అంగన్వాడీలు గిగ్ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరారు. అలాగే అంగన్వాడీ టీచర్లకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వేతనాలు పెంచి , వారి సమస్యలను తీర్చాలని విన్నవించారు.

ఉపాధి హామీ పథకం:

ఉపాధి హామీ పథకం పేరు మార్చవద్దని , పాత చట్టాన్నే కొనసాగించాలని స్పష్టం చేశారు.

నిరుద్యోగం:

రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం ముందుందని గుర్తు చేశారు.

ప్రతిపక్షాల తీరుపై ఆగ్రహం:

ప్రజా పాలనలో జరుగుతున్న అభివృద్ధిని జీర్ణించుకోలేక బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభా సమయాన్ని వృధా చేస్తున్నారని మండిపడ్డారు. అసెంబ్లీని తప్పుదారి పట్టిస్తూ అరాచకానికి పాల్పడుతున్న సభ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని , అవసరమైతే వారి సభ్యత్వాన్ని రద్దు చేయాలని సభాపతిని కోరారు. నియోజకవర్గంలో అధ్వానంగా ఉన్న రోడ్లను వెంటనే బాగు చేసి ప్రయాణికుల ఇబ్బందులు తొలగించాలని కోరారు.

## మినీ గురుకుల పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు



**రాయికల్: ఏప్రిల్ 01 (ప్రజావాణి):**రాయికల్ మండలం వడ్డేలింగాపూర్ గ్రామంలోని మినీ గురుకుల పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహిం చారు.పాఠశాల ప్రధానోపాధ్యారాలు జె. శ్రీలత మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని రకాల వసతులు గురుకులాలకు అందిస్తుందని, ఎంతో శ్రద్ధతో బోధన సిబ్బంది పని చేస్తున్నారని అన్నారు.11 మంది విద్యార్థులు గురుకుల పరీక్షలు రాస్తే 11 సీట్లు మొదటి పేస్ లో రావడం చాలా సంతోషకరమని అన్నారు.అనంతరం విద్యార్థులు ఆదివాసి గోండు,బంజారా జానపద సంప్రదాయ డాన్సులతో అలరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాలోత్ తిరుపతి,ఉప సర్పంచులు శంకర్ నాయక్,సూర్య,హౌసింగ్ ఏఈ దిలీప్,వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు సాయికృష్ణ,రాకేష్,వినోద్ నాయకులు ధరణిధర్ రావు,నాగుల మహేష్, లింగారెడ్డి,రచయిత గాయకుడు గంగాధర్ నాయక్,విద్యార్థుల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కేశవాపూర్ గ్రామంలో వరుస మరణాలు సంభవిస్తుండటంతో గ్రామస్థులు ఆందోళనకు గురయ్యారు

- గ్రామానికి కీడు సోకిందని వనవాసంతాళాలు వేసి అడవిబాట పట్టిన జనం



**జమ్మికుంట ఏప్రిల్ 01 (ప్రజావాణి):**కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కేశవాపూర్ గ్రామం లో గత రెండు మూడు నెలల నుండి వరుస మరణాలు సంభవిస్తున్నయని గ్రామ పురోహితున్నీ సంప్రదించగా గ్రామానికి కీడు సోకిందని గ్రామం లో ఉన్న ప్రజలు ఒక రోజు గ్రామస్థులందరూ ఊరు ఖాళీ చేసి కీడు వంటలకు వెళ్ళాలని సూచించారు అయితే ఒక రోజు ముందు గ్రామం లో డప్పు చాటింపు చేసి నేడు తెల్లవారుఝామున ఇండ్లకు తాళాలు వేసి కీడు వంటలకు వెళ్ళారు గ్రామస్థులు కీడు వంటలకు వెళతామని చెప్పినప్పటి నుండి గ్రామం లో మరణాలు ఆగాయని అంటున్నారు గ్రామస్థులు. గ్రామ మొదట నడిరోడ్డు మీద రాత్రి విచిత్రమైన బొమ్మ గీసి నడిరోడ్ వాహనాలు నడిచే రోడ్డు పై బొమ్మలకు పూజలు చేసి కొబ్బరికాయ కొట్టి గుమ్మడికాయ దిష్టి తీసి రక్తంతో నింపి తెల్లవారుజాము న్నే ఇల్లాలకు తాళాలు వేసి వనభోజనానికి వెళ్లారు గ్రామస్తులందరూ చిన్న పెద్ద ముసలి వాళ్లు తేడా లేకుండా ఊరు ఊరంతా కదిలింది వనంలో వంట వార్పు చేసుకుని ఇక్కడే తిని సాయంత్రం 6 గంటలకు బయలుదేరుతామని పురోహితుడు చెప్పిన ప్రకారం ఇండ్లలోకి వస్తామన్నారు

## గ్రామాల్లో గ్యాస్ దందా



**మంథని. మన ప్రజావాణి.** మంథని మండలంలోని గ్రామాలలో గ్యాస్ కొరత ఏర్పడడంతో దళారులు గ్యాస్ సరఫరా లో కొత్త రకాల మోసాలకు అక్రమాలు చేస్తూ ప్రజల అవసరాన్ని దోపిడీగా మార్చుకొని బ్లాక్ మార్కెట్ దందాలు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు వెయ్యి రూపాయల గ్యాస్ కు 3,500 చొప్పున వసూలు చేస్తూ దళారులు పేద ప్రజల రక్తం తోడుస్తున్నారు విధి లేని పరిస్థితిలో తప్పక డబ్బులు దగ్గర లేకుంటే అప్పు చేసి గ్యాస్ తీసుకోవాల్సి వస్తుందని ప్రజలు అంటున్నారు పొద్దంతా కూలి చే సుకొని బ్రతికే పేదవాళ్లను మరి టార్గెట్ చేస్తూ డబ్బులు వసూలు చేస్తున్నారు వెయ్యి రూపాయల గ్యాస్ 3,500 ఏంటని విస్తీ పోతున్నారు గ్యాస్ కోసం ప్రజలు నానా అవస్థలు పడుతుంటే అధికారులు పట్టించుకోకుండా దళారులకు కొమ్ముకాస్తున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో దళారుల నుండి పేద మధ్యతరగతి వాళ్లకు న్యాయం చేయాలని కోరుతున్నారు

# కూనవరం తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు ఎడవల్లి భాస్కరరావు సచివాలయం సిబ్బంది ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం



**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం ఏప్రిల్ 1.**పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం కూనవరం మండలం కూనవరంలో ఘనంగా 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ.కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే రాష్ట్ర సంక్షేమ చైర్ పర్సన్ మిర్యాల శిరీష దేవి భాస్కర్ ఆదేశాల మేరకు రాష్ట్ర.వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ కార్యక్రమం నేడు కూనవరం మండల కేంద్రంలో ఉత్సాహంగా నిర్వహించబడింది. కూనవరం మేజర్ గ్రామ పంచాయతీలో జరిగిన ఈ కార్యక్రమంలో రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మరియు రాష్ట్ర ఎస్టీ సంక్షేమ చైర్‌పర్సన్ మిరియాల శిరీష దేవి భాస్కర్ ఆదేశానుసారం ప్రజా ప్రతినిధులు, నాయకులు ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు పింఛన్లను అందజేశారు.ముఖ్య అతిథులు:ఈ కార్యక్రమంలో కూనవరం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు యడవల్లి భాస్కర్ రావు, తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షులు చెలికాని ఉమమహేష్ రావు.పాల్గొని లబ్ధిదారులకు పింఛన్ సొమ్మును స్వయంగా అందజేశారు.కార్యక్రమ విశేషాలు: వృద్ధులు, వితంతువులు మరియు దివ్యాంగులకు ప్రభుత్వం పెంచిన పింఛన్ ఆర్థిక భరోసానిస్తుందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఇచ్చిన మాట ప్రకారం, పేదల సంక్షేమమే ధ్యేయంగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు వారు తెలిపారు. స్థానిక సచివాలయ సిబ్బంది లబ్ధిదారుల వేలిముద్రలు సేకరించి, ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పంపిణీ ప్రక్రియను పూర్తి చేశారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జుక్కల్ గ్రామంలో సెన్సెస్ సర్వే చేసిన గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్..



**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి ఏప్రిల్ 01:** కామారెడ్డి జిల్లా జుక్కల్ మండల కేంద్రంలో గల ఇంటింటి కి తిరుగుతూ సెన్సెన్స్ సర్వే నిర్వహించారు... ఇందిరమ్మ ఇండ్లు సర్వే కూడా చేసిన జుక్కల్ గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు నిరుపేదలు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలని ఆయన ఆదేశించారు.. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలందరూ వినియోగించుకోవాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు.. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ తొ పాటు జూనియర్ అసిస్టెంట్ రాజు, బిల్ కలెక్టర్ మనోజ్ కుమార్ తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు..

# పాత బస్టాడ్ కామారెడ్డిలో వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు

- మైనర్లు వాహనాలు నడపడ వద్దని త్రిబుల్ రైడింగ్ హెల్మెట్ ఉపయోగంపై డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్దనిఅవగాహన కార్యక్రమం ..



**ప్రజావాణి ఏప్రిల్ :1 కామారెడ్డి జిల్లా ప్రతినిధి** కామారెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ .ఎం.రాజేష్ చంద్ర ఐపీయస్ ఆదేశానుసారంలి పోలీస్ కళాబృందంచే అవగాహనా కార్యక్రమం సైబర్ నేరాల టోల్ ఫ్రీ నం 1930 అత్యవసర సమయంలో డైల్ 100 కాల్ చేయాలని ఓటీపీలు ఎవరికీ చెప్పవద్దని రోడ్డు ప్రమాదాలు నివారణ కోసం హెల్మెట్ ధరించాలని తగు జాగ్రతలు తీసుకువాలని కార్యక్రమం చేయనైనది పోలీస్ కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్.రామంచ తిరుపతి పీసీ ఎస్ .ప్రభాకర్.సాయిలు మాటలు పాటలు ద్వారా కార్యక్రమం చేయడమైనది.ఈకార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు వేళ్ళు ప్రయాణికులు పాల్గొన్నారు

# అవార్డుల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

- డాక్టర్ కాయితి శంకర్, రాష్ట్ర కోఆర్డినేటర్



**రాయికల్ :ఏప్రిల్ 01(ప్రజావాణి):** సమాజంలో వివిధ రంగాలలో అత్యుత్తమ సేవలు అందించిన వారికి 2026 సంవత్సరంకు గాను లూసియాన యూనివర్సిటీ (అమెరికా) గౌరవ డాక్టరేట్ మరియు అంబేద్కర్ పూలే ఇంటర్నేషనల్ అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు అవార్డు సెలక్షన్ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ బుధవారం వరంగల్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన వారికి సామాజిక సేవలు చేసిన వారికి ఉపాధ్యాయలు, ప్రభుత్వ ఉద్యోగులు కళా రంగం,కరాటే, యోగా బ్యూటిషన్, జర్నలిజం పొలిటిషన్ ,మరియు వివిధ రంగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిని గుర్తించి వారికి గౌరవ డాక్టర్ మరియు అంబేద్కర్ ,పూలే ఇంటర్నేషనల్ మరియు జనరల్ అవార్డులు ప్రధానం చేయడం జరుగుతుంది సెలక్షన్ అయినవారికి ఈనెల 19వ తేదీన మహారాష్ట్ర పూణేలో అవార్డు ప్రదానం చేయబడుతుంది దరఖాస్తు చేసుకునే వారు ఈ నెల 10వ తేదీ వరకు 9491322556 నెంబర్ కు వాట్సాప్ ద్వారా దరఖాస్తు పంపించగలరు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ జట్టి రవికుమార్ కరీంనగర్ జిల్లా కోఆర్డినేటర్ కొంపల్లి సాగర్ మాధారపు విజయ్, రడపాక అరుణ్,మాధారపు సృజన్ , తాటికాయల చందు తదితరులు పాల్గొన్నారు

# మందలో ఐటిడిప ప్రాజెక్టు ఏర్పాటు చేయాలి

- గిరిజన శక్తి సంక్షేమ సంఘం రైతుకూలీ సంఘము



**పలాస ప్రజావాణి ప్రతినిధి** :ఆంధ్రా – ఒడిస్సా సరిహద్దులో గల మందస మండలం, మాణిక్యపట్నం గ్రామంలో ఐటిడిఎ ఏర్పాటు కొరకు..... ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం మరియు గిరిజన శక్తి సంక్షేమ సంఘాల నాయకులు కామ్రేడ్ కోనేరు రమేష్ మరియు సవర నర్సింగరావు అక్కడి గిరిజన రైతులు సమక్షాన చర్చలు జరపడం జరిగింది..

# కింగ్ బుద్ధ హాలీవుడ్ ఫిల్మ్ సాంగ్ ను లాంచ్ చేసిన

- శ్రీలంక కేంద్రమంత్రి సునీల్ సేనేవి.



**మేడిపల్లి ఏప్రిల్ 01( మన ప్రజావాణి)**హైదరాబాద్ ఐటిసి కాకతీయ జరిగిన ఫంక్షన్లో శ్రీలంక బుద్ధిజం రిలీజియన్స్ కేంద్ర శాఖ మంత్రి డాక్టర్ శ్రీ సునీల్ సేనేవి కింగ్ బుద్ధ వుయ్ వాంట్ వరల్డ్ పీస్ అనే టైటిల్ సాంగ్ ను అధికారికంగా ప్రారంభించారు.ఇరాన్, ఇజ్రాయిల్ ఉక్రెయిన్ రష్యా తో పాటు 50 దేశాల్లో జరుగుతున్న యుద్ధాన్ని ఆపాలని కింగ్ బుద్ధ వుయ్ వాంట్ వరల్డ్ పీస్ సత్యారెడ్డి చేస్తున్న గొప్ప ప్రయత్నాన్ని ఆయన కొనియాడారు.ఈ చిత్రాన్ని అమెరికాలో ప్రారంభించి థాయిలాండ్ మలేషియా వియత్నం కాంబోడియా లావోస్ ఇండోనేషియా లాంటి బుద్దిస్ట్ దేశాల్లో షూటింగ్ జరుపుకోవడం హర్షనీయమని ఆయన అన్నారు.త్వరలో తమ శ్రీలంక దేశంలో షూటింగ్ జరుపుకోవడానికి పూర్తి సహాయ సహకారాలు అందజేస్తామని ఆయన అన్నారు. ప్రపంచ చరిత్రలో ఇన్ని బౌద్ధ దేశాల్లో షూటింగ్ జరుపుకుంటున్న ఏకైక చిత్రంగా కింగ్ బుద్ధ నిలిచిపోతుందని ఆయన అన్నారు.అన్ని బౌద్ధ దేశాల సహాయ సహకారాలు ఈ చిత్రానికి అందిస్తారని ఆయన ఆశించారు. అనుబాంబు దాడులకు గురైన హీరోషిమా నాగసాకి ఇప్పటికీ కోలుకోలేదని ఆయన గుర్తు చేశారు.మూడో ప్రపంచ యుద్ధం రాకుండా ఉండాలన్న ప్రపంచం శాంతి మార్గంలో నడవాలన్నా ప్రపంచానికి బుద్ధిజమే ఏకైక మార్గం అని ఆయన అన్నారు.ప్రపంచ శాంతి కోసం ప్రపంచ వ్యాప్తంగా వేలాదిమంది బౌద్ధ బిక్షువులు పీస్ వాక్ చేస్తున్నారని కోట్లాది మంది ప్రజలు వారిని ఆదరిస్తున్నారని ఆయన అన్నారు. కింగ్ బుద్ధ హాలీవుడ్ మూవీలో చిత్రీకరించిన సీన్లు కొన్ని తను చూసానని దర్శకుడు సత్యారెడ్డి అద్భుతంగా చిత్రీకరించాడని ఆయన కొనియాడారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి సునీల్ శనివిని కింగ్ బుద్ధ హాలీవుడ్ చిత్ర యూనిట్ పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. కింగ్ బుద్ధ చిత్ర దర్శకుడు సత్యారెడ్డి మాట్లాడుతూ 30 సంవత్సరాల తన సినీ జీవితంలో కింగ్ బుద్ధ చిత్రం ద్వారా గౌతమ బుద్ధుని చరిత్రను ప్రపంచానికి అందించటంతో తన జన్మ ధన్యమవుతుందని ఆయన అన్నారు. 2027 లో ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా 100 భాషలకు పైగా విడుదల చేస్తామని ఆయన చెప్పారు.ప్రపంచంలో ఇంతవరకు రాని అత్యుత్తమ సాంకేతికను చిత్రానికి వాడుతున్నామని ఆయన తెలియజేశారు. ప్రస్తుతం ఈ చిత్ర షూటింగులోని గౌతమ బుద్ధుని జననం,బాల్యం విద్యాభ్యాసానికి సంబంధించిన సన్నివేశాలు నేపాల్ దేశంలోని హిమాలయాలు లుంబిని, ఖాట్మండు ప్రాంతంలో జరుగుతుందని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత విబూత్ తదితరులు పాల్గొన్నారు

# అక్రమ గ్యాస్ సిలిండర్లు,కుళ్ళిన మాంసం..

- కల్తీ ఐస్‌క్రీమ్ కేంద్రాల పైన టాస్క్ ఫోర్స్ మెరుపు దాడులు







**ప్రజా వాణి వికారాబాద్ జిల్లా, ఏప్రిల్ 01:**వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఎస్‌కే అన్వర్ పాషా మరియు వారి బృందం పరిగి పట్టణ పరిధిలో నిర్వహించిన ఈ దాడులలో అక్రమ గ్యాస్ సిలిండర్ల నిల్వ, కుళ్ళిన మాంసం విక్రయం మరియు నిబంధనలకు విరుద్ధంగా ఐస్‌క్రీమ్‌ల తయారీ చేస్తున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. మొదటి ఘటనలో,పరిగి విద్యానగర్ కాలనీకి చెందిన కృష్ణ (35)అనే వ్యక్తి తన నివాసంలో అక్రమంగా సబ్సిడీ గ్యాస్ సిలిండర్లను నిల్వ ఉంచినట్లు అందిన సమాచారం మేరకు పోలీసులు దాడి చేశారు.ఈ తనిఖీల్లో 5 నిండుగా ఉన్న సబ్సిడీ సిలిండర్లు,4 ఖాళీ సిలిండర్లు మరియు 3 కమర్షియల్ నిండు సిలిండర్లతో కలిపి మొత్తం 12 సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు.రెండో ఘటనలో,పరిగి విద్యానగర్ కాలనీలో నివాసముండే మహ్మద్ ఖలీల్ (34)అనే వ్యక్తి తన మటన్ షాపునకు సంబంధించి సుమారు 35 కిలోల కుళ్ళిన మాంసాన్ని నిల్వ ఉంచినట్లు గుర్తించి,దానిని సీజ్ చేశారు.ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుతున్న ఇటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు.అదేవిధంగా,పరిగి మెయిన్ రోడ్డులో ఎలాంటి అనుమతులు లేకుండా,గడువు ముగిసిన ముడి సరుకులు మరియు పారిశ్రామిక రంగులు ఉపయోగించి ఐస్‌క్రీమ్‌లు తయారు చేస్తున్న శ్రీ నిత్య ఐస్‌క్రీమ్ యూనిట్‌పై పోలీసులు దాడి చేశారు.దీని నిర్వాహకుడు వికారాబాద్‌కు చెందిన వర్కాల హన్మంతు(45)నుంచి సుమారు కల్తీ సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు.మరో ఘటనలో సిద్ధార్థ కాలనీకి చెందిన కె. రమేష్(42)తన నివాసంలోనే తయారీ తేదీ,గడువు తేదీలు లేకుండా మహా ఐస్‌క్రీమ్ పేరుతో ఐస్‌క్రీమ్‌లు తయారు చేస్తుండగా పట్టుబడ్డారు.పట్టుబడిన నిందితులందరినీ తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం పరిగి పోలీస్ స్టేషన్‌కు అప్పగించి,కేసులు నమోదు చేసి నట్లు ఎస్పీ స్నేహ మెహ్రా వెల్లడించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, మాట్లాడుతూ"ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే ఎటువంటి అక్రమ కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించము.కేవలం లాభాల కోసం కల్తీ ఆహార పదార్థాలు తయారు చేయడం,గడువు ముగిసిన లేదా కుళ్ళిన పదార్థాలను విక్రయించడం చాలా తీవ్రమైన నేరం.ఇలాంటి చర్యలు ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగిస్తాయి.అక్రమంగా గ్యాస్ సిలిండర్లు నిల్వ చేయడం కూడా చట్ట విరుద్ధమే కాకుండా,అగ్ని ప్రమాదాలకు దారితీసే ప్రమాదం ఉంది. ఇటువంటి నిర్లక్ష్య చర్యలు సమీప ప్రాంత ప్రజల భద్రతకు కూడా ముప్పుగా మారుతాయి.ప్రజలు తమ పరిసరాల్లో అనుమానాస్పద కార్యకలాపాలను గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి.ప్రత్యేకంగా వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఆహార పదార్థాల నాణ్యతపై అధికారులు మరింత కఠినంగా నిఘా ఉంచుతున్నారు. హోటళ్లు,మాంసం దుకాణాలు,ఐస్‌క్రీమ్ తయారీ కేంద్రాలు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి.లైసెన్సులు లేకుండా వ్యాపారం నిర్వహించడం లేదా నిబంధనలకు విరుద్ధంగా నిల్వలు ఉంచడం పట్ల కఠిన చర్యలు తీసుకుంటాం.ఇలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై టాస్క్ ఫోర్స్ బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తాయి.నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రజల ఆరోగ్యం,భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదు,"అని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.

# బంగారు పుష్పాలతో శ్రీవారికి అష్టదళ పాదపద్మార్చన...

- వైభవోపేతంగా స్వర్ణగిరిషుడి నిత్య కళ్యాణం.
- నయనానందకరంగా శ్రీవారికి తీరు వీది ఉత్సవ సేవ.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 01:** తెలంగాణలోని ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం లో బుధవారం రోజు ఉదయం 108 బంగారు పుష్పాలతో అష్టాదశ పద్మార్చన సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణోత్సవాన్ని ఆలయ ప్రదాన ఆర్చకులు దిట్టకవి శ్రవణా చార్యులు దివ్య కరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. సుప్రభాత సేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు , ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని భక్తులకు కల్పించారు. ఉదయం 5:45 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థంను బంగారు బావి నుండి శ్రద్ధాభక్తులతో తీసుకువచ్చారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మణిమయ శోభిత స్వర్ణాభరణాలతో, పరిమళభరిత పుష్పమాలల తో శోభాయ మానంగా అలంకరించి , వేయి నామాలతో శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. సకల దోష నివారణార్థం అమావాస్యని పురస్కరించుకొని అర్చకులు శ్రీ సుదర్శన నారసింహ హవనాన్ని ఘనంగా నిర్వహించారు. బుధ వారం సందర్భంగా స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య పాదార విందములకు ఒక వంద ఎనిమిది బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో , శ్రీ స్వామివారికి అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన సేవను నిర్వహించారు. భక్తులు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ఆనంద పరవశు లయ్యారు. స్వామి వారి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 2000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు.సాయంత్రం 6:30 గంటలకు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయమానంగా ఊరేగిస్తూ తిరువీధి ఉత్సవ సేవను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. ఈరోజు శ్రీ స్వామివారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు ఆలయ చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

# రేషన్ షాప్ లో అవకతవకలు

- ఒక రేషన్ కార్డు పై ఒక కిలో బియ్యం తక్కువ
- లబోదిబోమంటున్న లబ్ధిదారులు



**టెక్మాల్ ఏప్రిల్ 01 (మన ప్రజావాణి)** టెక్మాల్ రేషనదుకాణాల్లో బియ్యం తూకాల్లో మోసాలకు పాల్పడుతూ చేతివాటం ప్రదర్శిస్తుండడంతో నిరుపేదలు తీవ్రంగా నష్టపోతున్నా వైనం టేక్మాల్ మండల పరదిలోని వేల్పుగొండ గ్రామంలో చోటుచేసుకుంది గ్రామంలో సుమారు 600 రేషన్ కార్డులు ఉన్నాయి. ఇదిలా ఉండగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెనుకబడిన గ్రామీణ ప్రాంతానికి చెందిన లబ్ధిదారులకు ప్రతి నెల 1 వ తేది నుండి 20వ తేది వరకు రేషన్ దారులకు నిత్యావసర సరుకులుపంపిణి చేస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లబ్ధిదారులకు మూడు నెలలకు సరిపడా సరుకులను రేషన్ డీలర్లకు అందించాలని ఆదేశించారు. వేల్పుగొండ రేషన్ డీలర్ నిర్లక్ష్యం వల్ల రేషన్ షాపులో ఎలక్ట్రానిక్ కాంట సెట్టింగ్ తో 500 గ్రాములు కాంట పై గొనె సంచి వేసి మొత్తం ఒక్క రేషన్ కార్డు పై 1కిలో తరుగు తీసివేస్తున్నారని రేషనకార్డుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ విషయంపై రేషన్ కార్డు లబ్ధిదారులు సమస్యను సర్పంచ్,నిరుడి దాస్ ఉప, సుధాకర్, గ్రామ కార్యదర్శి రాఘవేంద్రర్ దృష్టికి తీసుకెళ్లగా రేషన్ షాప్ ను బుధవారం సందర్శించాగా వాస్తవానికి ఎలక్ట్రానిక్ కాంట తూకంలో మోసం జరిగిందని ఎలక్ట్రానిక్ కాంటాపై గోనె సంచి వేసున్నారని నిర్ధారించారు. స్థానిక డీలర్ ను అడగగా గత సంవత్సరం నుండి గోనసంచినీ వేస్తున్నామని రేషన్ డీలర్ చెప్పడం జరిగింది. ఇది విన్న గ్రామ ప్రజలు ఇప్పటివరకు పెద్ద ఎత్తున మోసపోయామని ఆరోపించారు ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సి ఉంది అని లబ్ధిదారుల ఆవేదన

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# ఐక్యతతోనే హిందువుల మనుగడ




**రాయికల్: ఏప్రిల్ 01 (ప్రజావాణి):** రాయికల్ మండలంలోని రామాజీపేట గ్రామంలో మంగళవారం రాత్రి హిందూ సమ్మేళనం సమితి ఆధ్వర్యంలో భక్తి, ఆధ్యాత్మికత,దేశభక్తి త్రివేణి సంగమంలా ఘనంగా హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం గ్రామ హిందూ సమ్మేళనం సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా శ్రీశ్రీశ్రీ విశోక తీర్థ స్వామిజీ (శ్రీ సత్యానంద ఆశ్రమం) పాల్గొని తన అనుగ్రహ భాషణంతో భక్తులను ఆధ్యాత్మికంగా చైతన్యపరిచారు.సనాతన ధర్మంపై జరుగుతున్న దాడులు,మతమార్పిడి ప్రయత్నాలు,వివిధ రకాల జిహాద్‌ల ద్వారా హిందూ సమాజాన్ని దెబ్బతీయాలనే కుట్రలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు.దేశంలో నివసించే ప్రతి ఒక్కరూ "వందే మాతరం", "భారత్ మాతాకీ జయ్" అని గర్వంగా పలకాలని పిలుపునిచ్చారు.మరో ముఖ్య వక్తగా పాల్గొన్న ఆర్ఎస్ఎస్ జగిత్యాల జిల్లా కార్యవహ నాగరాజు మాట్లాడుతూ దేశభక్తి ప్రతి వ్యక్తిలో ఉండాల్సిన అత్యవసర గుణమని, దేశం కోసం త్యాగం చేసిన వీరుల చరిత్రను చదవాలని సూచించారు.హిందువుల, సనాతన ధర్మ పరిరరక్షణే ధ్యేయంగా డాక్టర్ కేశవరావు బలిరాం పంత్ హెడ్గేవారు 1925 లో ఆర్.ఎస్.ఎస్ అనే సంఘాన్ని ప్రారంభించి శాఖా మాధ్యమంగా జాతీయ భావాలు కలిగిన వ్యక్తి నిర్మాణం చేస్తుందని, సంఘ వందేళ్ళ సందర్భంగా హిందువులందరూ హిందూ సమ్మేళనాలు నిర్వహిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా సామూహిక శ్రీ హనుమాన్ చాలీసా పారాయణం,భజనలు, గోపూజలు నిర్వహించబడ్డాయి. గోపూజ యొక్క ప్రాముఖ్యతను వివరించి, దాని ద్వారా లభించే ఆధ్యాత్మిక ఫలితాలను విశదీకరించారు.ఈ కార్యక్రమాలు భక్తుల్లో అపారమైన ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించాయి. స్వామిజీ గారిని గ్రామంలోని వివేకానంద విగ్రహం వద్ద నుండి మహిళలు, గ్రామ పెద్దలు, హనుమాన్ దీక్ష స్వాములు మంగళహారతులతో ఘనంగా స్వాగతించారు. అనంతరం శ్రీ రామాలయం వరకు ఊరేగింపుగా తీసుకెళ్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామిజీ తన సందేశంలో తల్లిదండ్రులే ప్రత్యక్ష దైవమని,వారిని గౌరవించడం ద్వారా సమాజంలో విలువలు నిలుస్తాయని తెలిపారు. సనాతన ధర్మం శాశ్వతమైందని, ప్రపంచంలో లోకా సమస్తా సుఖినోభవంతు,సర్వేజనా సుఖీనసంతు అని ఆచరణాత్మకత కేవలం సనాతన ధర్మంలోనే ఉన్నదని అన్నారు.ధర్మాన్ని కాపాడటం ప్రతి హిందువు బాధ్యత అని, కులాలకతీతంగా, రాజకీయాలకు అతీతంగా ధర్మాన్ని రక్షించేవారికే ఓట్లు వేయాలని, హిందువులందరూ ఐక్యంగా నిలవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హిందూసమ్మేళన సమితి అధ్యక్షులు అయిలేని రాజరెడ్డి, ప్రధానకార్యదర్శి గుగ్రు గోనే మల్లారెడ్డి, కోశాధికారి దుగ్యాల రమాపతిరావు, ఖండ కార్యవాహ్ వేల్పుల స్వామియాదవ్, గ్రామ సర్పంచ్ బెజ్జంకి మోహన్, ఉపసర్పంచ్ ఇద్దం సుధీర్ రెడ్డి, శ్రీరామాలయ చైర్మన్ కోల రాజు,హరీష్ రావు, లక్ష్మణ్ రావు,గుజ్జుల మోహన్ రెడ్డి,గంగారెడ్డి, వాసరి స్రవంతి, ఇద్దం మల్లవ్వ,కుందూరి లావణ్య,లక్ష్మీ, కొంగరి సాయికృష్ణ, హనుమాన్ దీక్ష స్వాములు,ఇద్దం తిరుపతి రెడ్డి, పల్లికొండ రవి కిరణ్,అనుమల్ల సత్యనారాయణ, రేవంత్, నాగరాజు,ప్రవీణ్,మహేష్, మల్లయ్య,మల్లారెడ్డి, రాజేందర్,సురేష్,రమేష్, శంకర్,శేఖర్, ముత్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బెజ్జంకి మండలంలో సంక్షేమ పథకాల చెక్కులు పంపిణీ చేసిన

● ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ





**బెజ్జంకి, ఏప్రిల్ 1 (ప్రజావాణి):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ లబ్ధిదారులకు సంక్షేమ పథకాల చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా 21 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 21,02,436 విలువైన కళ్యాణ లక్ష్మి చెక్కులు, అలాగే 87 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 23,47,000 విలువైన సీఎంఆర్ఎఫ్ (CMRF) చెక్కులను అందజేశారు. అనంతరం, బెజ్జంకి మండలంలోని రెవెన్యూ కార్యాలయ ప్రాంగణంలో నిర్మించిన నూతన ఇందిరమ్మ మోడల్ హౌస్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అవసరంలో ఉన్న ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ప్రభుత్వం సహాయం అందిస్తుందని, బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తుందని తెలిపారు. అలాగే కళ్యాణ లక్ష్మి పథకం పేద మరియు మధ్యతరగతి కుటుంబాల్లోని ఆడపిల్లలకు భరోసా ఇస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ పులి కృష్ణ, వైస్ చైర్మన్ చిలివేరు శ్రీనివాస్ రెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు శ్రీకాంత్, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అర్పిలు ఎవరైనా అవినీతికి పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవు

- సంఘ సభ్యులు లోన్ ఇచ్చే ముందు డబ్బులు అడుగుతున్నారని మా దృష్టికి కానీ
- ఏసీబీ అధికారులకు గానీ సమాచారం నేరుగా ఇవ్వవచ్చు
- అవినీతికి పాల్పడితే సహించేది లేదుమున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్.మున్సిపల్ కమిషనర్ అయాజ్




**జమ్మికుంట ఏప్రిల్ 01 (ప్రజావాణి):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో అర్పిలు అవినీతికి పాల్పడితే సహించేది లేదని మున్సిపల్ చైర్మెన్ మొలుగు ప్రశాంత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ లు అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో అర్పిలతో మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్, చైర్మెన్ మొలుగు ప్రశాంత్ కుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డోర్ డోర్ చెత్త సేకరణ, మున్సిపల్ అభివృద్ధిలో అర్పిల పాత్ర చాలా కీలకమైనదన్నారు. అర్పిలు సంఘాలకు బ్యాంక్ నుండి లోన్ ఇప్పించడం బాధ్యత అని వారు అన్నారు. ఎవరైనా అవినీతికి పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. సంఘ సభ్యులు లోన్ ఇచ్చే ముందు డబ్బులు అడుగుతున్నారని మా దృష్టికి కానీ, ఏసీబీ అధికారులకు గానీ సమాచారం నేరుగా ఇవ్వవచ్చు అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, మెప్మా ఇంచార్జి టి.ఎం.సి మల్లీశ్వరి, సి.ఎల్.అర్పిలు, అర్పిలు, సమాఖ్య ఓబీలు పలువురు పాల్గొన్నారు.

# నంది అవార్డు గ్రహీతలను ఘనంగా సన్మానించిన బీసీ ఉద్యోగస్తుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దబ్బేట రవీందర్



**జమ్మికుంట ఏప్రిల్ 01 (ప్రజావాణి):** మార్చి 29నతెలుగు వెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో కరీంనగర్ ఫిలిం భవన్ లో తెలుగు వెలుగు జాతీయ ఉగాది సాహితీ సాంస్కృతిక ఉత్సవాలు జాతీయ పుర స్కారాల ప్రధానోత్సవం వివిధ రంగాల్లో సేవ చేసినటువంటి వారికి నంది అవార్డులను అందజేశారు. జమ్మికుంట ప్రాంతము నుండి సామాజిక సేవ, మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం రాష్ట్ర కార్యదర్శి ఏ బూషి శ్రీనివాస్ తెలంగాణ ఉద్యమకారుడు ప్రజాసేవ రంగంలో టంగుటూరి రాజ్ కుమార్ విద్యా సేవా రంగంలో చిటికెన వేణువిద్యా సేవా రంగంలో గుడిమిల్ల బలరాం సామాజిక సేవా రంగంలో శ్రీరామోజు మహేంద్ర చారిప్రజా సేవా రంగంలో గూడూరి శ్రీనివాస్ రెడ్డి, సామాజిక సే వా రంగంలో రాంపెల్లి జయప్రకాష్ ఉగాది మహానంది జాతీయ పురస్కారం ప్రతిష్టాత్మక అవార్డులను ప్రదానం చేశారుబతుకమ్మ తల్లి గ్రంథకర్త, గిన్నిస్ వరల్డ్ రికార్డు గ్రహీత డా రంగాల శాంతి కృష్ణ ఆచార్య సినీ హాస్యనటుడు ఆర్.ఎస్. నంద సహజనటి రాధిక బూట్ల రాజమల్లయ్య కాసుల కిరణ్ కుమార్ సంస్థ జాతీయ అధ్యక్షుడు పోలోజ్ రాజ్ కుమార్ చేతుల మీదు గా అందుకున్నారు ఈ సందర్భాన్ని పురస్కరించుకుని బుధవారం జమ్మికుంట పట్టణంలోని చాణిక్య డిగ్రీ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర బీసీ ఉద్యోగ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు దబ్బెట రవీందర్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడారు. వివిధ రంగాల్లో సేవ చేసినందుకు గుర్తింపు గా వీరిని మహానంది జాతీయపురస్కారము ప్రధానోత్సవం ప్రధానం చేసినందుకు తెలుగు వెలుగు సాహితి వేదికకు వారికి సంస్థకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు .ఈ కార్యక్రమంలో కాసుల కిరణ్ కుమార్ ,బొజ్జ వేణు, దొడ్డె కిరణ్ కుమార్, సైదాబాద్ ఉపసర్పంచ్ ఉప్కు మల్ల తిరుపతి, పాత ప్రసాద్, పాల్గొన్నారు

# యుద్ధము వీడి ఉద్దానము లోకి వచ్చిన మావోయిస్టు నేత చెల్లూరు నారాయణ అలియాస్ సురేష్

- పోలీస్ ఎదురు కాల్పుల్లో మృతి చెందిన ఉద్దాన వాసి జోగారావు
- జోగారావుకు వేలాది మంది ప్రజలు విప్లవ జోరహరులు అర్పించారు.
- చెల్లూరు నారాయణ లొంగుబాటు తో ఇక్కడ
- విప్లవ అభిమానుల్లో ఆందోళనలో ఉన్నారు .









**పలాస, ప్రజావాణి ప్రతినిధి :** బడా బాబులు పీడన నుండి పేదలకు మేలు చేసేందుకు వీలుగా విప్లవ ఉద్యమాలు జరిగాయి. ఆనాటి శ్రీకాకుళ నక్సల్స్ బరి ఉద్యమము నుంచి నేటి మావోయిస్టు పార్టీ వరకు రాజ్యాధికారం కోసం నిత్యం ఉద్యమాలు చేశారు. కేంద్రము మావోయిస్టు పార్టీ పై మోపిన ఉక్కు పాదము వల్ల విప్లవం పోరాటాలపై పెద్ద ఎత్తున నష్టం వాటిల్లింది అని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.ప్రజల కోసము సాయుధ పోరాటం అని ఆయుధాలతో లొంగుబాటు పై ఇక్కడ విమర్శలు ఉన్నాయి.శ్రీకాకుళం నక్సల్బరీ పోరులో వందల మంది అమరులు మృతి చెందారు.. ఇక్కడ విప్లవ ఉద్యమానికి చెడ్డపేరు రాలేదని ఆనాటి ఉద్యమ కారులు ప్రజాసంఘాలు తెలిపారు. పీపుల్స్ వార్ నుంచి మావోయిస్ట్ పార్టీ గా ఏర్పడిన తర్వాత పెద్దఎత్తున ఆయుధ పోరాటము చేశారు.కేంద్రం మార్చి నాటికి మావోయిస్ట్ పార్టీ లేకుండా చేస్తామని చేసిన ప్రకటనకు మేరకు మావోయిస్టు పార్టీ భారీ ఎత్తున నష్టం వాటిల్లింది.ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లా ఉద్దాన ప్రాంతము శ్రీకాకుళం న క్సలబరి ఉద్యము తీవ్రంగా జరిగింది. ఆనాటి ఉద్యమాల్లో పోలీస్ ఎదురు కాల్పుల్లో ఇక్కడ ఉద్దానము లో ను సుమారు 365 మంది ప్రాణాలు కోల్పోవడం విషయం తెలిసిందే..ఆనాటి పాలకులు విప్లవ పార్టీలు పై ఉక్కు పాదము మోపిన ఆ ఉద్యమాన్ని తాత్కాలికంగా ఆ పగలిగారనీ చెప్పక తప్పదు.. అయితే మావోయిస్టు పార్టీ. పెద్ద ఎత్తున లొంగిపోయిన సంగతి అందరికీ తెలిసిన విషయం.అయితే యుద్ధము చేసి ఉద్ధానానికి వచ్చినా ముఖ్య మావోయిస్టు నేత శ్రీకాకుళం జిల్లా వజ్రపు కొత్తూరు మండలం లోని బాతు పురము పంచాయి లోని పెదవంక కు చెందిన చెల్లూరు నారాయణ అలియాస్ సురేష్ లొంగి పోవడంతో ఉద్దాన ప్రాంత విప్లవ అభిమానుల్లో మౌనం వెనుక సమాధానము లేని ప్రశ్నిగా మిగిలింది. అంతకు ముందు అదే గ్రామానికి చెందిన మెట్టూరు జోగారావు పోలీస్ బూటకపు ఎన్ కౌంటర్ లో మృతి చెందారు. ఆ మృతు.వీరునికి వేలాది మంది నివాళులు అర్పించారు.. ప్రస్తుతం అదే గ్రామానికి చెందిన చెల్లూరు నారాయణ అలియాస్ సురేష్ లొంగి బాటు వల్ల ఇక్కడ పెద్ద ఎత్తున చర్చ జరుగుతుంది..యుద్ధము వీడి ఉద్దాన ప్రజల్లోకి వచ్చిన మావోయిస్టు అగ్రనేత సురేష్.. అలియాస్ నారాయణ మావోయిస్టు లొంగిపోవడ తో ఇక్కడ విప్లవ అభిమానులు మౌనం కొన్నారు.పదులు సంఖ్యలో ఎదురు కాల్పుల్లో మృతి చెందిన వారు ఉద్దాన మావోయిస్టులు ఉన్నారు. వారి మృతి కి గుర్తుగా స్థూపాలు ఇక్కడ నిర్మించారు.అలాగే శ్రీకాకుళం నక్సల్బరీ పోరులో మృతి చెందిన వారి గురుతుగా పలాస మండలము బొడ్డపాడు లో అమర వీరులు కోసము గురుతుగా మందిరము ఇక్కడ ఏర్పాటు చేశారు.. విప్లవ అభిమానులు. అలాగే పుల్లారెడ్డి పార్టీ నాయకత్వంలో వజ్రపు కొత్తూరు మండలం మర్రి పాడు లో భారీ స్తూపము ఏర్పాటు వేసారు.. అలాగే పీపుల్స్ వార్ పార్టీ నాయకత్వ లో జరిగిన పోరాటము లో మృతి చెందిన వీరులు కోసము గురుతుగా బాతు పురము లో పెద్ద స్తూపం నిర్మాణ చేశారు.విప్లవ పోరాట ఆగదని విప్లవ అభిమానులు తెలిపారుప్రస్తుతం మావోయిస్టు పార్టీ అధినేత చెల్లూరు నారాయణ అలియాస్ సురేష్ లొంగి బాటు వల్ల ఇక్కడ చర్చ జరుగుతుంది.. ఏది ఏమైనా లొంగు బాటు వల్ల విప్లవ ఉద్దా నము లో విప్లవ శ్రేణులు అయోమయం ఉన్నారని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు..గతములో ఇక్కడ లొంగిపోయిన ముఖ్య నేతలు మావోయిస్టు పార్టీ అనుమతి పొంది లొంగిపోయిన విషయం తెలిసిందే.. ఏది ఏమైనా మావోలు భారీ ఎత్తున సరందర్ వల్ల విప్లవ ఉద్యమానికి తీరని లోటని విప్లవ అభిమానులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు..

# రుణాలు వెంటనే చెల్లించాలి..

● ఏపీఎం వందేమాతరం




**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి ఏప్రిల్ 01:** కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలో మహిళ పరస్పర సహకార పొదుపు సంఘం లో రుణాలు తీసుకున్నారు.. ఈ సందర్భంగా ఏపీఎం వందేమాతరం మాట్లాడుతూ.... మహిళలకు ఆర్థిక భారం పడకుండా ప్రభుత్వం అన్ని విధాలుగా అతి తక్కువ వడ్డీతో రుణాలు మహిళా సంఘం ద్వారా రుణాలు మంజూరు చేపిస్తున్నామని, కొంతమంది మహిళలు పొదుపు సంఘాల ద్వారా రుణాలు కటకపోవడంతో వారికి రుణాల అవగాహన కల్పించారు... అతి త్వరలో రుణాలు చెల్లిస్తామని అని అన్నారు..

# డంపింగ్ యార్డు రద్దు చేయాలని ఎమ్మెల్యే డిమాండ్

● 3వ తేదీ న హుజూరాబాద్ పట్టణ బంద్ కు పిలుపు
● ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట ఏప్రిల్ 01 (ప్రజావాణి):** హుజురాబాద్ సమీపంలోని సిర్సపల్లి లో ఏర్పాటు చేయనున్న డంపింగ్ యార్డు డబ్ల్యూ టి ఈ వెస్ట్ టు ఎనర్జీ ప్రాజెక్టు వల్ల పరిసరాల్లోని 20 నుంచి 30 కిలోమీటర్ల దూరం వరకు విష వాయువులు ప్రభలి గాలి , నీరు, ఆహారం కలుషితమై శ్వాసకోస వ్యాధులు, క్యాన్సర్ లాంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని తద్వారా ఈ ప్రాంతంలో ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. హుజూరాబాద్ సమీపంలో ఏర్పాటు చేయనున్న డంపింగ్ యార్డు రద్దు చేయాలని కోరుతూ ఈ నెల హుజురాబాద్ బంద్ కు పిలుపునిచ్చారు. ఎలాంటి ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా ప్రభుత్వం తీసుకున్న డంపింగ్ యార్డు నిర్మాణం చేపట్టినట్లయితే ఈ ప్రాంతంలోని 20 కిలోమీటర్ల దూరం వరకు గాలి, నీరు, పంటలు కాలుష్యమై మనుషులతో పాటు వృక్ష, జంతు సంపద నసిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే ఆవులు, గేదెలు పాలు త్రాగడం, మేకలు, గొర్రెల మాంసం తినడం, కూరగాయలు. ఆకు కూరలు తినడంతో అనేక రకాల వ్యాధులు సోకి మనుషులు, పశు, వృక్ష సంపద నాశనం అవుతుందన్నారు. పాడి పంటలతో వర్ధిల్లుతున్న ఈ ప్రాంతంలోని ప్రజలు వలస వెళ్లే ప్రమాదం పొంచి ఉందన్నారు.10 రోజులుగా అఖిలపక్షం ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా ప్రజలు నిరసన దీక్షలు చేపట్టినప్పటికీ ప్రభుత్వం స్పందించక పోవడంతో దారుణమన్నారు. గురువారం ఉదయం డంపింగ్ ఏర్పాటు చేయనున్న స్థలాన్ని పరిశీలించి తదుపరి కార్యాచరణ ప్రకటిస్తానని తెలిపారు. ప్రభుత్వం డంపింగ్ యార్డు రద్దు ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. 3 న తలపెట్టిన పట్టణ బంద్ కు ప్రజలంతా సహకరించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

# నేడు ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహించాలి..

● ఎంపీడీవో బి. శ్రీనివాస్





**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి ఏప్రిల్ 01:** కామారెడ్డి జిల్లా జుక్కల్ మండల కేంద్రంలో గల ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం రోజున ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక సందర్భంగా జుక్కల్ మండలంలోని ప్రతి గ్రామంలో గురువారం ఉదయం 10 గంటలకు గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించాలని, పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీవో బి. శ్రీనివాస్ ఆదేశించారు.. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.... గ్రామ సభలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే గ్రామ పెద్దలతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని అన్నారు.. ఫీల్డ్ అసిస్టెంట్లకు పలు సూచనలు చేశారు.. ఉపాధి హామీ కూలీలకు ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు పని కల్పించాలని అన్నారు.. ఎండ ఎక్కువగా ఉండడం వల్ల ఉపాధి హామీ కూలీలు ఎలాంటి ఇబ్బందులకు గురి కావద్దని అన్నారు .. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ తో పాటు ఎమ్మార్వో మారుతి, డిప్యూటీ ఎమ్మార్వో హేమలత, గిర్దవార్ రామ్ పటేల్, ఐకెపి ఎపిఎం వందేమాతరం, ఏపీవో తులసి రామ్, టెక్నికల్ అసిస్టెంట్ రమేష్, రవీందర్, ఈసి స్వామి గౌడ్, కంప్యూటర్ ఆపరేటర్ కాశి నాథ్, మండల కార్యదర్శులు, మండల ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు...

# భూ సర్వేకు సహకరించండి

● మండల తహశీల్దార్ పి సతీష్ కుమార్




**మందమర్రి: (మన ప్రజావాణి) ఏప్రిల్ 01:**మండలంలోని క్యాతనపల్లి తిమ్మాపూర్ గ్రామం గుండా వెళ్తున్న జాతీయ రహదారి (ఎన్హెచ్ 63) లో భూములు కోల్పోతున్న రైతులందరూ భూమి సర్వేకు సహకరించి, సర్వే చేయించుకోగలరని మండల తహశీల్దార్ పి సతీష్ కుమార్ బుధవారం ప్రకటనలో కోరారు. ఎన్హెచ్ 63 లో భూములు కోల్పోతున్న రైతుల భూమిని పరిశీలించి, ఎవరి భూమి ఎంత కోల్పోతున్నారో సర్వే చేయడం జరిగిందన్నారు. ఈ సర్వే నిమిత్తం ఇప్పటివరకు సుమారు ఇంకా 23 మంది రైతులు, భూ యజమానులు, భూమి కోల్పోతున్న బాధితులు తమ భూమిని క్షేత్రస్థాయిలో రెవెన్యూ సిబ్బందికి చూపించలేదని తెలిపారు. రైతులు, భూమి కొనుగోలుదారులు సహకరించి, మండల తహశీల్దార్ కార్యాలయంలో సర్వేయర్ ను సంప్రదించి, భూమి సర్వే చేయించుకోగలరని కోరారు.

# ఏఎస్పీ కార్యాలయంలో నూతన ఛాంబర్‌ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ.. రాజేష్ చంద్ర



**ప్రజావాణి ఏప్రిల్ :1కామారెడ్డి జిల్లా ప్రతినిధి** ప్రజల సౌకర్యార్థం సకల హంగులతో కార్యాలయ పునరుద్ధరణ....బాధితులకు తక్షణ న్యాయం, మెరుగైన సేవలే లక్ష్యం: ఎస్పీ ఎం.రాజేష్ చంద్ర ఐపీఎస్.... కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణంలోని ఏఎస్పీ కార్యాలయంలో అన్ని హంగులతో ఆధునీకరించిన నూతన ఛాంబర్‌ను జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ ఎం.రాజేష్ చంద్ర ఐపీఎస్ అధికారికంగా ప్రారంభించారు.పాత ఛాంబర్‌ను ప్రజల సౌకర్యార్థం మరియు కార్యాలయ అవసరాల కు అనుగుణంగా అత్యుత్తమ మౌలిక సదుపాయాలతో పునరుద్ధరించడం జరిగింది.ప్రజలకు భరోసా ఇచ్చేలా పోలీస్ కార్యాలయాలు: ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ కార్యాలయానికి వచ్చే బాధితులు మరియు ప్రజలు తమ సమస్యలను అధికారులకు నిస్సంకోచంగా విన్నవించుకునేందుకు వీలుగా ప్రశాంతమైన, మెరుగైన వాతావరణం కల్పించడమే ఈ మార్పుల ఉద్దేశమని తెలిపారు.కార్యాలయాల్లో మౌలిక సదుపాయాల మెరుగుదల వల్ల అధికారుల పనితీరులో పారదర్శకత, వేగం పెరుగుతాయని ఆయనపేర్కొన్నారు.శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం: జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు, ఫిర్యాదుదారులకు చేరువగా ఉంటూ వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని ఎస్పీ స్పష్టం చేశారు.ఈ ఆధునిక ఛాంబర్ అటు సిబ్బందికి పని ఒత్తిడి తగ్గించడానికి,ఇటు ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి తోడ్పడుతుందని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి అదనపు ఎస్పీ (అడ్మిన్) కే.నరసింహ రెడ్డి,సబ్ డివిజన్ పరిధిలోని సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు ఎస్ఐలు .మరియు జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కోటపల్లి మండలం లోని మోత్కుపల్లి గ్రామ పంచాయతీ కి జాతీయ స్థాయి పంచాయతీ అవార్డు..



**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా,ఏప్రిల్ 01:**జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన గ్రామ పంచాయతీలకు ఇచ్చే ప్రతిష్టాత్మక "దీన్ దయాళ్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ పురస్కారాల"కు గాను మన తెలంగాణ రాష్ట్రంలోని రెండు గ్రామ పంచాయతీలు, వికారాబాద్ జిల్లా పరిధిలోని కోట్ పల్లి మండలము మోత్కుపల్లి గ్రామ పంచాయతీ మరియు సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి మండలము లోని ఫసల్వాడి గ్రామ పంచాయతీలు ఎన్నిక కాబడ్డాయి. ముఖ్యంగా,మన వికారాబాద్ జిల్లా కోట్ పల్లి మండలము మోత్కుపల్లీ గ్రామ పంచాయతీనకు "గుడ్ గవర్నన్స్"విభాగంలో అవార్డు రావడం జరిగింది.ఇందులో భాగంగా,గ్రామస్థులందరికి ఆన్లైన్ పౌర సేవలు అందించుట,భారత్ నెట్ మరియు సి ఎస్ సి సేవలు అందుబాటులో నుండుట,100% గ్రామ పంచాయతీ ఆదాయ వ్యయాలను,గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికను ఆన్లైన్ వెబ్సైట్ ఈ గ్రామ్ స్వరాజ్ లో పొందు పరుచుట.కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ పథకాలు పీఎంజేడీ పీఎం ముద్ర పీఎం కిసాన్ ఉమంగ్,మరియుపీఎంజీ దిశ వంటి పథకాలను డిజిటల్ ప్లాటఫోరమ్ ద్వారా పౌరులకు అందించుట.పారదర్శకంగా మరియు జవాబు దారితనం తో కూడుకున్న గ్రామ సభలు

# బోయిన్ పేట కౌన్సిలర్ పోతారవేనా శ్రీలత శ్రీకాంత్ ను ముదిరాజ్ కులస్తుల సన్మానం.



**బోయిన్ పేట. మన ప్రజావాణి.** మంథని మున్సిపల్ పరిధిలోని మున్సిపల్ ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా సింహం గుర్తుమీద పోటీచేసి అధికార కాంగ్రెస్ బీ ఆర్ ఎస్ అభ్యర్థుల మీద ఒంటరి పోరాటం చేసి పెద్దపల్లి జిల్లాలో రికార్డు స్థాయిలో అత్యంత భారీ మెజార్టీ తో గెలుపొందిన పోతారవేనా శ్రీలత శ్రీకాంత్ ను ఈరోజు బోయిన్ పేటకు చెందిన ముదిరాజ్ కుల పెద్దమనుసులు శాలువాతో ఘనంగా సన్మానించారు అనంతరం శ్రీలత క్రాంతి మాట్లాడుతూ బోయిన్ పేట అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తానని బోయిన్ పేట 6వ వార్డ్ ప్రజలకు ధన్యవాదములు తెలియచేస్తున్నాను ఈ కార్యక్రమం లో బోయిన్ పేట ముదిరాజుల కుల పెద్దమనుషులు యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# భద్రగిరి మార్ట్ ను సందర్శించిన ఐటీడీఏ పిఓ బి. రాహుల్







**భద్రాచలం/మన ప్రజావాణి (ఏప్రిల్ 01):** సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలు నడుపుకుంటున్న గిరిజన మహిళలు, ఎస్.హెచ్.జి గ్రూప్ మహిళలు వారు తయారు చేసే నిత్యవసర సరుకులు మధ్య దళారుల పాలుకాకుండా భద్రగిరి మార్ట్ లో అందించి, వారి జీవనోపాధికి చేయూత అందించడానికి భద్రగిరి మార్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సేర్ప్ సీనియర్ మేనేజర్ భవాని శంకర్ కు తెలిపారు. బుధవారం రోజు భద్రాచలం పట్టణంలోని ఆర్గానిక్, గిరిజన మహిళలు, ఎస్.హెచ్.జి గ్రూప్ మహిళలు వారు తయారు చేసి భద్రగిరి మార్టులో ఏర్పాటుచేసిన నిత్యవసర సరుకులను పరిశీలించడానికి వచ్చిన సేర్ప్ సీనియర్ మేనేజర్ భవాని శంకర్కు భద్రగిరి మార్ట్ లోని న్యూట్రిషన్, ఆర్గానిక్ సంబంధించిన ఇతర నిత్యావసర సరుకులను గిరిజన మహిళలు తయారు చేసిన విధానము ఆర్గానిక్ సంబంధించిన ఆహార పదార్థాలు వివరాలు విపులంగా తెలియజేసిన అనంతరం. పిఓ మాట్లాడుతూ సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పుకున్న మహిళలకు మార్కెట్ సౌకర్యం సరిగా లేకపోవడంతో వారు తయారు చేసిన ఆహార పదార్థాలు ఇతర నిత్యవసర సరుకులు అమ్ముకొని జీవనోపాధి పొందడం సమస్యగా ఉందని కొందరు మహిళలు తన దృష్టికి తీసుకురాగా, వారు తయారు చేసిన పలు రకాల న్యూట్రిషన్ కి సంబంధించిన ఆహార పదార్థాలు, ఆర్గానిక్ ద్వారా పండించిన బియ్యం పప్పు దినుసులు ఇతర తృణధాన్యాలు సమృద్ధిగా లభిస్తున్నట్టు తెలుసుకొని వారికి సరియైన మార్కెట్ సౌకర్యం కల్పించాలనె దృక్పథంతో ఐటిడిఏ యూనిట్ అధికారుల సహకారముతో భద్రగిరి మార్టును ప్రారంభించామని, ప్రజల నుండి కూడా మంచి స్పందన వచ్చిందని ఆయన అన్నారు. అనంతరం సేర్ప్ సీనియర్ మేనేజర్ భద్రగిరి మార్ట్ లోని నిత్యవసర సరుకులను పూర్తిస్థాయిలో పరిశీలించి వాటి తయారీ విధానము గురించి అడిగి తెలుసుకున్న అనంతరం. గిరిజన మహిళలు ఎస్.హెచ్.జి గ్రూప్ మహిళలకు మంచి తోడ్పాటు అందించి, వారు తయారు చేసిన నిత్యవసర సరుకులు తినుబండారాలు మంచి ప్రాచుర్యంలోకి రావడానికి తప్పకుండా మా సంస్థ తరఫున సహాయ సహకారాలు అందిస్తామని, భద్రగిరి మార్ట్ ప్రారంభించి గిరిజన మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించిన ఐటీడీఏ పీవోకు ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ఆయన అన్నారు. అనంతరం భద్రగిరి మార్ట్ లో ప్రజలకు అందుబాటులో ఉంచిన ఇతర ఆర్గానిక్ నిత్యవసర సరుకులు ఆహార పదార్థాలు అమ్మకాల గురించి, ప్రజల యొక్క స్పందన ఏ విధంగా ఉన్నదని సంబంధిత భద్రగిరి మార్ట్ సిబ్బందిని అడిగి తెలుసుకుని, నిత్యవసర సరుకులు ప్రజలు కొనుగోలు చేసిన వెంటనే వాటికి సంబంధించిన బిల్లులు అందజేయాలని ర్యాకులలో మాత్రం నిత్యవసర సరుకులు అయిపోయిన కొద్దీ వెంటనే భర్తీ చేయాలని అవసరమైతే అడ్వాన్సుగా సంబంధిత గ్రూపులకు ఆర్డర్ ఇచ్చి సకాలంలో అందించేలా చూడాలని అన్నారు. ప్రజలు అడిగిన ప్రతి వస్తువు దొరికేలా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఏపీవో పవర్ వేణు, జేడీఎం హరికృష్ణ, డిఎం జిసిసి సమ్మయ్య, మేనేజర్ ఆదినారాయణ, జిసిసి మేనేజర్ జయరాజ్, భద్రగిరి మార్ట్ మేనేజర్ భార్గవి, డిపిఎం నర్సయ్య, ఏపీఎం వెంకన్న, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముక్తకంఠంతో లేబర్ కోడ్ లను వ్యతిరేకించాలి

● లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా సిఐటియు ఆధ్వర్యంలో నిరసన





**మందమర్రి:- (మన ప్రజావాణి) ఏప్రిల్ 01:**కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన లేబర్ కోడ్ ల అమలుతో కార్మికులకు, కార్మిక సంఘాలకు ఎటువంటి చట్టపరమైన హక్కులు లేకుండా పోతాయని, దీనిని అన్ని కార్మిక సంఘాలు, కార్మికులు ముక్తకంఠంతో వ్యతిరేకించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి అల్లి రాజేందర్, బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకట స్వామి లు పిలుపునిచ్చారు. బుధవారం నుండి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం ఏరియాలోని అన్ని గనులు, విభాగాలలో నల్ల బ్యాడ్జీ లు, నల్ల జెండాలు ధరించి, ప్లకార్డులు ప్రదర్శించి, నిరసన వ్యక్తం చేశారు. ఏరియా లోని కేకే 5 గని పై నిర్వహించిన నిరసన కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి పాల్గొనగా, కాసీపేట 2 గనిపై నిర్వహించిన నిరసన కార్యక్రమానికి యూనియన్ రాష్ట్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి అల్లి రాజేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, లేబర్ కోడ్ ల రద్దుకై అవసరమైతే ఢిల్లీలోని రైతుల స్ఫూర్తితో నిరవధిక సమ్మె చేయడానికి అయినా కార్మికులందరూ సిద్ధంగా ఉండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి అన్ని కార్మిక సంఘాలు విజ్ఞప్తి చేసిన ఇప్పటివరకు లేబర్ కోడ్ లను అమలు చేయమని చెప్పడానికి వెనుకడుగు వేస్తున్నారని ఆరోపించారు. మరోవైపు కేంద్రంలో లేబర్ కోడ్ లను వ్యతిరేకిస్తున్నామని చెబుతూ, ద్వంద్వ వైఖరి విధానాన్ని అవలంబిస్తున్నారని విమర్శించారు. దీనిపై ఐఎన్టియుసి నాయకులు వారి ప్రభుత్వం చేత లేబర్ కోడ్ లను అమలు చేయమని అసెంబ్లీలో తీర్మానం చేసి, పంపించేలా చూడాలన్నారు. కార్మికులకు నష్ట దాయకమైన లేబర్ కోడ్ లను నేటి నుండి అమలు చేస్తుంటే, కొన్ని కార్మిక సంఘాలు దానిపై మాట్లాడడానికి సైతం వెనుకడుగు వేస్తున్న విధానాలు సరైనది కావన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఆదర్శ్, బండారి తిరుపతి, దొండ నవీన్, రాజు,అలవాల సంజీవ్,బుద్ధ సురేష్, ధనిశెట్టి సురేష్,భేతి భరత్, బి కుమారస్వామి,నాగవల్లి శ్రీధర్,దెబ్బటి శ్రీనివాస్,నామాని సురేష్, రేగుల శ్రీనివాస్, జడల ప్రవీణ్ లు పాల్గొన్నారు.

# క్యాతనపల్లి ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

● జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య





**మందమర్రి (మన ప్రజావాణి) ఏప్రిల్ 01:**ప్రభుత్వ నిబంధనలు, మార్గదర్శకాల ప్రకారం క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్ పర్సన్, వైస్ చైర్‌పర్సన్ పరోక్ష ఎన్నికలను పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య సూచించారు. ఏప్రిల్ 4న నిర్వహించనున్న పరోక్ష ఎన్నికల దృష్ట్యా బుధవారం క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయం, ఎన్నికల వేదికలను బెల్లంపల్లి ఏసిపి కిరణ్ కుమార్,మండల తహశీల్దార్ పి సతీష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ లతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంతరాలు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎన్నికల నోటీసులను ఎన్నికైన కౌన్సిలర్లకు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కౌన్సిలర్లకు కూర్చునే ఏర్పాట్లు, సమావేశ మందిరంలో సక్రమంగా అమరికలు, భద్రతా ఏర్పాట్లు, ప్రవేశ--నిష్క్రమణ మార్గాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఎన్నికలు సజావుగా జరిగేలా వేదిక, మైక్ వ్యవస్థ, రికార్డు నిర్వహణ వంటి అంశాలను పరిశీలించి, సంబంధిత అధికారులకు అవసరమైన మార్గదర్శకాలు జారీ చేశారు. అసిస్టెంట్ ఇంజనీర్‌కు ప్రత్యేకంగా సూచనలు ఇస్తూ, ఎన్నికల వేదిక పరిసర ప్రాంతాలలో బారికేడింగ్‌ను సక్రమంగా ఏర్పాటు చేసి అనవసర గుంపులు చేరకుండా చర్యలు తీసుకోవాలని, వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక స్థలాలు కేటాయించి రాకపోకలు సులభంగా జరిగేలా చూడాలని ఆదేశించారు. సమావేశ ప్రాంగణంలో తాగునీరు, విద్యుత్, శానిటేషన్ వంటి మౌలిక సదుపాయాలను ముందుగానే సిద్ధం చేసి, ఎలాంటి లోపాలు తలెత్తకుండా పర్యవేక్షించాలని తెలిపారు. చట్టం, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా స్థానిక ఏసీపీ, సీఐ లు తగిన భద్రతా చర్యలు చేపట్టాలని, ఎటువంటి అనూహ్య పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి, పరోక్ష ఎన్నికలు పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సీఐ పర్సా రమేష్, రామకృష్ణాపూర్ ఎస్ఐ శ్రీధర్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మార్కెట్ స్పెషల్ గ్రేడ్ కార్యదర్శి తీరు పై విచారణ..

■ అధికారులు.సిబ్బందితో లిఖితపూర్వక అభిప్రాయాలు.

■ రాష్ట్ర మార్కెటింగ్ డైరెక్టర్ కు నివేదికను అందిస్తాం..

■ మార్కెటింగ్ డియం.



**నేలకొండపల్లి ప్రతినిధి మన ప్రజావాణి ఏప్రిల్ 1:**నేలకొండపల్లి స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటి స్పెషల్ గ్రేడ్ కార్యదర్శి పంతులు పై జిల్లా మార్కెటింగ్ అధికారి మహ్మమ్మద్ అబ్దుల్ ఆలీమ్ బుధవారం విచారణ చేపట్టారు. శనివారం మద్యం మత్తులో విధులకు హాజరైన కార్యదర్శి పంతులు వ్యవహారం పై సమగ్ర విచారణ చేపట్టారు.మార్కెట్ కార్యదర్శి, సూపర్వైజర్‌లతో ప్రత్యేక సమావేశంను నిర్వహించారు.వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అదే విధంగా జూనియర్ మార్కెట్ సూపర్వైజర్స్. కార్యాలయం సిబ్బందిలను విడి విడిగా పిలిచివారి అభిప్రాయాలను సేకరించారు. కార్యాలయంకు తరుచూ మద్యం సేవించి వస్తారా..లేక కార్యాలయంలోనే మద్యం -సేవిస్తాడా.ఏవరి వద్ద నుంచైనా డబ్బులు వసూలు చేస్తారా.సిబ్బంది పట్ల ఆయన తీరు ఎలా ఉంటుంది. ఆఫీస్ కు సమయపాలన పాటిస్తున్నాడా.ఇలా పలు విషయాలకు సంబంధించి అందరిని వివరాలు అడిగి వారి అభిప్రాయాలను లిఖిత పూర్వకంగా తీసుకున్నారు. అదే విధంగా చెక్ పోస్ట్ సిబ్బంది.ఔట్ సోర్సింగ్ సిబ్బంది ని సైతం వివరాలు అడిగి తెలుసుకున్నారు.దాదాపు మూడు గంటల పాటు సమగ్ర విచారణ చేపట్టారు. కార్యాలయం లో సిబ్బంది మధ్య సమన్వయం లేకపోవటం.జిల్లాఅధికార యంత్రాంగం దృష్టి సారించకపోవటం. కార్యాలయం లో వర్గపోరు తీవ్రంగా నడుస్తుందని సమాచారం. కనీసం పాలకవర్గం కూడ పట్టించుకోకపోవటం పట్ల పలు విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ విషయం పై మార్కెటింగ్ డీయం ఏం.ఏ.ఆలీమ్ ను వివరణ కోరగా.మద్యం సేవించి కార్యాలయం కు వచ్చిన ఘటన పై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సమగ్ర విచారణ చేపట్టాం. అధికారులను, సిబ్బంది అభిప్రాయాలు తెలుసుకున్నారు. నివేదికను రాష్ట్ర మార్కెటింగ్ డైరెక్టర్ కు అందించనున్నట్లు తెలిపారు. తదుపరి వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# అత్యంత చెత్త రికార్డును మూటగట్టుకున్న అర్ష్‌దీప్ సింగ్..



పంజాబ్ కింగ్స్ స్టార్ పేసర్ అర్ష్‌దీప్ సింగ్ ఓ చెత్త రికార్డును మూటగట్టుకున్నాడు. ఐపీఎల్ 2026లో భాగంగా మంగళవారం గుజరాత్ టైటాన్స్, పంజాబ్ కింగ్స్ జట్ల మధ్య మ్యాచ్ జరిగిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్‌లో అర్ష్‌దీప్ సింగ్ లాంగెస్ట్ ఓవర్ వేసి అందరిని ఆశ్చర్యపరిచాడు. గుజరాత్ ఇన్నింగ్స్ ఆఖరి ఓవర్‌లో ఈ ఘటన జరిగింది. ఒక ఓవర్‌లో 6 బంతులు వేయాల్సి ఉండగా.. ఏకంగా 11 బంతులు వేసి చెత్త రికార్డును నమోదు చేశాడు.ఫస్ట్ బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్ 19 ఓవర్లు పూర్తయ్యే సరికి 6 వికెట్ల నష్టానికి 150 రన్స్ చేసింది. క్రీజులో షారుఖ్ ఖాన్, రాహుల్ తెవాటియా ఉండగా.. 20వ ఓవర్‌ను అర్ష్‌దీప్ సింగ్ వేశాడు. అయితే మొదటి బాల్‌ని వైడ్‌గా వేశాడు. ఆ తరువాత వరుసగా రెండు బాల్స్ వేయగా.. పరుగులు ఏమీ రాలేదు. అయితే.. మూడో బాల్‌కి రాహుల్ తెవాటియా ఫోర్ కొట్టడంతో అర్ష్‌దీప్ సింగ్ గతి తప్పాడు. ఇక ఫోర్త్ బాల్‌ని నో బాల్‌గా వేసిన అర్ష్‌దీప్ సింగ్.. ఆ తరువాత వరుసగా రెండు బాల్స్ వైడ్‌గా వేశాడు. నాలుగో బాల్‌కి పరుగులు రాలేదు. ఐదో బాల్‌కి సింగిల్ రాగా ఆఖరి బాల్‌ని వైడ్‌గా వేశాడు. మళ్లీ ఆరో బాల్ వేయగా ఈ సారి పరుగులు ఏమీ రాలేదు. ఓవర్ త్రోను కలుపుకుని మొత్తంగా ఈ ఓవర్‌లో 12 పరుగులు వచ్చాయి. అయితే ఐపీఎల్ చరిత్రలో ఇలా లాంగెస్ట్ ఓవర్‌ను వేసింది అర్ష్‌దీప్ సింగ్ ఒక్కడే కాదు. మరో ఐదుగురు బౌలర్లు ఉన్నారు. 2023లో మహ్మద్ సిరాజ్ ముంబై పై, 2023తో తుషార్ దేశ్ పాండే లక్నోపై, 2025లో శార్దూల్ ఠాకూర్ కేకేఆర్ పై, 2025లో ఢిల్లీ క్యాపిటల్స్‌పై సందీప్ శర్మ, 2025లో గుజరాత్ టైటాన్స్‌పై హార్దిక్ పాండ్యాలు కూడా ఒక ఓవర్‌లో 11 బాల్స్ వేశారు.

# నా ఫోకస్ అంతా ఆటపైనే...

## అర్జున్ తెండుల్కర్ కీలక వ్యాఖ్యలు




భారత దిగ్గజం సచిన్ తెండుల్కర్ వారసుడిగా క్రికెట్‌లో అడుగుపెట్టిన ఆయన కుమారుడు అర్జున్ తెండుల్కర్ కెరీర్‌లో అంచనాలను అందుకోలేకపోతున్నాడు. మూడేళ్ల కిందటే ఐపీఎల్‌లో ఎంట్రీ ఇచ్చినా అతడి నుంచి ఇప్పటిదాకా చెప్పుకోదగ్గ ప్రదర్శన రాలేదు. ఈ క్రమంలో గతేడాది అర్జున్‌ను ముంబయి ఇండియన్స్ ఫ్రాంచైజీ లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌కు ట్రేడ్ చేసింది. దీంతో కొత్త సీజన్‌లో లఖ్‌నవూతో తన జర్నీ ప్రారంభించనున్నాడు. ఈ నేపథ్యంలో అర్జున్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నాడు. అందులో తన కెరీర్ లక్ష్యాల గురించి వెల్లడించాడు.ఇప్పుడు తన ఫోకస్ అంతా ఆటపైనే ఉందని, మైదానంలో అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వాలనేదే ప్రస్తుత లక్ష్యమని అర్జున్ అన్నాడు. అలాగే రాబోయే ఐదేళ్లలో తాను 'భారత్‌కు ప్రాతినిధ్యం వహించడం లేదా ఐపీఎల్ స్టార్‌గా ఎదగడం, ఆటకే ప్రాధాన్యమిస్తూ సింపుల్‌గా సాధారణ వ్యక్తిగా ఉండడమా' అనే మూడింట్లో ఏది ఎంచుకుంటావనే ప్రశ్న అర్జున్‌కు ఎదురైంది. దీంతో అతడు భారత్‌కు ఆడాడాన్నే ఎంచుకుంటాడని అంతా అనుకున్నారు. కానీ, అర్జున్ సమాధానం అందర్నీ ఆశ్చర్యపర్చింది. ఈ ప్రశ్నకు అర్జున్ సింపుల్‌గా జవాబిచ్చాడు. అతడు భారత్‌కు ఆడడమో, ఐపీఎల్‌లో స్టార్‌గా ఉండడాన్నే కోరుకోలేదు. ఇతరులను బాధపెట్టకుండా తనంతట తానుగా హ్యాపీగా ఉండాలని కోరుకుంటానని అన్నాడు. 'ఇతరులను బాధపెట్టకుండా, ఎవరికీ హాని కలిగించకుండా నా అంతట నేను సంతోషంగా ఉంటూ నిజాయితీగా జీవితాన్ని గడపాలనుకుంటున్నా' అని రిప్లై ఇచ్చాడు. దీంతో నెటిజన్లు అతడిని ప్రశంసిస్తున్నారు. ఇలా క్రమశిక్షణ ఉంటూ, కాస్త కష్టపడితే ఎప్పటికైనా టీమ్ఇండియాలోకి రావొచ్చంటూ కామెంట్ చేస్తున్నారు. అలాగే సోషల్ మీడియాలో తనపై వచ్చే ట్రోల్స్‌ను పట్టించుకోనని అర్జున్ అన్నాడు. విమర్శలను పట్టించుకోకుండా ఆటపైనే ఫుల్ ఫోకస్ పెడుతూ, తనను తాను మెరుగుపర్చుకునేందుకే కష్టపడుతున్నట్లు చెప్పాడు. అలాగే ఎవరికో నిరూపించుకునేందుకు కాకుండా, ఆటను ఆస్వాధించడంపైనే తన దృష్టి ఉంటుందని అన్నాడు.అంతేకాకుండా 'ఐపీఎల్‌లో ముంబయి ఇండియన్స్‌కు ఆడుతున్నప్పుడు ఇంకా ఎక్కువ అవకాశాలు వస్తే బాగుండేదని ఎప్పుడైనా అనిపించిందా' అనే ప్రశ్నకు ఇలా బదులిచ్చాడు. 'ఎందుకు అనిపించదు! ఎవరైనా బెంచ్‌పై కూర్చునేందుకు ఇష్టపడరు కదా మేం నిరంతరం నెట్స్‌లో తీవ్రంగా కష్టపడుతాం. అవకాశం వచ్చినప్పుడు అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వాలని కోరుకుంటాం' అని అన్నాడు. అలాగే ఐపీఎల్‌లో ఇటీవల కాంట్రవర్సీ అవుతున్న ఇంపాక్ట్ రూల్‌పైనా అర్జున్ తన అభిప్రాయం షేర్ చేసుకున్నాడు. క్రికెట్ అనేది 11 మందికి చెందిన ఆటే అని, అది అంతమందితోనే ఆడాలని అన్నాడు. '11 మందిని ఎంపిక చేసుకొని వాళ్లతోనే గేమ్ ఆడాలి. ఎందుకంటే ఇంటర్నేషనల్ టీ20 లేదా ఏ లీగ్‌ల్లోను పరిశీలించినా అక్కడ ఇంపాక్ట్ ప్లేయర్ నిబంధన లేదు. అందుకే నేను వ్యక్తిగతంగా ఈ రూల్‌కు వ్యతిరేకం' అని అర్జున్ పేర్కొన్నాడు. కాగా, 2023లో అర్జున్ ఐపీఎల్‌లో ఎంట్రీ ఇచ్చాడు. అప్పట్నుంటి మూడు సీజన్లు ముంబయి జట్టుతోనే ఉన్నాడు. అయితే 2023, 2024 రెండు సీజన్లలో కలిపి అతడికి కేవలం 5 మ్యాచ్‌ల్లోనే ఆడే అవకాశం దక్కింది. ఈ ఐదు మ్యాచ్‌ల్లో అతడు 3 వికెట్లు తీసి, 13 పరుగులు చేశాడు. ఇక 2025లో ఒక్క మ్యాచ్‌లోనూ బరిలోకి దిగే అవకాశం రాలేదు. ఇక గతేడాది మినీ వేలానికి ముందు అతడిని లఖ్‌నవూ టీమ్ ట్రేడింగ్‌లో దక్కించుకుంది. దీంతో ఈ సీజన్‌లో అర్జున్ లఖ్‌నవూకు ఆడనున్నాడు.

# అంతర్జాతీయ క్రికెట్ కంటే ఐపీఎల్ ఆడటం చాలా కష్టం

## • కేకేఆర్ పేసర్, జింబాబ్వే స్టార్ బౌలర్ బ్లెస్సింగ్ ముజరాబాని




అంతర్జాతీయ క్రికెట్ కంటే ఐపీఎల్ ఆడటం చాలా కష్టమైనదని కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్) పేసర్, జింబాబ్వే స్టార్ బౌలర్ బ్లెస్సింగ్ ముజరాబాని అన్నాడు. గతంలో ఆర్‌సీబీ జట్టులో ఉన్నప్పుడు ఐపీఎల్ గేమ్స్ ఎలా సాగుతుందో స్వయంగా చూశానని చెప్పాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న బ్లెస్సింగ్ ముజరాబాని తొలి మ్యాచ్‌లో అంచనాలను అందుకోలేకపోయాడు.బంగ్లాదేశ్ పేసర్ ముస్తాఫిజుర్ రెహ్మాన్ స్థానంలో అతన్ని కేకేఆర్ తీసుకుంది. ఐసీసీ టీ20 ప్రపంచకప్‌లో జింబాబ్వే తరఫున 13 వికెట్లు పడగొట్టాడు. కానీ ముంబై ఇండియన్స్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో 3 ఓవర్లు వేసిన ముజరాబాని 34 పరుగులిచ్చి ఒక్క వికెట్ తీయలేదు.తాజాగా అధికారిక బ్రాడ్‌కాస్టర్ స్టార్ స్పోర్ట్స్‌తో మాట్లాడిన ముజరాబాని.. ఐపీఎల్ అత్యంత కఠినమైన టోర్నీ అని అభిప్రాయపడ్డాడు. ' ఈ సీజన్‌లో నేను మెరుగైన ప్రదర్శన చేయాలని భావిస్తున్నా. ఈ టోర్నీ ఆడటం నాకు చాలా ఇష్టం. ఈ టోర్నీ ఆడే సామర్థ్యం నాకు ఉంది. గతంలో ఆర్‌సీబీ జట్టులో భాగంగా ఉన్న నేను ఈ టోర్నీని నిశితంగా గనమించాను. అంతర్జాతీయ క్రికెట్ కంటే ఐపీఎల్ కష్టతరమైనది. గతేడాది ఆర్‌సీబీలో ఉన్నప్పుడు ఆట ఎలా సాగుతుందో నేను స్వయంగా చూశాను. ఈ ఏడాది.. నేను ఆ పరిస్థితులకు అనుగుణంగా సర్దుబాటు చేసుకుంటున్నా. మా కోచ్ డ్వేన్ బ్రావో ఇప్పటికే నాకు చాలా విషయాలు చెప్పాడు. నేను ఆడటం ప్రారంభించినప్పటి నుంచి, నా బౌలింగ్ గురించి, నాకు ఉండవలసిన నైపుణ్యాల గురించి, ముఖ్యంగా టీ20ల్లో ఎలా ప్రాక్టీస్ చేయాలి, టీ20 క్రికెట్‌ను ఎలా చూడాలి అనే విషయాలపై చాలా సమాచారం ఇచ్చారు. ఈ సీజన్ ముగిసే సమయానికి, నేను ఒక భిన్నమైన బౌలర్‌గా మారుతానని నమ్ముతున్నాను. భారత ఆటగాళ్లు చాలా కష్టపడతారు. నేను కూడా కష్టపడే స్వభావం కలవాడినే. కానీ వీరు కష్టపడే విధానం, విజయం కోసం వారు చూపే ఆరాటం నాకు సవాలుగా అనిపిస్తోంది. వారు నన్ను మరింత ముందుకు నడిపిస్తున్నారు'అని ముజరబానీ పేర్కొన్నారు.

# గ్లెన్ మాక్స్‌వెల్‌కు నిరాశే



క్రికెట్ ఆస్ట్రేలియా 2026-27 సంవత్సరానికి సంబంధించి సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితా విడుదల చేసింది. ఈ జాబితాలో స్టార్ ఆల్ రౌండర్ గ్లెన్ మాక్స్‌వెల్‌తో పాటు మాట్ రెన్‌షా, ఫాస్ట్ బౌలర్ జై రిచర్డ్‌సన్, యువ బ్యాటర్ సామ్ కాన్స్టాస్, ఫాస్ట్ బౌలర్ లాన్స్ మోరిస్, ఆల్‌రౌండర్ మాథ్యూ షార్ట్‌లను కాంట్రాక్ట్ లిస్ట్ నుంచి తప్పించింది. క్రికెట్ ఆస్ట్రేలియా మొత్తం 21 మంది ఆటగాళ్లకు ఈ సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితాలో అవకాశం ఇచ్చింది. యాషెస్ సిరీస్‌లో అద్భుతంగా రాణించిన మైఖేల్ నెసర్ ఆస్ట్రేలియా కొత్త సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితాలో చోటు సంపాదించుకున్నారు. నెసర్‌తో పాటు బ్రెండన్ డాగెట్, ఆఫ్ స్పిన్నర్ టాడ్ మర్ఫీలకు కూడా అవకాశం ఇచ్చారు. యాషెస్ సిరీస్‌లో ట్రావిస్ హెడ్‌తో కలిసి ఇన్నింగ్స్ ప్రారంభించిన జాక్ వెదరాల్డ్ కొన్ని మంచి ఇన్నింగ్స్‌లు ఆడాడు. అతనికి సెంట్రల్ కాంట్రాక్ట్ లభించడంతో, ఓపెనర్‌గా అతనికి మరిన్ని అవకాశాలు ఇవ్వాలని ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డ్ భావిస్తున్నట్లు స్పష్టమవుతోంది. వెదరాల్డ్ డొమెస్టిక్ క్రికెట్‌లో టాస్మానియా తరఫున ఆడుతూ కూడా అద్భుతమైన ఫామ్‌తో పరుగులు సాధించాడు. జై రిచర్డ్‌సన్‌ను తప్పించడం ఆసక్తికరంగా మారింది. భుజానికి శస్త్రచికిత్స తర్వాత సుదీర్ఘ క్యాంప్ ముగించుకుని టెస్ట్ జట్టులోకి తిరిగి వచ్చి మెల్‌బోర్న్‌లో ఇంగ్లాండ్‌తో ఆడాడు. రిచర్డ్‌సన్ వెస్ట్రన్ ఆస్ట్రేలియా జట్టు సహచరుడు మోరిస్ కాంట్రాక్ట్ ముగిసింది. అతను గత ఆగస్టు నుండి వెన్నునొప్పి, సర్జరీ కారణంగా క్రికెట్‌కు దూరంగా ఉన్నాడు. గత ఏడాది మధ్యలో వెస్టిండీస్ పర్యటన తర్వాత టెస్ట్ జట్టు నుండి తప్పుకున్న కాన్స్టాస్ కాంట్రాక్టును పొడిగించలేదు. మాట్ రెన్‌షాకు కూడా ఆస్ట్రేలియా సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితాలో చోటు దక్కలేదు.షెడ్యూల్, జట్టు అవసరాలను దృష్టిలో ఉంచుకుని కొత్త సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితాను సిద్ధం చేసినట్లు క్రికెట్ ఆస్ట్రేలియా ప్రధాన సెలెక్టర్ జార్జ్ బెయిలీ తెలిపారు. వచ్చే 12 నెలల్లో దక్షిణాఫ్రికా, భారత్, ఇంగ్లాండ్‌లతో సిరీస్‌లు ఆడాల్సి ఉందని, అలాగే స్వదేశీ సిరీస్‌లు కూడా ఉన్నాయని తెలిపారు. కాంట్రాక్ట్ ఉన్న ఆటగాళ్లే కాకుండా ఇతర ఆటగాళ్ల అవసరం కూడా తమకు ఉంటుందని, వారిని కూడా వినియోగించుకుంటామని బెయిలీ స్పష్టం చేశారు.క్రికెట్ ఆస్ట్రేలియా సెంట్రల్ కాంట్రాక్ట్ లిస్టులో ఉన్న ఆటగాళ్లు స్కాట్ బోలాండ్, అలెక్స్ క్యారీ, పాట్ కమిన్స్, జేవియర్ బార్ట్లెట్, బ్రెండన్ డాగెట్, నాథన్ ఎల్లిస్, కామరూన్ గ్రీన్, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, మార్నస్ లబుషేన్, నాథన్ లియోన్, మిచెల్ మార్ష్, మాథ్యూ కుహ్నెమాన్, స్టీవ్ స్మిత్, మిచెల్ స్టార్క్, టాడ్ మర్ఫీ, మైఖేల్ నెసర్,జాక్ వెదరాల్డ్, బ్యూ వెబ్‌స్టర్, ఆడమ్ జంపా.

# కెప్టెన్ అయ్యర్‌కు భారీ జరిమానా!




2026 ఐపీఎల్ టోర్నమెంట్‌ను విజయంతో ఘనంగా ఆరంభించిన పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌కు గట్టి షాక్ తగిలింది. ముల్లాన్‌పూర్ వేదికగా గుజరాత్‌తో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ 3 వికెట్ల తేడాతో నెగ్గింది. అయితే ఈ మ్యాచ్‌లో స్లో ఓవర్ రేట్ కారణంగా అయ్యర్‌కు ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ భారీ జరిమానా విధించింది. కాగా, ఈ సీజన్ ప్రారంభమైన నాలుగో మ్యాచ్‌లోనే స్లో ఓవర్ రేట్ నమోదవ్వడం విశేషం."ముల్లాన్‌పూర్ న్యూ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం వేదికగా గుజరాత్ టైటాన్స్ తో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ జట్టు స్లో ఓవర్ రేట్ కొనసాగించింది. అయితే దీన్ని తొలి తప్పిదంగా భావిస్తూ, ఐపీఎల్ కోడ్ ఆఫ్ కండక్ట్ 2.2ను ఉల్లంఘించినందుకు పంజాబ్ కెప్టెన్ అయ్యర్‌కు రూ.12 లక్షల జరిమానా పడింది" అని ఐపీఎల్ కమిటీ అధికారిక ప్రకటన విడుదల చేసింది. కాగా, టాస్ నెగ్గిన పంజాబ్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. అయితే నిర్ణీత సమయంలోపు 20 ఓవర్లను పూర్తి చేయడంలో పంజాబ్ విఫలమైంది. దీంతో స్లో ఓవర్ రేట్ కారణంగా అయ్యర్‌కు ఫైన్ పడింది. ఈ సీజన్‌లో ఓ జట్టు స్లో ఓవర్ రేట్ నమోదు చేయడం ఇదే తొలిసారి. ఈ క్రమంలో కొత్త సీజన్‌లో జరిమానా ఎదుర్కొన్న తొలి కెప్టెన్‌గా అయ్యర్ చెత్త రికార్డు మూటగట్టుకున్నాడు. ఇక ఇది తొలి తప్పిదం కావడంతో రూ.12 లక్షల ఫైన్ పడింది. ఒకవేళ ప్రస్తుత సీజన్‌లోనే ఇది మళ్లీ రిపీటైతే కెప్టెన్‌కు రూ.24 లక్షల జరిమానా విధిస్తారు. అలాగే జట్టులోని ప్లేయర్ల ఫీజులో కూడా కోత పెడతారు. ఇక మూడోసారి కూడా ఇది రిపీటైతే కెప్టెన్‌కు 50శాతం ఫైన్‌తోపాటు ఒక మ్యాచ్ నిషేధం విధిస్తారు.

# ఈ టోర్నీ కోసం మేమంతా ఉత్సాహంగా ఉన్నాం

## రిషభ్ పంత్ కీలక వ్యాఖ్యలు



ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా లక్నో సూపర్ జెయింట్స్‌తో జరుగుతున్న తమ తొలి మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. పిచ్ కండిషన్స్ నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నానని ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ అక్షర్ పటేల్ తెలిపాడు.'మేం ముందుగా బౌలింగ్ చేస్తాం. ఇది తాజా వికెట్. రెడ్ సాయిల్ పిచ్ కావడంతో ఫాస్ట్ బౌలర్లకు ఏమైనా సహకరిస్తుందో లేదో చూడాలి. గణాంకాల ప్రకారం ఛేజింగ్ చేసే జట్లే ఇక్కడ గెలిచాయి. కానీ ఇది కొత్త టోర్నీ కాబట్టి ముందుగా బౌలింగ్ చేయడమే మంచిదని నేను భావిస్తున్నాను. గతేడాది మేం బాగానే ఆరంభించినప్పటికీ.. మధ్యలో పట్టు కోల్పోయాం. ఈసారి మళ్ళీ మంచి ఆరంభాన్ని కోరుకుంటున్నాం. మా విదేశీ ఆటగాళ్ల కాంబినేషన్‌లో ముగ్గురు బ్యాటర్లు మిల్లర్, నిస్సాంక, స్టబ్స్, ఒక బౌలర్‌గా లుంగి ఎన్గిడిని తీసుకున్నాం.'అని అక్షర్ పటేల్ చెప్పుకొచ్చాడు. మరోవైపు టాస్ ఓడినా తమకు ఎలాంటి ఫరక్ పడదని లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషభ్ పంత్ తెలిపాడు. ఇక్కడి పిచ్ ఏ మాత్రం మారదని, టాస్ ప్రభావం ఏ మాత్రం ఉండదని చెప్పాడు. 'ఈ పిచ్ ఏ మాత్రం మారదు. టాస్ గెలిచినా .. ఓడినా ఒక్కటే. సరికొత్త శక్తి, కొత్త లోగో, రంగు, కొత్త ఆలోచనా విధానంతో ఈ సీజన్ బరిలోకి దిగుతున్నాం.ఈ టోర్నీ కోసం మేమంతా ఉత్సాహంగా ఉన్నాం. గతేడాది గాయాలు మమ్మల్ని ఇబ్బంది పెట్టాయి. కానీ ఇప్పుడు వాటి గురించి ఆలోచించాల్సిన అవసరం లేదు. బౌలర్లు అందరూ ఫిట్‌గా ఉన్నారు. ప్రతీ ఒక్కరూ మ్యాచ్‌పై ప్రభావం చూపడానికి సిద్దంగా ఉన్నారు. మార్క్‌రమ్, మిచెల్ మార్ష్, నికోలస్ పూరన్, అన్రిచ్ నోకియాలను ఓవర్‌సీస్ ప్లేయర్లుగా బరిలోకి దించుతున్నాం.'అని రిషభ్ పంత్ చెప్పుకొచ్చాడు. లక్నో సూపర్ జెయింట్స్:ఎయిడెన్ మార్క్రామ్, మిచెల్ మార్ష్, నికోలస్ పూరన్, రిషబ్ పంత్ (వికెట్ కీపర్/కెప్టెన్), ఆయుష్ బదోని, అబ్దుల్ సమద్, ముకుల్ చౌదరి, మొహ్సిన్ ఖాన్, మహమ్మద్ షమీ, అన్రిచ్ నోర్జే, ప్రిన్స్ యాదవ్.ఢిల్లీ క్యాపిటల్స్:కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), పాతుమ్ నిస్సాంక, నితీష్ రాణా, అక్షర్ పటేల్ (కెప్టెన్), ట్రిస్టన్ స్టబ్స్, డేవిడ్ మిల్లర్, విప్రాజ్ నిగమ్, లుంగి ఎన్గిడి, కుల్దీప్ యాదవ్, టి. నటరాజన్, ముఖేష్ కుమార్.

గురువారం, ఏప్రిల్ 02, 2026

మన ప్రజా ప్రజావాణి తెలుగు డైలీ



## 10న వస్తున్న లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ




తమిళ యువ హీరో ప్రదీప్ రంగనాథన్ హీరోగా, టాలెంటెడ్ డైరెక్టర్ విఘ్నేష్ శివన్ దర్శకత్వంలో తెరకెక్కిన సరికొత్త చిత్రం 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ'. ఈ సినిమాలో టాలీవుడ్ బ్యూటీ కృతి శెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే సెన్సార్ పనులు పూర్తి చేసుకుని సర్టిఫికెట్ అందుకున్న ఈ చిత్రం, అనేక వాయిదాల తర్వాత ఏప్రిల్ 10న తమిళంతో పాటు తెలుగులోనూ గ్రాండ్‌గా విడుదల కాబోతోంది. ఈ సందర్భంగా తెలుగులో టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ టీజర్ విషయానికి వస్తే.. ఇది 2040వ సంవత్సరం నేపథ్యంలో సాగే ఒక ఆసక్తికరమైన ఫ్యూచరిస్టిక్ రొమాంటిక్ డ్రామాగా కనిపిస్తోంది. ప్రస్తుత కాలంలోని ఇన్‌స్టంట్ రిలేషన్ షిప్స్‌ను ఇష్టపడని హీరో(ప్రదీప్ రంగనాథన్) హీరోయిన్ (కృతి శెట్టి), పాతకాలం నాటి స్వచ్ఛమైన ప్రేమను కోరుకుంటారు. అయితే వీరి ప్రేమకథకు ఎస్. జే సూర్య ఎలా అడ్డుపడతాడు. ఎస్. జే సూర్య నడుపుతున్న 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' అనే సంస్థ ఉద్దేశ్యం ఏంటి అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే. ఇందులో ప్రేమ గురించే కాకుండా 2040లో ఏం మార్పులు రాబోతున్నాయి అనే చిన్న చిన్న విషయాలను కూడా చాలా చక్కగా చూపించారు మేకర్స్. యోగి బాబు, సీమన్, గౌరీ కిషన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నఈ చిత్రాన్ని లేడీ సూపర్ స్టార్ నయనతారతో కలిసి ఎస్.ఎస్. లలిత్ కుమార్ నిర్మించారు.

## బిజీ షెడ్యూల్ వల్లనే డ్రాగన్‌లో నటించలేకపోయా

### మలయాళ నటుడు టొవినో థామస్ వెల్లడి



టాలీవుడ్ హీరో ఎన్టీఆర్- కన్నడ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో 'డ్రాగన్' సినిమా తెరకెక్కుతోంది. ఇందులో ఓ పాత్ర కోసం మలయాళ నటుడు టొవినో థామస్‌ని చిత్ర బృందం ఎంపిక చేయనున్నట్లు ఇటీవల వార్తలొచ్చిన సంగతి తెలిసిందే. వీటిపై టొవినో స్పందించారు. తన కొత్త సినిమా 'పళ్లిచట్టంబి' ప్రమోషన్స్‌లో భాగంగా నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో క్లారిటీ ఇచ్చారు. మలయాళంలో వేరే సినిమాలు చేస్తుండటంతో.. డేట్స్ సర్దుబాటు కాక 'డ్రాగన్'లో నటించట్లేదని తెలిపారు. ' తెలుగు సినిమాల్లో నటించాలని ఎప్పటి నుంచో అనుకుంటున్నా. మలయాళంలో వర్కింగ్ కల్చర్ టాలీవుడ్‌కు భిన్నంగా ఉంటుంది. తక్కువ సమయంలోనే షూటింగ్ పూర్తి చేస్తాం. తెలుగు చిత్రాల షూటింగ్ షెడ్యూల్స్ ఎక్కువ ఉంటాయి. పైగా ఒకేసారి రెండు/మూడు చిత్రాల్లో నటించడం నాకు ఇష్టం ఉండదు. ఒక సినిమా పూర్తయ్యాకే మరో సినిమా చేస్తుంటా. ఒకవేళ నేను టాలీవుడ్‌లో ఓ పెద్ద సినిమాలో నటిస్తే.. నేను అంగీకరించిన మూడు/నాలుగు మలయాళ చిత్రాలపై ప్రభావం పడుతుంది. అందుకే తెలుగు సినిమాల్లో నటించలేకపోతున్నా' అని వివరించారు. డిజో జోస్ ఆంటోనీ దర్శకత్వం వహించిన 'పళ్లిచట్టంబి' ఏప్రిల్ 10న తెలుగులోనూ విడుదల కానుంది.

----------------



## విశ్రాంతి కోసం విదేశాలకు ప్రభాస్

టాలీవుడ్ డార్లింగ్, పాన్-ఇండియా స్టార్ ప్రభాస్ వరుస షూటింగ్‌ల నుంచి చిన్న విరామం తీసుకున్నారు. ప్రభాస్ తన తదుపరి చిత్రాలపై మరింత జాగ్రత్తగా, పూర్తి ఫోకస్‌తో పని చేస్తున్నారు. ప్రస్తుతం చేతినిండా ప్రాజెక్టులతో బిజీగా ఉన్న డార్లింగ్, కొద్ది రోజులు విశ్రాంతి అవ్వడానికి వెకేషన్‌కు రెడీ అయ్యారు. నిర్విరామంగా షూటింగ్స్‌లో పాల్గొంటున్న ఈ పాన్ ఇండియా స్టార్, వేసవి సెలవుల కోసం ఇటలీకి బయలుదేరారు. తాజాగా బేగంపేట విమానాశ్రయం నుంచి ఆయన ఇటలీకి పయనమయ్యారు. అక్కడ కొద్ది రోజులు ప్రశాంతంగా గడిపిన తర్వాత మళ్లీ హైదరాబాద్‌కు తిరిగి రానున్నారు. విరామం తర్వాత ఆయన నేరుగా సెట్స్‌లోకి అడుగుపెట్టనున్నట్లు సమాచారం. ప్రస్తుతం ప్రభాస్ చేతిలో బాక్సాఫీస్‌ను షేక్ చేసే రేంజ్‌లో ఉన్న సినిమాలు ఉన్నాయి. హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఫౌజీ అందులో ఒకటి. ఈ పీరియడ్ యాక్షన్ డ్రామాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఈ ఏడాది చివర్లో ఈ సినిమా విడుదలయ్యే అవకాశం ఉందని సినీ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతుంది. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ప్రభాస్ పోలీస్ ఆఫీసర్‌గా కనిపించనున్న చిత్రం స్పిరిట్. ప్రస్తుతం ఈ చిత్ర షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. కల్కి సీక్వెల్ షూటింగ్ ప్రారంభమైనప్పటికీ, ప్రభాస్ వెకేషన్ నుంచి రాగానే కీలక షెడ్యూల్స్ ప్రారంభం కానున్నాయని టాక్. బాక్సాఫీస్ వద్ద 'రాజా సాబ్' ఫలితం ప్రభాస్ అభిమానులను కొంత నిరాశపరిచినప్పటికీ, రాబోయే సినిమాల లైనప్ చూస్తుంటే డార్లింగ్ మళ్లీ బాక్సాఫీస్ వద్ద వసూళ్ల సునామీ సృష్టించడం ఖాయంగా కనిపిస్తోంది.

## తెలంగాణ నేపథ్య కథతో సుకుమార్ నిర్మాణంలో సినిమా



గత కొంతకాలంగా తెలుగు సినిమాల్లో తెలంగాణ నేపథ్య కథలను తరచుగా చూస్తున్నాం. తెలంగాణ మట్టికథలు, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రధాన కథావస్తువుగా తీసుకుని దర్శకులు భావోద్వేగ కథలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. 'బలగం' ఈ కోవలోనే ఎలాంటి విజయం సాధించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఆ చిత్రాన్ని తెలంగాణలోని ప్రతి పల్లెలో తెరలు కట్టుకుని చూస్తూ ఎమోషనల్ అయ్యారు. 'బలగం' తరువాత తెలంగాణ నేపథ్య కథలతో సినిమాలు తెరకెక్కించడానికి దర్శక, నిర్మాతలు ఆసక్తి చూపుతున్నారు.  ఇక త్వరలో మరో తెలంగాణ నేపథ్య కథతో సినిమా సెట్స్ మీదకు వెళ్లడానికి సిద్ధంగా ఉంది. ప్రముఖ దర్శకుడు సుకుమార్ తన సొంత నిర్మాణ సంస్థ సుకుమార్ రైటింగ్స్ సంస్థపై చిత్రాలు నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం సుకుమార్ రైటింగ్స్ సంస్థ నాగచైతన్య హీరోగా నటిస్తున్న వృషఖర్మ, రామ్‌చరణ్ 'పెద్ది' చిత్రాలకు నిర్మాణ భాగస్వామిగా ఉన్న సంగతి తెలిసిందే. తాజాగా సుకుమార్, నిర్మాత బన్నీవాస్‌లు సంయుక్తంగా ఓ చిత్రాన్ని నిర్మించడానికి ప్లాన్ చేస్తున్నారు. 'బలగం' ఫేమ్ ప్రియదర్శి హీరోగా నటించనున్న ఈ చిత్రం తెలంగాణ నేపథ్య కథతో రూపొందనుందని సమాచారం. ఈ చిత్రం ద్వారా ఓ నూతన దర్శకుడు పరిచయం కాబోతున్నాడు. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలోనే అధికారికంగా ప్రకటించనున్నారు. దర్శకుడిగా స్టార్స్‌తో పాన్ ఇండియా చిత్రాలు తెరకెక్కిస్తున్న దర్శకుడు సుకుమార్, నిర్మాతగా కూడా ఇలాంటి కథలతో చిన్న సినిమాలు నిర్మించడం నిజంగా ప్రశంసనీయం.



## సక్సెస్ అయితేనే కృతిశెట్టికి కలిసొచ్చేది!

కృతి శెట్టి టాలీవుడ్ ..కోలీవుడ్ జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. అందం, అభినయం, ట్యాలెంట్ ఉన్నా?టాలీవుడ్ లో అవకాశాలు అందుకోవడంలో విఫలమైంది. దీంతో కోలీవుడ్ లో కూడా అదృష్టాన్నిపరీక్షించుకుంది. అక్కడా అదే పరిస్థితి. కాకపోతే? తెలుగు కంటే తమిళ్ లో మెరుగ్గా కనిపిస్తోంది. సినిమా ఫ్లాప్ అయినా మరో ఛన్‌గ్స అందుకోగల్గుతుంది. అక్కడైనా ఇలా ఎంత కాలం? దీంతో అమ్మడి కెరీర్ హిట్ కీలకంగా మారింది. ఈ నేపథ్యంలో కృతి శెట్టి ఆశలన్నీ తాజా చిత్రం -లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ- పైనే ఉన్నాయి. విఘ్నేష్ శివన్ దర్శకత్వంలో తెరకె క్కుతోన్న ఈ సినిమాపై కోలీవుడ్‌తో పాటు టాలీవుడ్‌లోనూ మంచి అంచనాలు ఉన్నాయి

ప్రదీప్ రంగనాథన్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రం ఒక డిఫరెంట్ కాన్సెప్ట్‌తో తెరకెక్కుతోంది. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలతో మంచి బజ్ ఏర్పడింది. లేడీ సూపర్ స్టార్ నయనతార కూడా గెస్ట్ రోల్ పోషించడం సినిమాకు కీలకంగా మారింది. ప్రత్యేకించి కృతి శెట్టికి తమిళంలో పెద్ద బ్రేక్ ఇచ్చే సినిమా అవుతుందని ఎంతో ధీమాతో ఉంది. ఈ విషయంలో మేకర్స్ కూడా అంతే కాన్ఫిడెంట్ గా ఉన్నారు. -లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ- సూపర్ హిట్ అయితే కృతి గ్రాఫ్ మళ్లీ ఒక్కసారిగా పెరిగే అవకాశం ఉంది. సినిమా గనుక ఆశించిన స్థాయిలో ఆడకపోతే? కృతి శెట్టి కెరీర్ మరిన్ని ఇబ్బందుల్లో పడే ప్రమాదం ఉంది. ఇప్పటికే కొత్త కథానాయికల నుంచి పోటీ పెరగడం, పాన్-ఇండియా సినిమాల ట్రెండ్ నడుస్తుండటంతో, పాత ఫామ్‌ను అందుకోవడం అమ్మడికి సవాలుగా మారింది. తమిళంలో విజయం సాధిస్తేనే తెలుగు మేకర్స్ ఆమె వైపు మళ్లీ చూసే పరిస్థితి కనిపిస్తోంది.

## నాకు వయసుతో పాటే బైకులపై ఆసక్తి పెరుగుతూ వచ్చింది: రాజశేఖర్



సీనియర్ నటుడు డాక్టర్ రాజశేఖర్, తన భార్య జీవిత గురించి ఓ సరదా విషయాన్ని మీడియా ముందు పంచుకున్నారు. తనకు ఎంతో ఇష్టమైన బైక్‌ను, తనకు తెలియకుండానే జీవిత అమ్మేశారని ఆయన నవ్వుతూ చెప్పారు. శర్వానంద్ హీరోగా నటిస్తున్న 'బైకర్' సినిమా ప్రచార కార్యక్రమంలో భాగంగా నిన్న హైదరాబాద్‌లో జరిగిన ప్రెస్‌మీట్‌లో ఈ ఆసక్తికర సంఘటనను ఆయన వెల్లడించారు.

బైక్స్ అంటే తనకెంత ఇష్టమో వివరిస్తూ, చిన్నప్పటి నుంచి తనకు బైక్స్ అంటే చాలా ఇష్టమని, అమ్మమ్మగారింట్లో బుల్లెట్‌పై ఊరంతా తిరిగేవాడినని ఆయన గుర్తుచేసుకున్నారు. తనకు వయసుతో పాటు బైకులపై కూడా ఆసక్తి పెరుగుతూ వచ్చిందన్నారు. ఆ క్రమంలోనే శేషు సినిమా సమయంలో షూటింగ్ కోసం తాను స్వయంగా యమహా 650 బైక్‌ను కొనుగోలు చేశానని. ఆ తర్వాత కూడా దాన్నే కొన్నాళ్లు నడిపానని చెప్పారు. అయితే, నేను నడిపే విధానం చూసి జీవిత ఆందోళన చెందిందన్నారు. స్పీడ్‌గా డ్రైవ్ చేస్తున్నానని భయపడి తనకు తెలియకుండా జీవిత బైక్ అమ్మేసిందని నవ్వుతూ చెప్పారు.కాగా, ఏప్రిల్ 3న విడుదల కానున్న 'బైకర్' చిత్రంలో రాజశేఖర్ 'బుల్లెట్ సునీల్' అనే కీలక పాత్రలో నటిస్తున్నారు. భారతదేశపు మొట్టమొదటి మోటోక్రాస్ రేసింగ్ చిత్రంగా ఇది తెరకెక్కుతోంది. ఈ సినిమాతో పాటు, తాను 'మగాడు' అనే మరో చిత్రంలో నటిస్తున్నానని, అలాగే తన కుమార్తె శివానితో కలిసి ఓ సినిమాలో కనిపించనున్నట్లు రాజశేఖర్ తెలిపారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com